సూర్య 18వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 8 ఆగస్టు 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 288

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ చతుర్దశి మ.1.44 వరకు, ఉత్తరాషాఢ మ.3.05 వరకు వర్జ్యం రా.7.09 నుంచి 8.47 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● నష్టాల్లో అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా వంటి షేర్లు ● లాభాల్లో ట్రెంట్, టైటాన్, సన్‌ఫార్మా, ఐటీసీ ● నిన్న లాభాలతో ముగిసిన అమెరికా మార్కెట్లు

## త్వరలో భారత్ పర్యటనకు పుతిన్



● ట్రంప్ ఒత్తిడి మధ్య మోడీ-పుతిన్ కొత్త వ్యూహం..! ● ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు భారత్‌ను సందర్శించే అవకాశం

వివరాలు-6లో

## సర్ ముసాయిదాపై అభ్యంతరాలు లేవు




6 లో

● ఏ రాజకీయ పార్టీ కూడా తమ అభ్యంతరం చెప్పలేదు ● మొత్తంగా 5,015 అభ్యంతరాలను స్వీకరించాం ● 27,517పైగా కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించాం ● అనర్హులను ఓటరు లిస్టులో చేర్చే ప్రశ్నే లేదు ● ఎన్నికల సంఘం కీలక ప్రకటన

## ఓటర్ల జాబితాను ఎందుకు చూపించట్లేదు?

**ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు**

● మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలుతో ఓట్ల చౌర్యం అనుమానం నిజం ● డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు అడ్రస్ ఉన్న ఓట్లు ఉన్నారు ● రాజ్యాంగానికి వ్యతిరేకంగా అధికార పార్టీతో కలిసి ఈసీ భారీ మోసం ● ఆకస్మాత్తుగా కర్ణాటక, హరియాణా ఎన్నికల తేదీలు మార్పు వెనుక ఏం జరిగింది



6 లో

ఎన్నికల సంఘంపై మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత అసెంబ్లీ ఎలక్షన్‌లో ఓట్ల చౌర్యం జరిగిందనే అనుమానం నిజమైందని అన్నారు. యంత్రాలు తనిఖీ చేసే ఓటర్ లిస్ట్ తమకు ఇవ్వలేదని, దొంగ ఓట్ల కోసం బీజేపీతో ఈసీ కలిసిపోయిందని ఆరోపించారు.

## దేశ పురోగతికి పునాది

# రైతులే

● డాక్టర్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని ● ఆహార ఉత్పత్తిలో వైవిధ్యానికి ఆద్యుడై స్వావలంబన ఉద్యమానికి మహనీయుడి నాయకత్వం ● రైతుల ప్రయోజనాలపై మా ప్రభుత్వం ఎప్పుడూ రాజీపడదు ● బలం మన ప్రభుత్వం గుర్తించింది : ప్రధాని మోడీ




6 లో

## బీజేపీ... బీఆర్ఎస్ నేతలు బీసీ

# వ్యతిరేకులు



2 లో

● మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని, హోమ్ మంత్రి ఒత్తిడి ● రిజర్వేషన్ల సాధనకు పీఏసీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఏ సమాచారం కావాలన్నా ఇస్తాం ● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

### మోడీ 'పరీక్ష పే' చర్చకు గిన్నిస్ రికార్డు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మక కార్యక్రమం పరీక్ష పే చర్చను 2018 నుండి విద్యా మంత్రిత్వ శాఖ మైగవ్ సహకారంతో నిర్వహిస్తోంది.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## చేనేత వస్త్ర ఎగ్జిబిషన్

● చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు ● కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్‌లకు ఎన్నికైన వారిని సత్కరించిన మంత్రి ● త్రిలింగ పట్టు చీరలను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



2 లో

## కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవితో మంత్రి సీతక్క భేటీ

కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క భేటీ అయ్యారు.



3 లో

● పెండింగ్ నిధుల విడుదలకు విజ్ఞప్తి, అనేక అభివృద్ధి పథకాలపై చర్చ ● ములుగు జిల్లాకు నిర్భయ నిధి కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి ● ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

## మూడు రోజులు భారీ వర్షాలు

● పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
● అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్లు జారీ చేసింది. గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.



2 లో

## బీసీ బిల్లుకై కేంద్రాన్ని నిలదీయండి

● రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి ● ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సీఎం ఎ.రేవంత్ రెడ్డి వినతి ● బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాలపై చర్చ



2 లో

### అంతా ఇంతే!




మనింటి లక్ష్మీదేవి పండ్ల వ్యాపారుల ఇళ్లకే పోయేటట్టుంది

## కాంగ్రెస్ గెలిస్తే నేను దేనికైనా రెడీ




● తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం రాశారు ● ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు ● రాహుల్ గాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్

వివరాలు-6లో

# దేశం దృష్టి బీసీల వైపే

● గోవాలో ఘనంగా జరిగిన పదవ ఓబీసీ జాతీయ మహాసభ ● హాజరైన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ ● పలు రాష్ట్రాల మంత్రులు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు, 18 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు హాజరు ● పాలితులుగా ఉన్న బీసీలను పాలకులుగా నిలబెడతాం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ● రాష్ట్రీయ ఓబిసి మహాసంగ్ అధ్యక్షులు ప్రొఫెసర్ భబాన్ రావు తైవాడే ● ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు ఠాగూర్

దేశవ్యాప్తంగా బీసీలు కోరుకున్నట్టుగానే మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం 2006 నుండి దేశవ్యాప్తంగా కులగనన మొదలుపెట్టనున్నదని, కులదణ జరిగిన తర్వాత దేశంలో బీసీలకు నవశకం వచ్చే అవకాశం ఉందని తన విశ్వసిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ అన్నారు.




3 లో

## అగ్రరాజ్యానికి సుంకాలతోనే బదులు

● అమెరికాపైనా 50 శాతం సుంకం విధించాలి ● ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న ట్రంప్‌కు ఇదే తగిన జవాబు ● కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ సూచన



6 లో

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అమెరికా తీసుకుంటున్న ఆర్థిక చర్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేస్తున్నదనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించడం అన్యాయమని ఆయన విమర్శించారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
8 ఆగస్టు 2025





# ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై ప్రశ్నించిన ఎంపీ కడియం కావ్య

తెలంగాణ ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై లోక్సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. తెలంగాణ చిన్న, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో ప్రశ్నించారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే వివిధ పథకాల ద్వారా తెలంగాణ ఎంఎస్ఎంఈలకు అందుతున్న మద్దతును వివరించారు. ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన చిన్న పరిశ్రమలు యంత్రాలు కొనుగోలు చేసేందుకు గరిష్టంగా రూ.25 లక్షల వరకు 40% సబ్సిడీ అందేలా ఎన్ ఎస్ ఎస్ హెచ్ పథకం ఉందన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకునే వారికి 2535% సబ్సిడీ, పట్టణాల్లో 1525% సబ్సిడీ అందేలా పీఎంఈజీపి పథకం ఉంది. ఎస్సి, ఎస్టి, మహిళలకు మరింత ప్రయోజనం ఉందని తెలిపారు.
హస్తకళల ఉత్పత్తులు చేసే వారికి విదేశీ ప్రదర్శనల్లో పాల్గొనడానికి సహాయం, రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ ఖర్చులను భరిస్తున్న పథకం ఉందని పేర్కొన్నారు. జాతీయ హస్తకళల అభివృద్ధి పథకం ద్వారా తెలంగాణ కళాకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమోషన్ లభిస్తోందని వివరించారు. అంతేకాకుండా డిజిటల్ మార్కెటింగ్ కోసం టీం, పీఎఎస్, ఎమ్ ఎస్ ఎం ఈ గ్లోబల్ మార్ట్ గ్లోబల్ మార్ట్ వంటి పథకాల ద్వారా ఎంఎస్ఎంఈలు, ఓ ఎం డి సి వంటి ఈ-కామర్స్ సైట్లపై ఉత్పత్తులు అమ్మే అవకాశం కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు.

# బీసీ బిల్లుకై కేంద్రాన్ని నిలదీయండి

● రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి ● ఐఏసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సీఎం ఎ.రేవంత్ రెడ్డి వినతి ● బీసీ పోరుబాట ధర్నా... ఇతర కార్యక్రమాలపై చర్చ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలిపేలా కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో ఒత్తిడి తేవాలని ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్లో ఖర్గేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రులతో కలిసి గురువారం సమావేశమయ్యారు.
రాష్ట్రంలో కుల సర్వే తీరు... తర్వాత రాష్ట్ర శాసనసభలో బిల్లుల ఆమోదం విషయాలను ఖర్గేతో పార్టీ సీనియర్ నేతలు జైరాం రమేశ్ తదితరులకు సీఎం, పీసీసీ అధ్యక్షుడు వివరించారు. రాష్ట్రంలో రిజర్వేషన్ల సవరణకు సంబంధించిన ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో ఉంచిన విషయాన్ని ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్మెంట్కు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. బిల్లుల ఆమోదం కోరుతూ తనతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో జంతర్మంతర్లో బుధవారం రోజంతా ధర్నా నిర్వహించిన విషయాన్ని, ఇండియా కూటమిలోని పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని సీఎం ఖర్గేకు తెలియజేశారు. సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అభివృద్ధిలో
# భాగస్వాములవుతాం

● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అమిటి యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్ ● స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగస్వాములవుతామని వెల్లడి ● యూనివర్సిటీకి ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ విద్యా రంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని అమిటీ యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీకి మంచి పేరు ఉందని... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ యూనివర్సిటీ ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.



# చేనేత వస్త్ర ఎగ్జిబిషన్

● చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు ● చేనేత వస్త్ర ఎగ్జిబిషన్‌లో 100కు పైగా స్టాల్స్‌ను ప్రారంభించి, పరిశీలించిన మంత్రి తుమ్మల ● 7 ఆగస్టు నుండి 17 ఆగస్టు వరకు కొనసాగనున్న చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ ● కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్‌లకు ఎన్నికైన వారిని సత్కరించిన మంత్రి తుమ్మల ● ఎగ్జిబిషన్‌లో భాగంగా ఎలక్ట్రానిక్ మడత ఆసు మిషనును పరిశీలించిన మంత్రి తుమ్మల, లోగోను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల ● త్రిలింగ పట్టు చీరలను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారు చేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రిగారు పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గారు మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.
తరువాత మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్‌లో కూడా మనమే ముందున్నామన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు చీరలను, లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

# నేను ఎలాంటి తప్పు మాట్లాడలేదు

● బీజేపీ నేతలవి తప్పుడు ప్రచారం ● రాష్ట్రపతిపై చేసిన కామెంట్‌పై స్పందించిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ రాజధాని ఢిల్లీలో బీసీల ధర్నా సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మపై చేసిన కామెంట్ పై మరోసారి స్పందించారు మంత్రి కొండా సురేఖ. నేను ఎలాంటి తప్పు మాట్లాడలేదు. ఉన్నది ఉన్నట్టుగానే మాట్లాడాను. ఆ వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం లేదు. బీసీ ధర్నాలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల బీజేపీ పార్టీ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని ఖండించిన మంత్రి. మహిళా హక్కుల, బీసీ హక్కుల మీద మాట్లాడే కనీస అర్హత బిజెపికి లేదు. వాళ్ల వాళ్ళ డిఎన్ఏ లోనే మహిళ, బీసీ వ్యతిరేకత దాగి ఉన్నది. బీజేపీ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని ఖండించిన మంత్రి.

# తెలంగాణలో పర్యాటక రంగానికి సహకరించాలి

● మేడారం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి
● ములుగులో పర్యాటక అభివృద్ధికి విస్తృత అవకాశాలు
● కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెఖవత్‌కు మంత్రి సీతక్క వినతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధికి సహకరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో తెలంగాణ మంత్రి సీతక్క బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను వివరించిన సీతక్క. ములుగు జిల్లాలో పర్యటక అభివృాఎద్ధికి ఆర్ధిక సహకారం అందించాలని వినతి పత్రం సమర్పించిన సీతక్క. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మేడారం మాస్టర్ ప్లాన్ పనుల కోసం రూ.25 కోట్లను మంజూరు చేయాలని కోరిన సీతక్క. మంగపేట మండలం మల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి షేకావత్ కు ధన్యవాదాలు తెలిపిన సీతక్క

# బీజేపీ... బీఆర్ఎస్ నేతలు బీసీ వ్యతిరేకులు..

● రాష్ట్రపతికి మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని ప్రధాని, హెూం మంత్రి ఒత్తిడి ● ముస్లింలను బూచిగా చూపుతూ ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర ● రిజర్వేషన్ల సాధనకు పీఏసీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం... ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఏ సమాచారం కావాలన్నా ఇస్తాం.... ● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటూ బీజేపీ.. బీఆర్ఎస్ నేతలు బీసీ వ్యతిరేకులుగా మారారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు పెంపునకు కనీస నైతిక మద్దతు తెలపకుండా బీఆర్ఎస్... 50 శాతానికి రిజర్వేషన్లు మించుతాయంటూ బీజేపీ అడ్డుకుంటోందని సీఎం మండిపడ్డారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏడాదిలోనే కుల గణన చేపట్టిందన్నారు. దాని ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులను శాసనసభలో ఆమోదించిందని సీఎం తెలిపారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్ట సవరణకు తాము ఆర్డినెన్స్ గవర్నర్కు పంపామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మూడింటికి ఆమోదముద్ర వేయాల్సిన గవర్నర్ వాటిని రాష్ట్రపతికి పంపారని సీఎం తెలిపారు. ఆ బిల్లులను ఆమోదించాలని కోరేందుకు తాము రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పది రోజుల క్రితమే అపాయింట్మెంట్ కోరామని... ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రపతిని కలిశారన్నారు... వారిద్దరి ఒత్తిడితోనే తమకు అపాయింట్మెంట్ లభించలేదని తాము భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీది తొలి నుంచి బీసీ వ్యతిరేక వైఖరేనని.. మండల్ కమిషన్ సిఫార్సులను అడ్డుకునేందుకు కమండల్ యాత్రను ప్రారంభించందని సీఎం అన్నారు... మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించినప్పుడు యూత్ ఫర్ ఇక్వేషన్ పేరుతో వాటిని అడ్డుకునేందుకు బీజేపీ అన్ని ప్రయత్నాలు చేసిందని సీఎం విమర్శించారు. అయినప్పటికీ నాటి మన్మోహన్ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లు కల్పించిందని సీఎం తెలిపారు.. ప్రస్తుతం ముస్లింల సాకుతో బీసీ రిజర్వేషన్ల పెంపును బీజేపీ అడ్డుకుంటోందని సీఎం మండిపడ్డారు. 2017లో రాజస్థాన్లో అబ్దుల్ సత్తార్ అనే ముస్లిం వ్యక్తి ఓబీసీ కోటాలో ఐఏఎస్కు ఎంపికయ్యారని... 1971 నుంచి నూర్బాషా తదితరులకు బీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయని సీఎం వివరించారు. నరేంద్ర మోదీ గుజరాత్లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాము ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చామని ఓ ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పారన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బీజేపీతో అంటకాగుతూ బీఆర్ఎస్ శిఖండిలా వ్యవహరిస్తూ విధ్వంసకర పాత్ర పోషిస్తోందని సీఎం ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించుకునేందుకు మూడు రోజులుగా ఢిల్లీలో ప్రయత్నం చేశామని.... ఇందుకోసం మంత్రులు సైతం ఢిల్లీలోనే ఉన్నారని సీఎం తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వెంటనే బిల్లులు ఆమోదించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. బిల్లుల ఆమోదం కోరుతూ జంతర్మంతర్లో తాము చేసిన ధర్నాకు ఇండియా కూటమిలోని వివిధ పార్టీలకు చెందిన 100 మంది ఎంపీలు హాజరై తమకు మద్దతుగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోక్సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఈ బిల్లులపై చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసివుచ్చుతోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు...
బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వ పరంగా చిత్తశుద్ధితో అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేశాంమని, కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం లభించడం లేదని సీఎం తెలిపారు. తక్షణమే ఆ బిల్లులను ఆమోదించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అన్ని ప్రయత్నాలు చేశామని... ఇక ముందు ఏం చేయాలనే దానిపై తెలంగాణకు వెళ్లిన తర్వాత రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)తో భేటీ అవుతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మంత్రులు, పీఏసీతో చర్చించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని సీఎం వెల్లడించారు.
బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వాదనలు చెట్టుకింద ప్లీడర్లా, గల్లీ లీడర్లా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సామాజిక న్యాయ శాఖ మంత్రిని హైదరాబాద్ తీసుకొని వస్తే ఆయనకు కావల్సిన వివరాలన్నీ అందిస్తామని...లేకుంటే ఆయన సమయం చెబితే తామే ఢిల్లీ వచ్చి అన్ని గణాంకాలు అందజేస్తామని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. ముస్లింలు ముఖ్యమంత్రులు కావద్దనేలా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ముస్లింలను రాష్ట్రపతులు, పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు చేసిన చరిత్ర కాంగ్రెస్కు ఉందని సీఎం తెలిపారు. ముస్లింలను తొలగిస్తే రిజర్వేషన్లు పెంచుతామని బీజేపీ నాయకులు అంటున్నారని... ఎలా తొలగిస్తారో.. ఎలా పెంచుతారో చేసి చూపాలని బీజేపీ నేతలకు సీఎం సూచించారు.
రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఇందిరా భవన్లో నాలుగు గంటల పాటు తెలంగాణ కుల సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపుపై నాలుగు గంటలు సావధానంగా విన్నారని... వంద మంది ఎంపీలకు వివరించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ మోడల్ను దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లాలని తలకటోరా స్టేడియంలో జాతీయ స్థాయి సదస్సు పెట్టి వివరించారని సీఎం అన్నారు. శిబుసోరెన్ అంత్యక్రియలు... ఓ కేసు విషయమై జార్ఖండ్ వెళ్లినందునే రాహుల్ జంతర్మంతర్ సదస్సుకు హాజరుకాలేదని సీఎం ఓ ప్రశ్నకు బదులిచ్చారు.
బీసీ రిజర్వేషన్ల పెంపుపైన బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను, మూడు రైతు వ్యతిరేక బిల్లులను ఆమోదించిన బీజేపీకి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించడం ఒక్క రోజు పని అని... కానీ చిత్తశుద్ధి లేనందునే బిల్లులు ఆమోదించడంలేదని సీఎం విమర్శించారు.
2004 నుంచి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిందని... మళ్లీ రాహుల్ గాంధీ నేతృాఎత్వంలోన తాము అధికారంలోకి వస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ల పెంపు, ఇతర విషయాల్లో కిషన్ రెడ్డి అబద్ధాలు చెప్పినంత కాలం తాను నిజాలు చెబుతానని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఇతర సమస్యలన్నింటికి పరిష్కారం మోదీని కుర్చీ నుంచి దింపడమేనని సీఎం తెలిపారు.
విలేకరుల సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృాఎష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, వంశీ, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, రామసహాయం రఘురాంరెడ్డి, విప్లు ఆది శ్రీనివాస్, జాటోత్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, వెడ్మ బొజ్జు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం, టి.రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లను సాధిస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషనెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్సభ ఎన్నికల్లో బీజేపీ చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషనెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించదల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు

● పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
● అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్టు జారీ చేసింది. గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. ఉరుములు, మెరువులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది.
శుక్రవారం నల్గొండ, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. శనివారం నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, భువనగిరిలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది.

### తెలంగాణను ప్రధాన పర్యాటక
# కేంద్రంగా మార్చడంపై దృష్టి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ, ఏవియేషన్,, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదావు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర పర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్హో హోల్డర్లతో పాటు, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ, వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు.
ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం (సెప్టెంబర్ 27, 2025) నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ గచ్చిబౌలికు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదావు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు. సింగిల్ విండో వ్యవస్థలో అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్ అభివృద్ధిని వన్ స్టాప్ షాప్‌గా అభివృద్ధి చేయడంతో సహా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు.



# ఢిల్లీలోనే సీఎం రేవంత్

## రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం కాంగ్రెస్ నేతల ప్రయత్నం

న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, పలువురు కాంగ్రెస్ ఎంపీలు ప్రస్తుతం ఢిల్లీలోనే మకాం వేసి ఉన్నారు. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఇప్పటికే రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం అధికారికంగా విజ్ఞప్తి చేశారు. అయితే ఇప్పటివరకు అపాయింట్మెంట్ ఖరారు కాలేదు. అపాయింట్మెంట్ లభించినట్లయితే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీతో కలిసి రాష్ట్రపతిని కలిసే యోచనలో ఉన్నారు. విషయాలు రాష్ట్రపతికి వివరించనున్న కాంగ్రెస్ నేతలు బీసీలకు సముచిత న్యాయం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం. తెలంగాణ ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఇంకా ఆమోదించకపోవడం. రాజ్యాంగ పరిరక్షణ అంశాల్లో కేంద్రానికి స్పష్టత లేకపోవడం. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై కేంద్రం కోల్డ్ రెస్పాన్స్ ఇవ్వడం.సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం తరఫున పంపిన బిల్లుకు అన్యాయం జరుగుతోంది. బీసీలకు న్యాయం చేయాల్సిన నాయకత్వం నిర్లక్ష్యాన్ని కేంద్రం కాలయాపన చేస్తోంది అంటూ మండిపడ్డారు. రాష్ట్రపతి వద్ద ఈ విషయాలను వివరించి, న్యాయబద్ధ నిర్ణయం తీసుకోవాలని కోరతామని చెప్పారు.రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో పాటు, కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం కూడా ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోంది.

ఇప్పటికే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వర్గాలు అపాయింట్మెంట్ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.

తెలంగాణకు సంబంధించిన కీలక బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్రపతికి వివరిస్తామని భావించిన కాంగ్రెస్ నేతల బృందానికి ఇప్పటివరకు అపాయింట్మెంట్ లభించలేదు. కానీ, అపాయింట్మెంట్ ఖరారైన వెంటనే రేవంత్ రెడ్డి, ఖర్గే, రాహుల్ గాంధీ కలిసి రాష్ట్రపతిని కలిసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు తెలియజేయనున్నారు.

# తెలంగాణ మంత్రి సీతక్క, కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ

● పెండింగ్ నిధుల విడుదలకు విజ్ఞప్తి, అనేక అభివృద్ధి పథకాలపై చర్చ ● ములుగు జిల్లాకు నిర్భయ నిధి కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి ● ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవితో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల విడుదల కోసం విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ రంగాల్లో అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని, అందుకు అదనపు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మిషన్ వత్సల్య పథకం కింద 22 వేల మంది అనాథ పిల్లల సంరక్షణ కోసం రూ.105 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీవీటీజీ ప్రాంతాల్లో 216 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కోసం రూ.5 కోట్లు, పోషణ అభియాన్ కింద పెండింగ్‌లో ఉన్న రూ.71 కోట్లతో పాటు, అదనంగా రూ.17 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు.కౌమార బాలికల నైపుణ్యాభివృద్ధి కోసం రూ.220 కోట్లు, అలాగే అడోలసెంట్ గర్ల్స్ ప్రోగ్రామ్ కింద రూ.7 కోట్లు విడుదల చేయాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరానికి చెందిన 4వ త్రైమాసిక నిధులు రూ.54 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1వ త్రైమాసికానికి రూ.200 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులు అంగన్వాడీ సేవల బలోపేతానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి, ములుగు జిల్లాకు నిర్భయ ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, పెండింగ్ నిధులను త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హామీకి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, తెలంగాణ చేనేత చీరను కేంద్ర మంత్రికి సీతక్క బహూకరించగా ..కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి అభినందించారు.

# చేనేత కార్మికులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేనేతలకు, నేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ నాగరికత ప్రగతిలో చేనేతకు విశిష్టమైన స్థానం ఉందని, ప్రజా ప్రభుత్వం చేనేత పునరుజ్జీవం కోసం, చేనేత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం పని చేస్తోందని ఒక సందేశంలో అన్నారు.చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు, నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

**ఎల్.బి.నగర్ సర్కిల్-4, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

**నిట్ నెం.17/EEC-4/LBNR/GHMC/2025-26,** **తేది: 07-08-2025**
**పని పేరు:** మెయింటెనెన్స్ పనుల సంఖ్య 1. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 0.95 లక్షలు.** **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం** : 08-08-2025 మ॥ 4.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 09-08-2025 మ॥ 4.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ వి. కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్ సర్కిల్ - 4, GHMC, సెల్: 9701365519. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, GHMC
**DIPR.RO.No.6186-PP/CL/Advt/1/2025-26 , Dt: 07-08-2025**

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ** hmda
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA **చట్టం 2008 యొక్క సెక్షన్ 15 (3) ప్రకారం బహిరంగ ప్రకటన**
**(Lr.No. MIC0200008129585/CLU/Plg/TS-iPASS/HMDA/2023, Dated: 18.07.2025)**

HMDA చట్టం 2008లోని సెక్షన్ 15లోని సబ్-సెక్షన్ (3) ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ప్రభుత్వం ఆమోదించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం (HMR) కోసం నోటిఫైడ్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్ (MDP) - 2031లో భూ వినియోగానికి G.O.Ms.No.33 MA & UD, తేది:24.01.2013 ద్వారా.ఈ క్రింది మార్పులు చేయాలని ప్రతిపాదించబడింది.
ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD, తేది:24.01.2013 ద్వారా నోటిఫై చేయబడిన MDP-2031లో పెరి-అర్బన్ యూజ్ జోన్ కోసం కేటాయించబడిన 4046.86 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న రావ్లకోల్ (గ్రా॥), మేడ్చల్ (మం॥)లోని Sy.No.230/P స్థలం ఇప్పుడు 'వైట్' కేటగిరీ కింద బస్సుల తయారీ కోసం యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి తయారీ వినియోగ జోన్‌గా నియమించబడాలని ప్రతిపాదించబడింది.
పైన పేర్కొన్న వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలపై ఏ వ్యక్తి లేదా సంస్థ నుండి అయినా అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి, వారు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలోపు మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA లేదా ప్రభుత్వ కార్యదర్శి, MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్‌కు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు/సూచనలను సమర్పించవచ్చు.
**DIPR.RO.No.6211-PP/CL/Advt/1/2024-25 , Dt: 07-08 -2025** సం/- ప్లానింగ్ ఆఫీసర్, (RC), HMDA


# దేశం దృష్టి బీసీల వైపే

● గోవాలో ఘనంగా జరిగిన పదవ ఓబీసీ జాతీయ మహాసభ
● హాజరైన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర పడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్
● పలు రాష్ట్రాల మంత్రులు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు,18 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు హాజరు ● దేశమంతా బీసీల వైపు చూస్తుంది, భవిష్యత్తులో బీసీలకు ఇక మంచి రోజులే
● దేశవ్యాప్తంగా జరిగే కులగణనతో బీసీలకు నవ శకం రానుంది ● పాలితులుగా ఉన్న బీసీలను పాలకులుగా నిలబెడతాం ● బీసీల జాతీయ స్థాయి నిరంతర పోరాటం వలనే కులగణనపై కేంద్రం సానుకూలంగా స్పందించింది ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ● దేశంలో బీసీలకు చట్టబద్ధమైన హక్కులు అధికారాలు కావాలి
● రాష్ట్రీయ ఓబీసీ మహాసంగ్ అధ్యక్షులు ప్రొఫెసర్ భబాన్ రావు తైవాడే ● దేశంలో ఎవరి వాటా వారికి దక్కాలన్నది కాంగ్రెస్ ఎజెండా ● ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు ఠాగూర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా బీసీలు కోరుకున్నట్టుగానే మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం 2006 నుండి దేశవ్యాప్తంగా కులగనన మొదలుపెట్టనున్నదని, కులదణ జరిగిన తర్వాత దేశంలో బీసీలకు నవశకం వచ్చే అవకాశం ఉందని తన విశ్వసిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ అన్నారు. గురువారం గోవా రాష్ట్రంలోని గోవా యూనివర్సిటీ దగ్గర ఉన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో పదవ అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ జరిగింది ఈ మహాసభకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు నేతృత్వం వహించగా, రాష్ట్రీయ ఓబీసీ మహాసంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ భవన్ రావు తైవాడే సభాధ్యక్షత వహించారు.జాతీయ ఓబీసీ మహాసభకు ప్రారంభకులుగా విచ్చేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి కాగడా వెలిగించి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీలకు మేలు చేయాలని ఉద్దేశంతో కేంద్ర మంత్రిత్వ శాఖలో 27 మందికి బీసీలకు అవకాశం కల్పించారని, సామాజిక న్యాయ కోణంలో దేశంలో రాష్ట్రపతులుగా బలహీన వర్గాలకు అవకాశం కల్పించరనీ, మహారాష్ట్రలో కానీ ఇటు దేశవ్యాప్తంగా గాని బీసీలకు ఇంకా అవకాశాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు, దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో ఓబీసీ మహాసభ దేశం గర్వించేలా నిర్వహించడం అభినందనీయం అన్నారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ జాతీయ ఓబీసీ మహాసభను గోవాలో నిర్వహించడం అభినందనీయమని, మహాసభల ద్వారా బీసీల ఐక్యత చెంది తమకు కావలసిన వాటాను సాధించుకోవాలని ఆయన సూచించారు గోవ రాష్ట్రంలో తన మంత్రివర్గంలో బీసీలకు ముగ్గురికి అవకాశం కల్పించాలని, బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు, బీసీల విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నదానికి దేశవ్యాప్త కులగన చేపట్టడమే ఇదుకు నిదర్శనం అన్నారు. రోజురోజుకు బీసీలలో ఐక్యత సాధించడం వలన దేశవ్యాప్తంగా బీసీల చర్చ కొనసాగుతుందని దేశం మొత్తం బీసీల వైపు చూస్తుందని ఆయన అన్నారు, బీసీల విషయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పన్నవిస్తూ కలిసి ప్రధానితో చర్చించి బీసీల భవిష్యత్తుకు ఇద్దరం బాసటగా నిలబడతామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, గోవా కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాగూర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ కులాల లెక్కలు తీసి జనాభా ఆధారంగా బీసీలకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు ఎవరి వాటా వారికి దక్కాలన్నది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ ఆదేశాలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి కులగనన చేసి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం కల్పించాలని అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగలను మోడల్ గా తీసుకొని దేశవ్యాప్తంగా కులగనాన జరిగి అన్ని కులాలకు అన్ని వర్గాలకు సమాన పంపిణీ జరిగితేనే ప్రజాస్వామ్యం కు అర్థం ఉంటుందని ఇదుకు కాంగ్రెస్ పార్టీ తరఫున శక్తివంచనా లేకుండా కృషి చేస్తామని దేశవ్యాప్తంగా జరిగే బీసీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగన్న జరగాలని, గల్లీ నుండి ఢిల్లీ దాకా బీసీలు పోరాటం చేస్తే కేంద్ర ప్రభుత్వం స్పందించి జనగణతో పాటే కులగలను చేస్తామని ప్రకటించిదినీ దీనిని స్వాగతిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వ కులగలను ప్రకటన ఇది 100% బీసీల పోరాట విజయంగా తాము భావిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో కులగన మొదలుపెట్టి, వివరాలు వెల్లడించి, జనాభా దామాషా ప్రకారం,విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కేవరకు జాతీయ స్థాయిలో బీసీల పోరును కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీసీలు తమకు రావలసిన వాటా కోసం రాజకీయ అధికారం కోసం కొట్లాడుతూనే అంతిమంగా దేశంలోని చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మహిళా బిల్లులో సబ్ కోట జనాభా దామాస్ ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమించి ఐక్యంగా విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు, మండల కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేస్తేనే దేశంలో బీసీలు సర్వతో అభివృద్ధి చెందుతారని బీసీల అభివృద్ధి దేశ అభివృద్ధి గా భావించాలని ఆయన డిమాండ్ చేశారు

దేశంలో బీసీల భావజాల వ్యాప్తి పట్నం నుండి పల్లెల వరకు విస్తరించిందని బీసీల ఐక్యతను ఇక ఎవరు అడ్డుకోలేరని, బీసీల రాజకీయ శకం ప్రారంభమైందని ఆయన అన్నారు దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై 50% పరిమితిని ఎత్తివేసి దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ప్రకారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

సభాధ్యక్షులు, రాష్ట్రీయ ఓబీసీ మహాసంగ్ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ భబాన్ రావు తైవాడే మాట్లాడుతూ దేశంలో 60 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో స్వాతంత్రం వచ్చి 72 సంవత్సరాల తర్వాత కూడా 18 శాతం కూడా వాటా దక్కలేదాని, ఇది చాలా బాధాకరమని జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే మండల కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా 10 రాష్ట్రాలలో జాతీయ ఓబీసీ మహాసభలను వేలాది మందితో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, అంతిమంగా దేశంలో బీసీలకు హక్కులు అధికారం రాజ్యాంగబద్ధంగా పొందే వరకు అన్ని రాష్ట్రాల్లో మహాసభలు నిర్వహించి బీసీ ఐక్యతను చాటి చెబుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో 12 తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ తీర్మానాల భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి సమర్పిస్తామని ఈ సందర్భంగా సభలో ప్రకటించారు. జాతీయ ఓబీసీ మహాసభకు గోవా రాష్ట్ర అధ్యక్షులు మధు నాయక్ పర్యవేక్షణ చేయగా సమన్వయకర్తలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి సచిన్ రాజోల్కర్, తాటికొండ విక్రమ్ గౌడ్ లు వ్యవహరించగా గోవా మంత్రి సుభాష్ శిరోవర్కర్, మాజీ మంత్రులు మహదేవ్ జన్కర్, పరిన్ పూకే, కేసన శంకర్ రావు (ఆంధ్ర ప్రదేశ్) బైరు రవి కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్ (తెలంగాణ) ఇంద్రజిత్ సింగ్ (పంజాబ్) శ్రీపతి చాహ (ఢిల్లీ) రత్నమాల (మధ్యప్రదేశ్) కమలేష్ గుప్తా (అస్సాం) తోపాటు కనకాల శ్యాం కుర్మా, కుందారం గణేష్ చారి, చిన్న శ్రీశైలం యాదవ్, బి మనీ మంజరి, ఎం చంద్రశేఖర్ గౌడ్, మహేష్ యాదవ్, నరేష్ ప్రజాపతి, తారకేశ్వరి, ప్రసంగించారు.

కాగా దేశవ్యాప్తంగా నలుమూలల నుండి వేలాదిమంది ఓబీసీ ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు.

# కాంగ్రెస్ హామీలు గాలికే...




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో రాజకీయం రేగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఒక్క హామీ అమలుకాని పరిస్థితిలో, అప్పుల కోసం మాత్రం అర్రులు చాస్తున్నారు అని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్లో రూ.లక్ష కోట్ల ఖర్చు చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు అమలులోకి తీసుకురాలేదని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా ఢిల్లీ బాట పట్టారు. ఢిల్లీ ప్రదక్షిణలు తప్ప రేవంత్ ఏం చేశారు? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీపై విమర్శలపై స్పందన నిన్న జరిగిన కాంగ్రెస్ సభలో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, అది ప్రధాని మోదీని తిట్టేందుకు పెట్టిన సభేనని విమర్శించారు..బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హోల్సేల్ అవినీతికి పాల్పడినదిగా అభివర్ణిస్తూ బీఆర్ఎస్ హోల్సేల్ అవినీతికి పాల్పడితే, కాంగ్రెస్ రిటైల్ అవినీతిలో పోటీ పడుతోంది అన్నారు.అద్దాల మేడలో కూర్చుని విమర్శలు చేయడం మాత్రమే తెలిసిన రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రజలకు ఏం చేశారు. అని ప్రశ్నించారు. కార్యక్రమం ఉద్దేశంపై ప్రజల సమస్యలపై ఎలాంటి చర్చ లేకుండా, అన్ని నెపాలు కేంద్రంపై నెట్టాలని చూస్తున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో నెలల క్రితమే మరణ శాసనం రాశారు అని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై బీజేపీ వ్యూహాలను ప్రతిబింబిస్తున్నాయి. రానున్న రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.


**Muthoottu Mini Financiers**
MUTHOOTTU M MATHEW
**Registered Office: 65/623-K, Muthoottu Royal Towers, Kaloor, Kochi, Kerala - 682017**

CIN: U65910KL1998PLC012154 GSTIN: 36AABCM5994M1ZS

**GOLD AUCTION NOTICE**

సంబంధిత రుణగ్రహీతలందరికీ, ముఖ్యంగా, శాఖలలోని బంగారు రుణ నంబర్ల ద్వారా తమ ఆభరణాలను తాకట్టు పెట్టిన వారి సమాచారం కోసం నోటీసు ఇవ్వబడింది.
పదే పదే గుర్తు చేసిన తర్వాత మరియు రిజిస్టర్డ్ లేఖల ద్వారా తెలియజేయబడిన తర్వాత కూడా వారి గడువు ముగిసిన ఖాతాలను రీడీమ్ చేయడంలో విఫలమైన డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాల కోసం వేలం జరుగుతుంది. 22.08.2025న ఉ 10 గంటల నుండి సంబంధిత శాఖలలో వేలం నిర్వహించబడుతుంది. నోటిఫైడ్ తేదీన శాఖ వేలం విఫలమైతే, బకాయి మొత్తాన్ని తిరిగి పొందడానికి, ఆమోదించబడిన వేలందారుల సమక్షంలో, కింది తేదీలలో సంబంధిత జిల్లా వేలం కేంద్రాలలో బహిరంగ వేలం/ఈ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది. ఏదైనా సందర్భంలో వేలం ప్రక్రియ ఈ షెడ్యూల్ ప్రకారం పూర్తి కాకపోతే, తదుపరి నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై తదుపరి తేదీన కొనసాగుతుంది. వేలం తేదీలో ఏదైనా మార్పు సంబంధిత శాఖలు/వేలం కేంద్రాలలో ప్రదర్శించబడుతుంది.

**BHADRADRI KOTHAGUDEM DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED 12-2-109/1 GROUND FLOOR, BUS STAND ROAD, OPP:VIJAYA BHASKARA THEATRE MAIN ROAD BHADRACHALAM, KOTHAGUDEM DISTRICT TELANGANA - 507111** **AUCTION DATE: 09.09.2025**
**TLG-BHADRACHALAM:** 512616837, 512616843, 512617036, 512617046, 512617054, 512617108, 512617138, 512617140, 512617207, 512617347, 512617352, 512617360, 512617361, 512617391, 512617400, 512617401, 512617402, 512617403, 512617428, 512617465, 512617471, 512617499, 512617501, 512617503, 512617536, 512617546, 512617570, 512617571, 512617592, 512617594, 512617595, 512617598, 512617604, 512617616, 512617621, 512617622, 512617623, 512617639, 512617641, 512617645, 512617666, 512617678, 512617687, 512617690, 512617692, 512617705, 512617730, 512617735, 512617739, 512617754, 512617765, 512617775, 512617788, 512617796, 512617837, 512617854, 512617856, 512617882, 512617885, 512617909, 512617924, 512618013, 512618060, 512618078, 512618088, 512618094, 512618108, 512618109, 512618146, 512618195, 512618199, 512618231, 512618249, 512618284, 512618289, 512618306, 512618325, 512618352, 512618364, 512618377, 512618413, 512618463, 512618491, 512618590, 512618807, 512619139. **TLG-KOTHAGUDEM:** 6083, 6281, 6362, 6455, 6609. **TLG-PALONCHA:** 36476, 36552, 36587, 36659, 36672, 36725, 36726, 36729, 36733, 36801, 36845, 36903, 36915, 37001, 37116, 37210, 37352, 37493, 37842, 38380.
**HANUMAKONDA DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 2/11/314 1ST FLOOR SHRIRAMA NILAYAM GOPALAPURAM ROAD 100 FT ROAD HANAMKONDA WARANGAL TELANGANA HANAMKONDA WARANGAL TELANGANA - 506009** **AUCTION DATE: 30.08.2025**
**TLG-DABALA CROSS RD:** 34857, 34891, 35059, 35112, 35118, 35226, 35268, 35287, 35360, 35372, 35392, 35430, 35538, 35539, 35555, 35575, 35700, 35727, 35785, 35814, 35816, 35830, 35876, 35891, 35896, 35898, 35901, 35927, 35952, 35955, 35983, 36003, 36080, 36087, 36109, 36134, 36147, 36176, 36207, 36251, 36252, 36288, 36297, 36298, 36328, 36338, 36366, 36388, 36405, 36445, 36458, 36464, 36495, 36513, 36519, 36538, 36589, 36623, 36627, 36632, 36656, 36909, 36915, 36979, 36981, 37022, 37108, 37175, 37218, 37327, 37417, 37443, 37473, 37494, 37500, 37523, 37554, 37573, 37578, 37606, 37621, 37635, 37731, 37814, 706003014. **TLG-GOPALAPURAM** RD: 22773, 22861, 22955, 23019, 23050, 23109, 23110, 23111, 23113, 23152, 23166, 23167, 23168, 23284, 23692, 23699, 23709, 23774, 23777, 23778, 23823, 24007, 24019, 24021, 24022, 24039, 24166, 24194, 24223, 24228, 24240, 24272, 24278, 24286, 24317, 24346, 24377, 24407, 24409, 24460. **TLG-KAZIPET:** 7309, 7318, 7327, 7360, 7551, 7588, 7628, 7672, 7697, 7716, 7721, 7726, 7746, 7748, 7758, 7793, 7797, 7823, 7836, 7884, 7981, 8110, 8122, 8131, 8215, 8331, 8346, 8355, 8409, 8441, 8494, 512617474, 512617481, 512617482. **TLG-MULAGU ROAD:** 14220, 14228, 14236, 14320, 14330, 14331, 14332, 14334, 14335, 14448, 14479. **TLG-NAIM NAGAR:** 43607, 43759, 43763, 43903, 43967, 43999, 44037, 44052, 44127, 44154, 44162, 44253, 44255, 44340, 44348, 44814, 45004, 45472. **TLG-NAKAL GUTA RD:** 18499, 18504, 18577, 18579, 18625, 18626, 18664, 18703, 18721, 18723, 18767, 18771, 18781, 18865, 18866, 19116, 19221, 19370.
**JANGAON DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO:2-6-5,ALLADI MAHESHWAR RAO COMPLEX,NEHRU PARK ROAD,JANGAON-TELANGANA - 506167** **AUCTION DATE: 03.09.2025**
**TLG-JANGAON:** 24841, 24847, 24863, 24918, 25169, 25289, 25639, 25729, 25751.
**KARIMNAGAR DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED; D.NO 7-2-401, GROUND FLOOR, PAVAN COMPLEX,, VEMULAWADA ROAD, OPP : VASARA HOSPITAL, MANKAMMATHOTA, KARIMNAGAR DISTRICT, TELANGANA - 505001** **AUCTION DATE: 02.09.2025**
**TLG-JAMMIKUNTA:** 8922, 8925, 8966, 8996, 9102, 9133, 9135, 9146, 9156, 9172, 9247, 9271, 9277, 9278, 9318, 9339, 9341, 9365, 9395, 9396, 9417, 9442, 9459, 9470, 9482, 9513, 9526, 9528, 9594, 9608, 9635, 9646, 9669, 9673, 9682, 9683, 9710, 9725, 9738, 9769, 9780, 9786, 9818, 9827, 9832, 9839, 9850, 9860, 9862, 9898, 9903, 9905, 9916, 9924, 9925, 9936, 9938, 9946, 10248, 10418, 10602, 10845, 10889, 10905, 11028, 11046. **TLG-KAMAN CHOWRASTA:** 494, 495, 572, 700, 840. **TLG-MANKAMMATHOTA:** 5288, 5359, 5440, 5468, 5537, 5704, 5919, 6029, 6125.
**KHAMMAM DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 8 -3- 216 1ST FLOOR WYRA ROAD NEAR HDFC BANK WYRA ROAD KHAMMAM KHAMMAM TELANGANA - 507001** **AUCTION DATE: 01.09.2025**
**TLG-GANDHI CHOWK:** 5351, 5361, 5382, 5391, 5446, 5508, 5519, 5520, 5623, 5637, 5662, 5683, 5684, 5688, 5690, 5705, 5768, 5862, 5898, 5909, 5915, 6301. **TLG-JAMMIBANDA:** 28667, 28683, 28728, 28821, 28825, 28868, 28907, 29044, 29056, 29059, 29076, 29088, 41195, 41243, 41406, 41419, 41437, 41466, 41482, 41518, 41556, 41615, 41661, 41682, 41841, 41952, 41953, 41970, 41983, 42094, 42269, 42444, 42484. **TLG-KAVIRAJ NAGAR:** 36695, 36699, 36935, 36940, 36951, 36959, 36969, 36973, 37136, 37189, 37255, 37348, 37419, 37422, 37486, 37673, 37810, 37821. **TLG-KHAMMAM:** 15719, 15781, 15801, 15805, 15813, 15861, 15863, 15864, 15907, 15908, 15909, 15910, 15911, 15914, 15915, 15920, 15923, 15933, 15938, 15943, 15947, 15954, 15997, 16071, 16082, 16137, 16164, 16202, 16745. **TLG-VINOD MAHAL:** 4505, 4522, 4557, 4658, 4684, 4699, 4712, 4754, 4794, 4867, 4886, 4906, 4915, 4969, 4986, 5203, 5343. **TLG-WYRA:** 878, 892, 902, 909, 911, 924, 978, 990, 1067, 1088, 1101.
**MAHABUB NAGAR DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,DOOR NO 2-6-91, FIRST FLOOR, CLOCK TOWER, MAHABUB NAGAR, TELEGANA - 509001** **AUCTION DATE: 02.09.2025**
**TLG-CLOCK TOWER:** 649, 1030, 1249, 1492, 1675, 1714.
**MAHABUBABAD DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,H NO:2-2-25/6, 1ST FLOOR, BUS STAND ROAD, BESIDE AXIS BANK,OPP : FISH MARKET,MAHABUBABAD DIST, TELANGANA-PIN:506101.** **AUCTION DATE: 04.09.2025**
**TLG-MAHABUBABAD:** 4753, 4781, 4808, 4811, 4837, 4838, 4863, 4891, 4919, 4921, 4946, 4953, 4985, 5060, 5071, 5084, 5187. **TLG-THORRUR:** 435, 480, 482, 497, 525, 604.
**MANCHERIAL DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED H.NO 28-1-22,OPP:TWO TOWN POLICE STATION,CALTEX,BELLAMPALLY,MANCHERIAL, 504251** **AUCTION DATE: 05.09.2025**
**TLG-BELLAMPALLY:** 512611540, 512611702, 512611760, 512611773, 512611774, 512611872, 512611914, 512611928, 512612078, 512612094, 512612095, 512612096, 512612117, 512612118, 512612119, 512612213, 512612420, 512612465, 512612516, 512612565, 512612588, 512612605, 512612626, 512612645, 512612832, 512612942, 512613254, 512613381, 512613492, 512613603, 512613899, 512613997, 512614155. **TLG-CCC CORNER:** 37890, 37951, 38376, 38597, 38731, 39013, 39020, 39087, 39131, 39140, 39152, 39307, 39309, 39429, 39436, 39462, 39476, 39477, 39478, 39552, 39554, 39642, 39646, 39656, 39658, 39659, 39661, 39676, 39722, 39741, 39744, 39757, 39762, 39763, 39772, 39803, 39849, 39861, 39871, 39963, 39994, 40102, 40150, 40201, 40233, 40287, 40314, 40684. **TLG-LUXETTIPET:** 17828, 17864, 18166, 18250, 18270, 18277, 18289, 18290, 18295, 18315, 18366, 18375, 18383, 18480, 35721, 35770, 35849, 35861, 35884, 35980, 36022, 36026, 36061, 36191, 36214, 36266, 36283, 36373, 36415, 36419, 36422. **TLG-MANCHERIAL:** 19682, 19718, 19757, 19936, 20069, 20129, 20130, 20280, 20434, 20549, 20550, 20617, 20911.
**SIDDIPET DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,H NO 12-46, 1 ST FLOOR, BHUPATHI KANAKAIAH COMPLEX, MAIN ROAD, NEAR BUS STAND,HUSNABAD, SIDDIPET(DISTRICT) TELANGANA, PIN-505467** **AUCTION DATE: 06.09.2025**
**TLG-HUSNABAD:** 9953, 9972, 9998, 10005, 10037, 10054, 10063, 10123, 10149, 10150, 10178, 10183, 10238, 10282, 10286, 10287, 10309, 10319, 10323, 10339, 10345, 10352, 10361, 10384, 10385, 10392, 10406, 10437, 10462, 10463, 10464, 10498, 10504, 10509, 10521, 10524, 10528, 10552, 10588, 10604, 10612, 10632, 10633, 10635, 10653, 10675, 10705, 10743, 10744, 10745, 10791, 10815, 10834, 10863, 10875, 10877, 10879, 10901, 10910, 10939, 10945, 11080, 11233, 11404, 11484, 11731, 11749, 11833, 11838, 11853, 11886, 512616002.
**SURYAPET DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED, FIRST FLOOR, RUDRANGI COMPLEX, NEAR HEAD POST OFFICE, MAIN ROAD, SURYAPET, TELANGANA-508213** **AUCTION DATE: 03.09.2025**
**TLG-HUZUR NAGAR:** 659, 667, 735, 736, 821, 863, 910, 916, 917, 935, 968, 1199. **TLG-SURYAPET MAIN ROAD:** 2061, 2085, 2104, 2168, 2172, 2202, 2212, 2237, 2238.
**WARANGAL DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,19-119, NEKKONDA ROAD, NARSAMPET, WARANGAL TELANGANA -506132** **AUCTION DATE: 01.09.2025**
**TLG-ANGADI NARSAMPET:** 914, 1047, 1237, 1260, 1360, 1368, 1394, 1407, 1426, 1427, 1453, 1578, 1693, 1695, 2221, 2229. **TLG-KASIBUGGA:** 27055, 27081, 27083, 27091, 27142, 27152, 27176, 27177, 27186, 27195, 27209, 27210, 27212, 27221, 27222, 27236, 27246, 27249, 27260, 27264, 27265, 27266, 27491, 27536, 27537, 27946, 27948, 28088, 28104, 28118. **TLG-NARSAMPET:** 512628259, 512628329, 512628332, 512628534, 512628688, 512628935, 512628966, 512628982, 512629004, 512629102, 512629438, 512629518, 512629582, 512629588, 512629602, 512629614, 512629615, 512629653, 512629657, 512629677, 512629722, 512629724, 512629727, 512629744, 512629761, 512629762, 512629772, 512629773, 512629775, 512629778, 512629798, 512629800, 512629802, 512629810, 512629821, 512629825, 512629829, 512629834, 512629838, 512629915, 512629942, 512630002, 512630014, 512630114, 512630136, 512630141, 512630181, 512630214, 512630286, 512630336, 512630412, 512630600, 512630602, 512630733, 512630736, 512630762, 512630780, 512630782, 512630801, 512630802, 512630812, 512630835, 512630872, 512630945, 512631004, 512631013, 512631061, 512631063, 512631137, 512631347, 512631462, 512631664, 512632006, 512632035, 512632045, 512632195, 512632207, 512632212, 512632505, 512632624, 512632716, 512632767, 512632805, 512632811, 512632962, 512632967, 512633024, 512633035, 512633060, 512633191, 512633260, 512633291. **TLG-S V N ROAD:** 24469, 24639, 24673, 24674, 24909, 24912, 24913, 24915, 24923, 24924, 24925, 24926, 24930, 25013, 25040, 25100, 25121, 25371, 25391, 25404, 25406, 25416, 25450, 25480, 25485, 25515, 25528, 25722, 25750, 25850, 25918, 25941, 25953, 26118, 26153. **TLG-STATION ROAD:** 37388, 37531, 37542, 37663, 37734, 37804, 37828, 37890, 37931, 37954, 38015, 38021, 38035, 38158, 38166, 38237, 38370, 38405, 38407, 38465, 38519, 38698, 38705, 38707, 38823, 39084, 39427, 39440.
**YADADRI BHUVANAGIRI DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,DOOR NO: 14-186/2, MAIN ROAD,NEAR BUS STAND, ALERU, YADADRI BHUVANAGIRI DISTRICT.TELANGANA-508101** **AUCTION DATE: 08.09.2025**
**TLG-ALERU:** 308, 311, 510.
**HYDERABAD DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED SHOP NO 5 AND 8 KANAKADURGA COMPLEX K P H B COLONY 3RD PHASE KUKATPALLY HYDERABAD HYDERABAD TELANGANA 500072** **AUCTION DATE: 23.08.2025**
**TLG-AMBERPET** : 30001816, 30001828, 30001955, 30001956, 30001990. **TLG-HIMAYAT NAGAR:** 30007735, 30007828, 30007829, 30007909. **TLG-JAWAHAR NAGAR:** 705209162, 705209190, 705209194, 705209284. **TLG-KPHB PHASE-I:** 705305616, 705305791, 705305838, 705305876, 705305901, 705305902, 705305903, 705305937, 705305984, 705305995, 705306082, 705306132. **TLG-LAXMI NAGAR:** 18004, 18146, 18170, 18234, 18276, 18293, 18488, 18743, 18809, 18911, 19307. **TLG-NEW BOWENPALLY:** 7437, 7479, 7561, 7596, 7612, 7616, 7640, 7647, 7714, 7733, 7738, 7855, 7872, 7996, 8287. **TLG-PADMA RAO NAGAR:** 706210569, 706210572, 706210575, 706210612, 706210753, 706210826, 706210853, 706210900, 706210906, 706210925, 706211088, 706211091, 706211092, 706211287, 706211327, 706211335, 706211422, 706211475, 706211877, 706212056. **TLG-PG-ROAD:** 55203258, 55203288, 55203364, 55203365, 55203431, 55203440, 55203567, 55203603, 55203870. **TLG-SANATH NAGAR:** 14956, 14978, 14981, 15079, 15104, 15166, 15167, 15168, 15171, 15173, 15177, 15196, 15239, 15241, 15242, 15251, 15259, 15260, 15266, 15278, 15279, 15280, 15298, 15302, 15304, 15311, 15312, 15313, 15342, 15372, 15377, 15407, 15450, 15454, 15456, 15467, 15489, 15510, 15514, 15515, 15555, 15570, 15576, 15587, 15605, 15606, 15608, 16168. **TLG-SOMAJIGUDA:** 10208, 10209, 10212, 10270, 10284, 10380, 10419, 10500, 10547, 10582, 10616, 10618, 10693, 10753, 10760, 10835, 10852, 10853, 10854, 10856, 10872, 10956, 10981, 11141, 11157, 11604, 11675, 11731, 13422, 13614, 13621, 13622, 705302971. **TLG-WEST MARREDPALY:** 8641, 8675, 8703, 8712, 8713, 8721, 8722, 8828.
**JOGULAMBHA GADWAL DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 7 10 23 LINGAMBHAG COLONY RAJIV MARGH GADWAL MAHABUB NAGAR TELANGANA - 509125** **AUCTION DATE: 26.08.2025**
**TLG-GADWAL:** 350.
**MEDCHAL-MALKAJGIRI DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED.,SRT 229, JAWAHAR NAGAR, RTC CROSS ROAD, HYDERABAD - TELANGANA - 500020** **AUCTION DATE: 25.08.2025**
**TLG-AS RAO NAGAR:** 3380, 3399, 3425, 3434, 3435, 3470, 3488, 3515, 3548, 3580, 3581. **TLG-BALANAGAR:** 33700, 33702, 33772, 33773, 33793, 33812, 33813, 33814, 33861, 33941, 33958, 33987. **TLG-BOWENPALLY** : 706208537, 706208639, 706208655, 706208754, 706208798, 706208799, 706208832, 706208848, 706208852, 706208860, 706208864, 706208876, 706208880, 706208887, 706208915, 706208916, 706208922, 706208927, 706208928, 706208937, 706208947, 706208961, 706208962, 706208985, 706208987, 706208996, 706208999, 706209002, 706209014, 706209015, 706209046, 706209074, 706209075, 706209080, 706209082, 706209083, 706209118, 706209132, 706209136, 706209139, 706209140, 706209146, 706209163, 706209257, 706209303, 706209341, 706209368, 706209890, 706209978, 706210049, 706210054. **TLG-DAMMAIGUDA:** 13557, 13584, 13658, 13667, 13730, 13747, 13835, 13865, 13887, 13895, 13904, 14191, 14240, 14266, 14307, 14308, 14516, 14596, 14645. **TLG-DINAKAR NAGAR:** 8424, 8492, 8493, 8495, 8667, 8710. **TLG-ECIL CROSS ROAD:** 30008756, 30008803, 30008910. **TLG-GHATKESAR HYDERABAD:** 595, 597, 631, 647, 650, 656, 710, 1072. **TLG-HABSIGUDA:** 13952, 13969, 14091, 14106. **TLG-HYDER NAGAR:** 43117, 43123, 43124, 43162, 43184, 43198, 43331, 43357, 43366, 43375, 43461, 43478, 43499, 43500, 43508, 43565, 43578, 43589, 43603, 43610, 43611, 43627, 43631, 43647, 43653, 43707, 43739, 43808, 43825, 43853, 44210. **TLG-J.J.NAGAR:** 32780, 32981, 32982, 33075, 33697. **TLG-JAGADHGIRI GUTTA:** 24203, 24305, 24310, 24366, 24587, 24588, 24600, 24700, 24708, 24714, 24716, 24738, 24753, 24756, 24767, 24769, 24857, 24874, 24884, 25036, 25069, 25070, 25081, 25082, 25084, 25117, 25132, 25213, 706210511. **TLG-KANAJIGUDA:** 35946, 36074, 36075, 36112, 36191, 36215, 36278, 36338, 36356, 36361, 36413, 706208020. **TLG-KEESARA:** 24603, 24633, 24701, 24705, 24721, 24722, 24727, 24741, 24743, 24755, 24758, 24777, 24788, 24856, 25236, 25264, 512624673, 512624683, 512624689, 512624708. **TLG-KUKATPALLY:** 512620972, 512621080, 512621094, 512621098, 512621122, 512621125, 512621126, 512621199, 512621240, 512621277, 512621278, 512621282, 512621286, 512621290, 512621291, 512621295, 512621303, 512621321, 512621338, 512621363, 512621364, 512621366, 512621419, 512621474, 512621500, 512621501, 512621626, 512621790, 512621818, 512621832, 512621866, 512621904. **TLG-LOTHKUNTA:** 12523, 12560, 12594, 12597, 12662, 12679, 12694, 12695, 12850. **TLG-MALIKARJUNANAGAR:** 10331, 10332, 10350, 10357, 10381, 10534, 10555. **TLG-MALLIKARJUNA CLNY:** 34875, 34932, 34941, 35034, 35078, 35125, 35156, 35157, 35190, 35384. **TLG-OLD ALWAL:** 22211, 22246, 22298, 22308, 22324, 22325, 22339, 22340, 22376, 22449, 22450, 22516, 22573, 22591, 22609, 22610, 22613, 512607749, 512607766, 512607793, 512607796, 512607813, 512607836, 512607838, 512607842, 512607908, 512607957, 512607962, 512608001, 512608048, 512608057, 512608069, 512608923. **TLG-PADMA NAGAR PH2:** 22503, 22512, 22549, 22560, 22734, 22741, 22771. **TLG-PEERZADIGUDA:** 10166, 10173, 10174. **TLG-PIPE LINE ROAD:** 512623044, 512623218, 512623269, 512623299, 512623344, 512623345, 512623347, 512623411, 512623423, 512623431, 512623470, 512623473, 512623487, 512623488, 512623505, 512623532, 512623623, 512623624, 512623625, 512623644, 512623646, 512623682, 512623852. **TLG-PRASHANTH NAGAR:** 12441, 12474, 12527, 12574, 12613, 12620, 12626, 12631, 12655, 12724, 12808. **TLG-RAMANTHPUR:** 16958, 16959, 16997, 17000, 17048, 17049, 17194, 17219, 17280, 17284, 17286, 17342. **TLG-SAINATHPURAM:** 13938, 13950, 13955, 13993, 14169, 14170, 14351. **TLG-SANJAY NAGAR:** 8955, 9032. **TLG-SHAPUR NAGAR:** 21619, 21646, 21724, 21728, 21827, 21858, 21865, 21889, 21920, 21936, 21937, 21938, 21940, 21941, 21983, 21986, 22008, 22042, 22084, 22085, 22089, 22094, 22163. **TLG-WEST ANANDH BAGH:** 65911510, 65911544, 65911705, 65911792, 65911795.
**NAGAR KURNOOL DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,D.NO.11-74/10/A/1,GROUND FLOOR ,NEAR PULLAREDDY HOSPITAL,NAGARKURNOOL,TELANGANA,PINCODE - 509209** **AUCTION DATE: 28.08.2025**
**TLG-KALWAKURTHY:** 44, 46. **TLG-KOLLAPUR:** 81. **TLG-NAGAR KURNOOL:** 668, 908, 927, 985, 1182, 1452, 1514, 1668.
**NIZAMABAD DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED, DOOR NO 11-1-1322/1,FIRST FLOOR, WARD NO 11 BLOCK NO 2 SY NO.28/AA,29/AA&30 KANTESHWAR , NIZAMABAD ,TELANGANA-503002** **AUCTION DATE: 29.08.2025**
**TLG-KANTESWAR NIZAMABAD:** 39.
**RANGAREDDY DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED PLOT NO 4/9/325 RTC COLONY BUS STOP HAYATHNAGAR K V RANGAREDDY TELANGANA - 501505** **AUCTION DATE: 25.08.2025**
**TLG-BN REDDY NAGAR:** 8370. **TLG-CHANDA NAGAR:** 706209428, 706209593, 706209596, 706209598, 706209746, 706209827, 706209864, 706209877, 706209882, 706209884, 706209891, 706209911, 706209952, 706209977, 706209978, 706209979, 706209981, 706209982, 706210013, 706210030, 706210154, 706210155, 706210158, 706210163, 706210172, 706210288, 706210341, 706210342, 706210343, 706210345, 706210393, 706210395, 706210458, 706210459, 706210471, 706210483, 706210578, 706210624, 706210712. **TLG-HAYATH NAGAR:** 24611, 24634, 24635, 24753, 24784, 24789, 24790, 24878, 24954, 25036, 25115, 25181, 25216, 25223, 25464, 25470, 25512. **TLG-IBRAHIMPATNAM:** 8653, 8671, 8696, 8697, 8698, 8701, 8727, 8766, 8767, 8792, 8839, 8862, 8899, 8926, 8928, 8945, 8946, 9016, 9061, 9065. **TLG-KARMAN GHAT:** 8439, 8447, 8460, 8495, 8537, 8560, 8570, 8578, 8665, 8700, 8716, 8863, 9021, 9067, 9070. **TLG-KURMAGUDA:** 707504640, 707504738, 707504766, 707504781, 707504783, 707504784, 707504833, 707504835, 707504911, 707504915, 707504929, 707505032. **TLG-MIYAPUR:** 42960, 42988, 43009, 43036, 43104, 43132, 43148. **TLG-RTC COLONY:** 11340, 11444, 11470, 11502, 11503, 11505, 11521, 11522, 11526, 11708, 11732. **TLG-SHADNAGAR:** 12658, 12659, 12660, 12661, 12822, 13139, 13349. **TLG-SHAMSHABAD:** 9905, 10017, 10055. **TLG-SHANKARPALLY:** 244, 303, 304, 407. **TLG-SRK PURAM:** 21445, 21456, 21457, 21458, 21484, 21601, 21624, 21686, 21697, 21731, 21801. **TLG-VANASTHALIPURAM:** 7521, 7551, 7573, 7590, 7650, 7661, 7677, 7678, 7758, 7766, 7809.
**SANGAREDDY DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,3-5-32,FIRST FLOOR,SRI MALLIKARJUNA COMPLEX,VEERA BADRA NAGAR, SANGAREDDY,TELANGANA -502001** **AUCTION DATE: 28.08.2025**
**TLG-BHAVANI NAGAR:** 221, 271. **TLG-SANGAREDDY:** 420, 455.
**VIKARABAD DISTRICT AUCTION:** **MUTHOOTTU MINI FINANCIERS LIMITED,4-3-32, SHIVAJI CHOWK, TANDUR, K V RANGAREDDY DIST, TELANGANA-501141** **AUCTION DATE: 29.08.2025**
**TLG-TANDUR:** 674, 681, 713.

మరిన్ని వివరాలకు, నిబంధనలు మరియు షరతులకు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారులు ముత్తూట్టు మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్ యొక్క వేలం విభాగాన్ని auction@muthoottumini.com అనే మెయిల్ ఐడి ద్వారా నేరుగా సంప్రదించవచ్చు.
గమనిక: - 1. బిడ్డర్‌లు పాల్గొనడం కోసం కంపెనీ ఖాతాకు రూ.200000/- EMDతో గుర్తింపు కార్డు/ఆథరైజేషన్/పాన్ కార్డ్ నెం./GST సర్టిఫికేట్ సమర్పించాల్సిందిగా కోరడమైనది.
2. విజయవంతమైన బిడ్డర్లు RTGS ద్వారా పూర్తి మొత్తాన్ని బదిలీ చేయాలి.
**Place: Kaloor,**
**Date: 08/08/2025.**
**Authorised Officer,**
**Muthoottu Mini Financiers Ltd**

## ప్రకృతి విపత్తులకు పరిష్కారం ఏది?

ఉత్తరాఖండ్లో జరిగిన ఘోర ప్రకృతి విపత్తు దేశమంతటా తీవ్ర విచారాన్ని కలిగించింది.మంగళవారం మధ్యాహ్నం 1.45 గంటల సమయంలో.. క్లౌడ్బరస్ట్ (మేఘ విస్ఫోటం- ఒకేచోట కుండపోతగా వర్షం కురవడం) దెబ్బకు మంగళవారం మధ్యాహ్నం 1.45 గంటల సమయంలో.. క్లౌడ్బరస్ట్ (మేఘ విస్ఫోటం అంటే ఒకేచోట కుండపోతగా వర్షం కురవడం) దెబ్బకు వేగంగా ప్రవహిస్తూ గంగా (ఖీర్ గంగానది).. దారిలో ఉన్న చెట్టు, చేమ, బురదను కలుపుకొని కిందికి ప్రవహించింది! ఆ ప్రవాహ వేగానికి గ్రామంలోని ఇళ్లు, పెద్ద పెద్ద భవనాలు పేకమేడల్లా నేలకూలాయి. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రజలు పరుగులు తీసినా ప్రయోజనం లేకపోయింది. మొదటి మేఘవిస్ఫోటం జరిగిన రెండు గంటల వ్యవధిలోనే అదే ప్రాంతంలోని సుఖీ పర్వతప్రాంతంపై మరో మేఘవిస్ఫోటం జరిగింది. దీంతో మరోసారి కొండలమీద నుంచి నీరు ధరాలీ గ్రామాన్ని ముంచెత్తింది. మృతుల సంఖ్య,గల్లంతైన వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. వరదనీరు, విరిగిపడ్డ కొండచరియల కారణంగా ఆ ప్రాంతంలోని ఐదు జాతీయరహదారులు, ఏడు రాష్ట్ర రహదారులు సహా మొత్తం 163 రహదారుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. కాగా.. వరద చుట్టుముట్టిన పదినిమిషాల వ్యవధిలోనే సమీపంలో ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది.ధరాలీకి 4-5 కిలోమీటర్ల దూరంలో ఉన్న హర్షిల్ క్యాంప్ నుంచి నుంచి 150 మంది సైనికులు అక్కడికి చేరుకుని విపత్తు స్పందన చర్యలు చేపట్టారు. ముంపులో చిక్కుకుపోయిన స్థానికులను కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఈ ప్రదేశం హిమాలయ పర్వత శ్రేణులకు దగ్గరగా ఉండటం వల్ల గల భౌగోళిక పరిస్థితులు, తరచూ కురిసే వర్షాలు, హఠాత్తుగా వచ్చే వాతావరణ మార్పులు ఈ వరదలకు ముఖ్య కారణాలుగా భావించబడుతున్నాయి. ముఖ్యంగా భారీ వర్షపాతం మరియు కొండలలో పేరుకుపోయిన మంచు ఆకస్మాత్తుగా కరిగిపోవడం వల్ల కలిగే నీటి ప్రవాహం చాలా వేగంగా కిందకు వచ్చి జనావాసాలపై దూసుకొస్తుంది. ఇలా అకస్మాత్తుగా వచ్చే వరదలను మెరుపు వరదలు అని పిలుస్తారు. ఇవి కనీస హెచ్చరికలేకుండా వస్తాయి కాబట్టి ఎంతో ప్రమాదకరంగా మారుతాయి. పర్యావరణానికి హానికరమైన పనులు కూడా దీనికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఉదాహరణకు, అనియంత్రిత వన నరుకులు, మైనింగ్, బిల్డింగ్ కట్టడాల నిర్మాణం వంటివి ప్రకృతిని అసహజంగా మార్చాయి. ఫలితంగా, కొండ ప్రాంతాలలో మట్టి గట్టి ఉండక నీటిని పట్టుకోలేక వరదలుగా మారుతోంది.గ్లోబల్ వార్మింగ్ వల్ల గ్లేసియర్లు వేగంగా కరుగుతున్నాయి. అటవీ నష్టం, నిబంధనల లేని నిర్మాణాలు, కొండలు తొలగించడం, అక్రమ మైనింగ్,అస్థిర ప్రదేశాల్లో మానవ నివాసాలు,వంటివి ముఖ్య కారణాలుగా భావించవచ్చు. గతానికి ,ఇప్పటికీ జీవావరణ వ్యవస్థ (ఎకో సిస్టం )లో వచ్చిన మార్పులు అర్థం చేసుకుని దానికి అనుగుణంగా మార్పులను ఆహ్వానించాలి.

ప్రకృతి విపత్తులకు గురయ్యే ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ నివాస ప్రాంతాలను కల్పించాల్సిన అవసరం ఉంది. పునరావాస ప్రణాళికలు కేవలం తాత్కాలికంగా కాకుండా, భవిష్యత్తులో వారికి ఆర్థిక భద్రత, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి మౌలిక అవసరాలను తీర్చే విధంగా ఉండాలి. పర్యావరణానికి అనుగుణంగా మరియు భద్రత ప్రమాణాలతో కూడిన ఇండ్లు, కాలనీలు రూపొందించాలి.ఇంకా, ప్రభుత్వ మద్దతు వ్యవస్థను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు స్పందనా బృందాల మానవ వనరులను పెంచి, ఆధునిక పరికరాలతో సరఫరా చేసి, విపత్తు సమయంలో మరింత వేగంగా స్పందించేలా చేసుకోవాలి. ప్రమాదం సంభవించే ప్రాంతాలలో ఈ బృందాలు ముందుగా మొహరించబడి ఉండే విధంగా కార్యాచరణ రూపొందించాలి. స్థానికులకు తప్పనిసరిగా విపత్తులపై శిక్షణ ఇవ్వాలి, ప్రతిస్పందన సమయంలో వారు సురక్షితంగా ఉండే మార్గాలను నేర్పాలి. అలాగే, ప్రతి గ్రామంలో ఓ అత్యవసర సమాచారం పంపించే వ్యవస్థను అభివృద్ధి చేయాలి.

కొండప్రాంతాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేసే విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. అక్రమ నిర్మాణాలను తొలగించడం ద్వారా మానవ నష్టం తగ్గించవచ్చు. వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ, ప్రజలకు ముందుగానే సమాచార వ్యవస్థను బలంగా ఏర్పాటు చేయాలి. గ్రామాల వరకు అలెర్ట్ సిస్టమ్, మొబైల్ అప్డేట్స్ అందేలా చేయాలి. పైగా, సహాయక సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఎమర్జెన్సీ ప్రణాళికలు ప్రతీ జిల్లాలో తయారు చేసి, ప్రజలకు అవగాహన కల్పించడం కూడా ముఖ్యం.

కొండ ప్రాంతాలలో గల జనావాసాలను చాలా జాగ్రత్తగా నిర్మించాలి. ప్రమాదానికి గురయ్యే ప్రాంతాల్లో నిర్మాణాలను నిరోధించడం అవసరం. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి వరదల హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచాలి. వర్షపాతం, మంచు కరుగుదల, నీటి ప్రవాహాల వివరాలను నిత్యం గమనించి ప్రజలకు ముందుగా సమాచారం అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విపత్తు సమయంలో ఎలా వ్యవహరించాలో శిక్షణ ఇవ్వాలి. సహాయక బృందాలను ముందస్తుగా సిద్ధం చేయాలి. ప్రభుత్వంతో పాటు స్థానిక అధికారులు, పర్యావరణ పరిరక్షకులు కలిసి పని చేస్తే ఇలాంటి విపత్తుల తీవ్రతను చాలా మేర తగ్గించవచ్చు. పర్యావరణాన్ని పరిరక్షించడమే ఈ విపత్తులకు దీర్ఘకాలిక పరిష్కారంగా నిలవనుంది.

భూతాత్విక మార్పులను, వాతావరణ మార్పులను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలి. ప్రత్యేకంగా జి ఎల్ ఓ ఎఫ్ (గ్లేషియల్ లేక్ అవుట్ బర్స్ట్ ఫ్లడ్ ) ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలలో అనుమతించే ప్రాజెక్టులకు ముందు ఖచ్చితమైన పరిశీలనలు జరగాలి. ఈ ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టే ముందు, వాస్తవిక పరిస్థితులను అంచనా వేసి, పరిసరాల ప్రభావాన్ని గమనించి నిర్ణయాలు తీసుకోవాలి.

మౌలిక వసతుల నిర్మాణంలో ప్రకృతికి అనుగుణంగా మార్పులు చేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే విపత్తుల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఉదాహరణకు, రహదారులు, వంతెనలు, నివాస భవనాలు ఇవన్నీ ప్రకృతికి హాని కలిగించకుండా నిర్మించాలన్న దిశగా చర్యలు ఉండాలి.ఇప్పటికే జరిగిన కేదార్నాథ్ వరదలు (2013), చమోలి వరదలు (2021) మనకు ఎన్నో విషయాలను నేర్పించాయి. ప్రకృతి విరుద్ధ అక్రమ నిర్మాణాలు, నిర్లక్ష్యంతో ఎంతటి ప్రమాదాలు ఎదురవుతాయో స్పష్టమైంది. గత తప్పులను పునరావృతం చేయకుండా ముందే అంచనా వేసి, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి.

ఎన్జీవోలు కూడా స్థానిక ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు, జీవనోపాధి మార్గాలు, చిన్న స్థాయి వ్యాపార అవకాశాలు అందించే దిశగా ప్రభావవంతంగా పని చేయాలి.

ఈ విపత్తు పాఠాలను మనం మరవకూడదు. భవిష్యత్తులో ఇంకా తీవ్రమైన వాతావరణ విపత్తులు ఎదురయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, మనం మన అభివృద్ధిని ప్రకృతికి అనుగుణంగా నిర్మించుకోవాలి. ఇలానే ముందస్తు సర్వేలు, శిక్షణ, పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాల పాటింపు అన్నీ కలిపి మన సమాజాన్ని భద్రంగా, స్థిరంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.ఇలాంటి ప్రాంతాల్లో జీవనం సురక్షితంగా ఉండాలంటే, ప్రభుత్వ మద్దతు, శాస్త్రీయ ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం అన్నీ సమన్వయంతో సాగాలి. ప్రతి అడుగు పునరాలోచనతో, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని వేయాలి.

# ఏఐ విప్లవం

■ కేవలం ఇది సాంకేతిక ఆవిష్కరణ మాత్రమే కాదు ■ జీవన విధానాన్ని, ఆలోచనలను, నిర్ణయాలను మార్చేస్తుంది ■ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి
■ మార్పు ఎంతో ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఉద్యోగాల భద్రత పై అనుమానాలు
■ వైద్య రంగంలోనూ పెనుమార్పులు తీసుకువస్తున్న కృత్రిమ మేథ
■ సినిమాలలో టెక్నాలజీ సామర్థ్యాలను పూర్తిగా విస్తృతం చేసిన వైనం



తేజస్వి
హైదరాబాద్

**సాఫ్ట్వేర్ రంగం:** సాఫ్ట్వేర్ రంగం అనేది గత రెండు దశాబ్దాలుగా భారతదేశం వంటి దేశాలకు అభివృద్ధికి ప్రధాన నడిపిన శక్తి. కోడింగ్, డేటా ప్రాసెసింగ్, బగ్ ఫిక్సింగ్, డేటా ఎంట్రీ, క్లయింట్ సపోర్ట్ ఫోన్ కాల్స్ వంటి విభిన్న పనులపై ఆధారపడిన ఈ రంగం, ఇప్పుడు కృత్రిమ మేధస్సు పుణ్యమా అని పూర్తిగా మారిపోతోంది. ఈ మార్పు ఎంతో ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఉద్యోగాల భద్రతపై గంభీరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తుతోంది. ఒకప్పుడు సాఫ్ట్వేర్ డెవలపర్ కావాలంటే అనేక భాషల్లో నైపుణ్యం అవసరం. కానీ ఇప్పుడు జిట్ హబ్ కో పైలెట్, ఓపెన్ ఏ ఐ కోడెక్స్, గూగుల్ జెమినీ కోడ్ అసిస్టెంట్స్ వంటి టూల్స్ ఉపయోగించి ఏఐ కోడ్ను సృష్టించడం మాత్రమే కాక, బగ్స్ను దిద్దడం, అప్లికేషన్లను డిప్లాయ్ చేయడం కూడా సులభం అయ్యింది. కొన్ని సందర్భా ల్లో, చిన్న మొబైల్ యాప్లు పూర్తిగా ఏఐ సహాయంతోనే తయారవుతున్నాయి.

ఒక విద్యార్థి కొంతమంది బృందంతో కలసి తయారుచేసే స్థాయి అప్లికేషన్ను, ఇప్పుడు ఒక అభ్యాసకుడు చాట్ జిపిటి సహాయంతో ఒంటరిగా రూపొందించ గలడు. కోడ్ జనరేషన్ టూల్స్ వల్ల, ఒక మిడిల్-లెవెల్ డెవలపర్ చేసే పని 70% వరకు వేగంగా పూర్తవుతోంది.డేటా ఎంట్రీ అనేది ఒకప్పుడు లక్షల మందికి ఉపాధిని కలిగించిన విభాగం. కానీ ప్రస్తుతం ఓసిఆర్ (ఆప్టికల్ కేరెక్టర్ రికగ్నిషన్), ఎన్ ఎల్ పి (నేచురల్ లాంగ్వేజ్ ప్రోసెసింగ్ ) ఆధారంగా అభివృద్ధి చెందిన ఏఐ మోడల్స్ దాదాపుగా 100% డేటా ఎంట్రీ పనిని యంత్రాల చేత చేయిస్తున్నాయి.

ఒకప్పుడు అమెరికన్, యూరోపియన్ కంపెనీల కస్టమర్ కేర్ కోసం భారతదేశంలో వేలాది కాల్ సెంటర్లు ఉండేవి. కానీ ఇప్పుడు చాట్ బోట్స్, వాయిస్ బోట్స్ , ఏఐ బేస్డ్ఐ వి ఆర్ సిస్టమ్లు ఉపయోగించి 80% కస్టమర్ సమస్యలు తక్షణమే పరిష్కరించగలుగుతున్నాయి.సాఫ్ట్వేర్ రంగంలోని అనేక పోస్టులుబీ డాక్యుమెంటేషన్, టెస్టింగ్, టెక్నికల్ సపోర్ట్, డేటా క్లీనింగ్ బీఇవన్నీ ఏఐ పరిజ్ఞానం కారణంగా తగ్గిపోతున్నాయి. ఉద్యోగుల పాత్రలు ఇప్పుడు కేవలం “ఎగ్జిక్యూషన్” స్థాయిలో కాక, “నియంత్రణ” మరియు “సూచన” స్థాయికి మారిపోయాయి. **వైద్య రంగం:** వైద్య రంగం అనేది మానవాళి భద్రతకు కేంద్ర బిందువుగా మారిన రంగం. ఒకసారి డాక్టర్ల కృషి, పరీక్షా పద్ధతులు, మరియు రోగి పరిచర్యలే వైద్య వ్యవస్థను నడిపించేవి. కానీ ఇప్పుడు, కృత్రిమ మేధస్సు ఈ రంగంలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఇది ఆరోగ్య పరిరక్షణకు కొత్త దారులను తీసుకొస్తూ, ప్రతి దశలో వేగాన్ని, ఖచ్చితత్వాన్ని, నమ్మకాన్ని పెంచుతోంది. మానవ తప్పిదాలను తగ్గించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య సేవలను విస్తరించేందుకు ఈ సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తోంది.

ఏఐ ప్రధానంగా రోగ నిర్ధారణలో తన అసాధారణ సామర్థ్యాన్ని చూపుతోంది. వైద్యుల పర్యవేక్షణలో పరీక్షల ద్వారా తెలియని అంశాలను, ఏ ఐ ఆధారిత డయగ్నస్టిక్ టూల్స్ నిశితంగా విశ్లేషించగలుగుతున్నాయి. ఉదాహరణకు, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి క్లిష్టమైన వ్యాధులను ముందుగానే గుర్తించడంలో డీప్ మైండ్ రూపొందించిన మోడల్స్ మానవ నిపుణుల కంటే 10-15 శాతం మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయి. ఈ విధంగా ఏ ఐ ముందస్తు నిర్ధారణ ద్వారా జీవితాలను కాపాడే అవకాశం కల్పిస్తోంది.మరొక ముఖ్యమైన మార్పు, మెడికల్ ఇమేజింగ్ రంగంలో చోటుచేసుకుంది. ఎం ఆర్ఐ, సిటీ స్కాన్, ఎక్స్-రే లాం టి చిత్రాలను గతంలో మానవ నిపుణులు పరిశీలించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఏఐ ఆధారిత సిస్టమ్స్, ప్రతి పిక్సెల్ స్థాయిలో విశ్లేషణ చేస్తూ, గుర్తించగలుగుతున్నాయి. ఇది ముఖ్యంగా కేన్సర్, ట్యూమర్, ప్లమొనరీ డిసీజ్ వంటి వ్యాధుల ప్రాథమిక దశలోనే పట్టుబడటానికి దోహదపడుతోంది.

కేవలం రోగ నిర్ధారణ మాత్రమే కాదు, ఏఐ ఇప్పుడు వర్చువల్ డాక్టర్లుగా మారి పోతోంది. చాట్బాట్స్ మరియు డిజిటల్ అసిస్టెంట్లు పేషెంట్లతో మాట్లాడి, వారి లక్షణాలను అర్థం చేసుకుని, తగిన పరిష్కారాలు సూచిస్తున్నాయి. శస్త్రచికిత్సల్లో కూడా ఏఐ నూతన మార్గాలను చూపుతోంది. డావిన్సి లాంటి రోబోటిక్ సర్జరీ సిస్టమ్స్, మానవ శరీరంలోని సూక్ష్మ భాగాలను అధిక ఖచ్చితత్వంతో ఆపరేట్ చేయగలుగుతున్నాయి. ఇది రక్తస్రావం తగ్గించడంలో, బాధితుడి రికవరీ వేగాన్ని పెంచడంలో కీలకంగా మారుతోంది. ఔషధ పరిశోధన రంగంలో కూడా ఏఐ తన ముద్ర వేసింది. గతంలో ఏదైనా కొత్త ఔషధాన్ని తయారు చేయడానికి 10-15 ఏళ్ల సమయం పడేది. ఇప్పుడు

ఒకప్పటి కలలు ,ఇప్పుడు వాస్తవాలు అవుతున్నాయి. మనం ఊహించిన భవిష్యత్తు... ఇప్పుడు మన కళ్లముందే రూపుదిద్దుకుంటోంది. మానవ చరిత్రలో ఎన్నో మార్పులు చూశాం బీఅగ్గిపెట్టె కనిపెట్టినదీ, విద్యుత్ వెలుగులు , కంప్యూటర్ జననం బీకానీ వీటన్నింటినీ మించి, ఇప్పటివరకు ఎవరూ ఊహించని మార్పులను తెస్తోంది ఒక శక్తి బీఅదే కృత్రిమ మేధస్సు.
ఈ కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం మానవ బుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, తాను తాను మెరుగుపరుచుకుంటూ, అనేక రంగాల్లో అసాధారణమైన వేగంతో విప్లవాత్మక మార్పులను తెస్తోంది. ఇది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ కాదుబీ ఇది మన జీవన విధానాన్ని, ఆలోచనలను, నిర్ణయాలను, అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి.ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కృత్రిమ మేధ విప్లవాన్ని సృష్టిస్తుంది.

ఏఐ ఆధారిత మోడల్స్, శరీరంలో హార్మోన్లతో కలయికలను సులభంగా అంచనా వేస్తూ, మందుల పటిష్ఠతను ముందుగానే పరీక్షిస్తున్నాయి. ఇక హాస్పిటల్ మేనేజ్మెంట్, ఎమర్జెన్సీ కేర్ వంటి విభాగాల్లో కూడా ఏఐ కీలకంగా మారుతోంది. హాస్పిటల్స్లో బెడ్ ఖాళీ సమాచారం, రోగుల నడతల ఆధారంగా రిస్క్ అసెస్మెంట్, అంబులెన్స్ షెడ్యూలింగ్ వంటి వ్యవస్థలు ఏఐ ఆధారంగా కొనసాగుతున్నాయి. అలాగే డాక్యుమెంటేషన్లోనూ ఎన్ ఎల్ పి ఆధారంగా డాక్టర్లు మాట్లాడే మాటలను రికార్డు చేసి, ఆటోమేటెడ్ రిపోర్ట్స్ తయారుచేయడం జరుగుతోంది.

**సినీ:** చలచిత్ర రంగంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తెచ్చిన విప్ల వా త్మక మార్పులు ప్రస్తుతం టెక్నాలజీ సామర్థ్యాలను పూర్తిగా తిరగరాస్తున్నాయి. సినిమాల రూపకల్పన, నిర్మాణం, ఎడిటింగ్, గ్రాఫిక్స్, డబ్బింగ్, నటీనటుల ముఖరూప సృష్టి మొదలైన విభాగాల్లో ఏఐ ప్రభావం విపరీతంగా పెరిగింది.సినిమాల్లో గ్రాఫిక్స్ ఒక ముఖ్యమైన భాగమైంది. ఒకప్పుడు గంటల తరబడి మ్యానువల్గా చేయాల్సిన విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇప్పుడు ఏఐ సాయంతో కొన్ని నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు. కృత్రిమ మేధస్సు ఆధారిత టూల్స్తో మానవ దృష్టికి అసాధ్యమైన స్థాయిలో రియలిస్టిక్ గ్రాఫిక్స్ను సృష్టించవచ్చు. ఎడిటింగ్ సమయంలో సీన్ల కలయిక, కలర్ గ్రేడింగ్, మ్యూజిక్ సింక్ వంటి పనులను ఏఐ శీఘ్రంగా, అత్యంత ఖచ్చితంగా చేయగలుగుతుంది.ఇప్పుడు డీప్ఫేక్, ఫేస్ మోడలింగ్ టెక్నాలజీల సాయంతో ప్రముఖ నటుల ముఖాన్ని పూర్తిగా డిజిటల్ రూపంలో మళ్లీ సృష్టించడం సాధ్యమైంది. ఇది ప్రత్యేకించి వయస్సు పెరిగిన నటులకు బాల్యం, యువస్థితిలో చూపించాలంటే లేదా మరణించిన నటులను స్క్రీన్ మీద తిరిగి చూపించాలంటే ఉపయోగపడుతుంది. ఉదాహరణకు, హాలీవుడ్లో లేయా పాత్రను ‘స్టార్ వార్స్’ చిత్రంలో నటించిన కేరీ ఫిషర్ మరణించిన తరువాత కూడా డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఆ పాత్రను తిరిగి ప్రదర్శించారు. ఇటువంటి సాంకేతికతలు టాలీవుడ్, కోలీవుడ్ చిత్రాల్లో కూడా ప్రవేశిస్తున్నాయి.

ఏఐ ఇప్పుడు కేవలం టెక్నికల్ విభాగాలకే కాకుండా సృజనాత్మక రంగాలకూ ఎంటరైంది. స్క్రిప్ట్ రైటింగ్ కోసం ఏఐ ఆధారిత టూల్స్ ఉపయోగించి కథా కథనాలను తయారు చేయడం, డైలాగ్స్ జనరేట్ చేయడం జరుగుతోంది. రచయితల ఐడియాలకు ఆధారంగా కొత్త వేరియంట్లు ఇవ్వడం ద్వారా వారి పని వేగంగా, వినూత్నంగా జరుగుతుంది.ప్రస్తుతం డబ్బింగ్ రంగంలో కూడా ఏఐ ఓ మార్పును తీసుకొచ్చింది. ఓ నటుడి స్వరాన్ని ఏఐ ద్వారా అనుకరించడం, ఇతర భాషల్లోకి అనువాదం చేయడం మాత్రమే కాదు, స్వరధోరణిని, భావప్రకటనను అసలైన నటుడిలా వినిపించడంతో డబ్బింగ్ పని ఎంతో వేగంగా పూర్తి అవుతోంది.ఏ ఐ ఆధారిత అనువాద టూల్స్ వల్ల సినిమా నిర్మాణ సమయంలోనే ఆడియో మరియు సబ్టైటిల్స్ అనేక భాషల్లో సృష్టించవచ్చు. ఇది మార్కెటింగ్ వ్యూహంలో భాగంగా సినిమాను ఎక్కువ ప్రాంతాల్లో విడుదల చేయడానికి, విస్తృత ప్రేక్షకులను ఆకర్షించేందుకు సహాయపడుతోంది.

సినిమా విడుదలకు ముందే ప్రేక్షకుల అభిరుచుల ఆధారంగా కథలో ఏ మార్పులు చేయాలి, ఏ పాత్రలపై ఫోకస్ పెంచాలి వంటి విషయాల్లో ఏఐ గణాంక విశ్లేషణ ఆధారంగా సూచనలు ఇస్తోంది.ఈ విధంగా సినిమా రంగం మొత్తం ఏఐ సాయంతో ఒక సాంకేతిక విప్లవాన్ని ఎదుర్కొంటోంది. ఏఐ వల్ల మానవ సమయం, ఖర్చు, శ్రమ తక్కువగా ఉపయోగించి ఎక్కువ ప్రామాణికతతో కంటెంట్ను రూపొందించడం సాధ్యమవుతోంది. అయితే ఈ పరిణామాలు కొత్త అవకాశాలను తెరుచుకుంటున్నా, పలువురు సాంకేతిక నిపుణులు, కళాకారులకు భవిష్యత్తులో ఉద్యోగ భద్రతపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తున్నాయి.

**ఉత్పత్తి రంగం:** సమకాలీన పరిశ్రమల్లో ప్రొడక్షన్ (ఉత్పత్తి) రంగం సాఫీగా, సమర్థవంతంగా నడవడానికి కృత్రిమ మేధస్సు ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. మానవ శ్రమను తగ్గించడమే కాక, ప్రతి దశలో ఖచ్చితమైన, వేగవంతమైన సమాచారం అందించడం ద్వారా సంస్థల ఉత్పాదకతను పెంచుతుంది. ప్రొడక్షన్ నుండి లాజిస్టిక్స్ వరకు, ఆర్థిక నిర్వహణ నుంచి డేటా విశ్లేషణ వరకు, ఏఐ ఆధారిత సాంకేతికత సంస్థలను మరింత ఆధునికత వైపు దారి తీస్తోంది. గతంలో మనుషులు చేతితో తయారుచేసే స్టాక్ లెక్కింపు తప్పుడు గణనలకు దారితీసేది. అయితే ఏఐ ఆధారిత సెన్సార్లు,ఐఓటి డివైసులు ద్వారా నిల్వ ఉత్పత్తుల సంఖ్యను, వారి వివరాలను రియల్ టైంలో తెలుసుకోవచ్చు. ఇది నిల్వ తగ్గించడం, అధికంగా నిల్వ పెట్టడం వంటి పొరపాట్లను నివారించి ఖర్చులను తగ్గిస్తుంది. ఉత్పత్తి దశలో ప్రగతి ఎటువంటి స్థాయిలో ఉందో ఏఐ ఆధారంగా సేకరించిన డేటాతో తక్షణమే తెలుసుకోవచ్చు. యంత్రాల పనితీరు, మానవ వనరుల ప్రగతి, డెలివరీ షెడ్యూల్స్బీఈ వివరాలు రియల్ టైంలో మేనేజర్స్ దృష్టిలో ఉంటాయి. ఇది ప్రొడక్షన్ డీలేయ్స్ను తగ్గించి సమయానుకూలంగా పనులు పూర్తి చేసేందుకు సహాయపడుతుంది.ఏఐ ఆధారిత పే రోల్ సిస్టమ్లు ఉద్యోగుల సమయ పట్టికలు, పనితీరు, అనుబంధ వివరాలను విశ్లేషించి వేతనాలు సరిగ్గా చెల్లించడంలో సహాయపడతాయి. మానవ తప్పిదాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇంకా ఎటువంటి బోనస్, సవరణలు అవసరమో కూడా ఏఐ సూచనలు ఇస్తుంది.

**వ్యాపార రంగం:**

ప్రస్తుతం వ్యాపార ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ మార్పులో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. చిన్న స్టార్టప్స్ నుండి భారీ మల్టినేషనల్ కంపెనీలు వరకు, ఏఐ ఆధారిత టూల్స్, అల్గోరిథమ్స్ వాడి వ్యాపారాలు మరింత సమర్థవంతంగా, ఖర్చు తగ్గిస్తూ, మార్కెట్లో ముందంజలో నిలబడుతున్నారు.ఏఐ ఆధారంగా పెద్ద పెద్ద డేటా విశ్లేషణలు చేసుకొని, వినియోగదారుల ప్రవర్తన, అభిరుచులు, కొనుగోలు చరిత్రలను అర్థం చేసుకోవచ్చు. ఈ సమాచారంతో వ్యక్తిగతీకృత మార్కెటింగ్ స్ట్రాటజీలు రూపొందించి, కస్టమర్ ఎంగేజ్మెంట్ పెంచవచ్చు. దీనివల్ల విక్రయాలు పెరుగుతాయి.

చాట్బాట్లు, వర్చువల్ అసిస్టెంట్లు ద్వారా 24/7 కస్టమర్ సపోర్ట్ అందించడం సాధ్యం అయింది. కస్టమర్ ప్రశ్నలకు తక్షణమే సమాధానం చెప్పడం, సమస్యలను పరిష్కరించడం ద్వారా వ్యాపారానికి మంచి ఇమేజ్ వస్తుంది. ఇది ఉద్యోగుల భారాన్ని కూడా తగ్గిస్తుంది.ఏఐ టూల్స్ సహాయంతో సేల్స్ ప్రాసెస్ను ఆటోమేట్ చేయడం, కస్టమర్ రికమెండేషన్లు ఇవ్వడం సులభమైంది. ఒక వినియోగదారుడు కొనగలిగే అవకాశాలున్న ప్రొడక్ట్ను ఏఐ అంచనా వేసి, మార్కెటింగ్ ప్రయత్నాలను దానిపై కేంద్రీకరించవచ్చు.ఏ ఐ ఆధారిత సాఫ్ట్వేర్లు ఖాతాల నిర్వహణలో సులభత కల్పిస్తున్నాయి. ఖర్చులు, ఆదాయాలు, పన్నుల లెక్కింపులు ఆటోమేటెడ్గా, తక్కువ తప్పిదాలతో జరుగుతాయి. ఫ్రాడ్ డిటెక్షన్ కూడా ఏఐ సహాయంతో మరింత బలపడుతోంది. ఏఐ టూల్స్ ద్వారా మార్కెట్లోని పోటీదారుల వ్యూహాలు, ధరల విధానం, కస్టమర్ ఫీడ్బ్యాక్లు విశ్లేషించి, వ్యాపారానికి తగిన నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇది వ్యాపారానికి ముందడుగు వేయడానికి సహాయపడుతుంది.

# కట్టడి చేయకుంటే కష్టమే!

■ డైట్ పేరుతో జీవశ్చవాలవుతున్న యువతరం ■ అనవసర సలహాల తో ప్రపంచవ్యాప్తంగా అనేక మరణాలు ■ సలహాలో శాస్త్రీయత కొరవడిందన్న డీకిన్ విశ్వవిద్యాలయ అధ్యయనం
■ తప్పుడు ఆరోగ్య సమాచారాలతో దేశ భవిష్యత్తుకు భారీ నష్టం
■ మిరాకిల్ డైట్ అంటూ అర్ధసత్యాల తో ప్రాణాలమీదకి తెచ్చుకుంటున్న తీరు



-ఫిరోజ్ ఖాన్
9640466464

‘ఒక్క చిట్కాతో బరువు తగ్గొచ్చు’.. ‘ఈ ఒక్క ఆహారం.. అన్ని రోగాలు మటుమాయం’.. ‘వైద్యులు చెప్పని నిజాలు’.. ‘వారం రోజుల్లో క్యాన్సర్ ను నయం చేసే ఆహారం’.. ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో ఈ తరహా శీర్షికలు ఎక్కువయ్యాయి. ఇలాంటి వీడియోలను అనుసరిస్తూ.. తమ ఆహారంలో మార్పులు చేసుకుంటున్న కొందరు ఇటీవల ఆస్పత్రుల పాలయ్యారు. ఇలాంటి ఒక రకమైన డైట్ ను పాటించి 2025 మార్చిలో కేరళలో ఓ పద్దెనిమిదేళ్ల యువతి మరణించింది. ఎలాంటి డిగ్రీలు పొందకుండా, శాస్త్రీయ ప్రయోగాలు చేయకుండా.. ఈ సోకాల్డ్ న్యూట్రీషియనిస్టులు, డైటీషియన్లు, థెరపిస్టులు ఇస్తున్న సలహాల వల్ల ప్రపంచవ్యాప్తంగానూ అనేక మరణాలు సంభవిస్తున్నాయి. ఇన్స్టాగ్రామ్లో దాదాపు 50% డైటరీ, న్యూట్రిషన్ సలహాలు తప్పుగా లేదా శాస్త్రీయ ఆధారం లేకుండా ఉన్నాయని 2024లో డీకిన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనం తేల్చింది. నూటికి 60 శాతం మంది భారతీయులు ఆరోగ్య సమాచారాన్ని సోషల్ మీడియా నుంచే పొందుతున్నారని ఐఏఎంఏఐ 2024 డేటా చెబుతున్నది. ఈ నేపథ్యంలో భారతదేశంలో వేగంగా వ్యాప్తి అవుతున్న తప్పుడు ఆరోగ్య సమాచారానికి అడ్డుకట్ట వేయకపోతే.. భవిష్యత్తులో భారీ నష్టం సంభవించే ప్రమాదముంది.

**అసత్యాలు.. అర్ధసత్యాలు :** ఎలాంటి చదువులు, డిగ్రీలు లేకున్నా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో అనేక మంది తమను తాము న్యూట్రీషియనిస్టులు, డైటీషియన్లుగా ప్రకటించుకుంటున్నారు. మరికొందరైతే వైద్యులుగా, వివిధ రకాల థెరపిస్టులుగా చెలామణి అవుతున్నారు. ఆరోగ్యం, పోషకాహారం, వైద్యానికి సంబంధించి యూ ట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టా గ్రామ్ వంటి వేదికల్లో సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇంకొందరైతే ఒకడుగు ముందుకువేసి.. క్యాన్సర్ వంటి రోగాల నివారణకు మిరాకిల్ డైట్స్ ను సూచిస్తున్నారు. అయితే వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు ఉండడం లేదు. వీరు చెబుతున్న అసత్యాలు, అర్ధసత్యాలను విని చాలా మంది తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. సరైన చికిత్సను నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

**గతంలోనే ఆందోళన వ్యక్తం చేసిన ఐఎంఏ :** ‘క్యాన్సర్, ఇతర తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారు సోషల్ మీడియాలో చూసిన తప్పుడు సలహాలు నమ్మి సరైన వైద్యాన్ని, చికిత్సను ఆలస్యం చేస్తున్నారు. దీని వల్ల వ్యాధి ముదురుతున్నది. అనంతరం చికిత్స చేయడం కష్టమవుతున్నది’ అని గతంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చాలాసార్లు ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాకుండా తమ స్వలాభం కోసం కొంతమంది నకిలీ నిపుణులు మార్కెట్లో లభించే కొన్ని ఉత్పత్తుల అడ్వర్టయిజ్మెంట్ కోసం తక్కువ నాణ్యత గల ప్రొడక్ట్స్ గురించి సలహాలు, సూచనలు ఇస్తుండడంతో.. వాటిని తీసుకున్న వారి కాలేయం, కిడ్నీలపై ప్రభావం పడుతున్నట్లు తెలుస్తున్నది. 2023లో అమెరికన్ బెవరేజ్-కెనడియన్ షుగర్ ఇన్స్టిట్యూట్ వంటి సంస్థలు ఇన్స్టాగ్రామ్, టిక్టాక్లో రిజిస్టర్డ్ డైటీషియన్లను పెయిడ్ ఇన్ఫ్లుయెన్సర్లుగా నియమించి, ఆస్పర్టమే (కృత్రిమ స్వీటెనర్), షుగర్ వినియోగాన్ని ప్రోత్సహించే వీడియోలను పోస్ట్ చేయించాయి. ఈ పోస్టుల్లో స్పాన్సర్షిప్ను స్పష్టంగా వెల్లడించకపోవడంతో, అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ హెచ్చరికలు జారీ చేసింది.

**పోషకాహార లోపంతో..** న్యూట్రీషియన్లు, డైటీషియన్లుగా చెప్పుకుంటున్న చాలా మంది కొన్ని రకాల ఆహార పదార్థాలను పూర్తిగా మానేయమని సలహా ఇస్తున్నారు. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించక పోషకాహార లోపం ఏర్పడుతున్నది. బరువు తగ్గడం, లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నది. మరికొందరు ఒకే రకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని చెబుతుండడంతో అవసరమైన విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్ అందకుండాపోతున్నాయి. అంతేకాకుండా కొంతమంది ఇస్తున్న తప్పుడు సలహాలు దీర్ఘకాలం పాటించినా.. బరువు తగ్గకపోవడం, ఆరోగ్యం మెరుగు కాకపోవడంతో అనేక మంది మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతున్నది. ఇన్స్టాగ్రామ్లో అనేక మంది ఇన్ఫ్లుయెన్సర్లు అపెటమిన్ వంటి ఔషధాలను ప్రమోట్ చేస్తున్నారు. ఇవి ఆకలిని పెంచే లక్షణాలతో శరీర ఆకృతిని మార్చడానికి ఉపయోగపడతాయని చెబుతారు. అయితే, ఈ ఔషధం ఎఫ్ డీఏ ఆమోదం పొందలేదు. లివర్ టాక్సిసిటీ వంటి తీవ్రమైన దుష్ప్రభావాలను సైతం కలిగిస్తున్నది. సెలరీ జ్యూస్ డిటాక్స్ లేదా గ్రీన్ పౌడర్స్ వంటి ఉత్పత్తులు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఇన్ ఫ్లూయెన్సర్లు చెబుతున్నా.. వీటికి ఇప్పటికీ శాస్త్రీయ ఆధారాలు లేవు.

**కట్టడి చేయకుంటే కష్టమే :** సంబంధిత రంగానికి సంబంధించి ఎలాంటి చదువు, డిగ్రీలు లేకుండా.. న్యూట్రీషియనిస్ట్, డైటీషియన్, థెరపిస్ట్ ఇలా పేర్ల పక్కన పెట్టుకుంటూ.. సలహాలు ఇచ్చే వారిని కట్టడి చేయకుంటే భవిష్యత్తులో ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదముంది. దీని కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరమున్నది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్-1954 ప్రకారం రోగ నివారణలపై ఎలాంటి ప్రమాణాలు లేకుండా ప్రకటన చేయడం నిషిద్ధం. కన్జ్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం మోసపూరిత సేవలందించిన వారిపై చర్యలు తీసుకోవచ్చు. ఐటీ యాక్ట్ ప్రకారం తప్పుడు సమాచారం పంపిన వారికి జైలు శిక్ష, జరిమానా కూడా విధించొచ్చు. 2023లో కేంద్రం తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు ఆన్ లైన్ లో తప్పుడు సలహాలు ఇస్తూ.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుంది. అనర్హులైన వ్యక్తులు వైద్య సలహాలు ఇవ్వడం భారతదేశంలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్, 1956 లేదా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940 కింద నేరంగా పరిగణించబడవచ్చు. అయితే ఇప్పటి వరకు వీటిని కఠినంగా అమలు చేసిన సందర్భాలు చాలా తక్కువ. ఈ చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా నకిలీ వైద్యులను శిక్షించవచ్చు. అంతేకాకుండా ఎలాంటి శాస్త్రీయ ప్రయోగాల్లో రుజువు కాని విషయాలను చెబుతూ.. నకిలీ వైద్య సలహాలు ఇచ్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా మరిన్ని ప్రత్యేక చట్టాలను రూపొందించాల్సిన అవసరమున్నది. ఇన్ఫ్లుయెన్సర్లకు స్పాన్సర్షిప్పు స్పష్టంగా వెల్లడించమని అమెరికాలో ఎఫ్టీసీ ఆదేశించింది. ఇలాంటి నిబంధనలను భారతదేశంలో కూడా అమలు చేయవచ్చు. అంతేకాకుండా సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సలహాను గుడ్డిగా నమ్మవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలి. ఐఎంఏ వంటి సంస్థలు దీనికి చొరవ చూపాలి.

**సంస్థలు కూడా బాధ్యతలు తీసుకోవాల్సిందే..** తమ వేదిక ద్వారా తప్పుడు సలహాలు, సమాచారం వ్యాప్తి చేయకుండా యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ఎక్స్ వంటి సంస్థలు కూడా చర్యలు కఠిన నిబంధనలు రూపొందించి అమలు చేయాల్సిన అవసరమున్నది. తమ ప్లాట్ ఫామ్స్ లో తప్పుడు సమాచారం ఉన్న పోస్టులను గుర్తించి తొలగించాలి. దీని కోసం ముందుగా సంబంధిత రంగానికి చెందిన నిపుణులతో ధ్రువీకరణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఆరోగ్య సంబంధిత తప్పుడు సమాచారాన్ని గుర్తించడానికి ఏఐ ఆధారిత టూల్స్ ను ఉపయోగించాలి.

# దక్షిణ భారత్‌లో అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ రంగం వేగంగా అభివృద్ధి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల దూసుకెళ్తున్న పరిశ్రమల వృద్ధి, ఎగుమతుల అవకాశాలు, మరియు విస్తృత వినియోగ రంగాల డిమాండ్‌తో అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ రంగం దక్షిణ భారత్‌లో కీలకంగా ఎదుగుతోంది. ఈ మార్పును ప్రోత్సహించేందుకు అల్యూమెక్స్ ఇండియా 2025 ప్రదర్శన సెప్టెంబర్ 10%–%13 మధ్య న్యూఢిల్లీ లో జరుగుతుంది. ఇది భారతదేశంలో అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్‌కి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన తొలి ప్లాట్‌ఫారమ్‌గా నిలుస్తోంది. తెలంగాణలోని సీతారామపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ 36,000 టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తుండగా, హిందాల్కో కుప్పంలో ప్లాంట్‌ను నడుపుతోంది. హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ అల్యూమినియం దేశంలోనే అతి పెద్ద ఎగుమతిదారు. ఈ రంగం నిర్మాణం, ఈవీ, సౌరశక్తి, గృహోపయోగ సామగ్రి, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాలకు సేవలందిస్తోంది. స్మార్ట్ సిటీస్, అఫోర్డబుల్ హౌసింగ్, ఈవీ మరియు రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు రంగ అభివృద్ధికి బలమైన ప్రోత్సాహంగా నిలుస్తున్నాయి. భారత అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ మార్కెట్ 2024లో %వి%3.51 బిలియన్లకు చేరగా, 2030 నాటికి ఇది %వి%4.61 బిలియన్ దాటే అవకాశం ఉంది. అయితే, ముడి పదార్థాల ధరల హెచ్చుతగ్గులు, శక్తి వ్యయం, పర్యావరణ నియంత్రణలు, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. అల్యూమెక్స్ ఇండియా 2025 ద్వారా టెక్నాలజీ లోకలైజేషన్, గ్రీన్ ఎక్స్‌ట్రూషన్, ఎంఎస్ఎంఈలకు మద్దతు, ప్రపంచ మార్కెట్ ట్రెండ్స్ వంటి అంశాలపై చర్చించి, పరిశ్రమకు దిశానిర్దేశం చేయనుంది.



అల్యూమెక్స్ ఇండియా 2025 ప్రదర్శనలో 200కు పైగా సంస్థలు, 12,000కు పైగా సందర్శకులు పాల్గొననున్న ఈ ఈవెంట్, అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ విలువ పెంచే యాప్లికేషన్‌లు, టెక్నాలజీలు మరియు భాగస్వామ్య అవకాశాలను పరిచయం చేయనుంది.

## ఉత్సవ కాలంలో ప్రొఆక్టివ్ గిగ్ హైరింగ్ పెరుగుతుంది

ఈ ఏడాది ఉత్సవ కాలం త్వరగా రావడం వల్ల, రిటైల్, ఈ–కామర్స్, లోజిస్టిక్స్, క్విక్ కామర్స్ రంగాలలో కంపెనీలు ప్రతిస్పందనాత్మక నియామకాలను మానుకుని వ్యూహాత్మక మానవ వనరుల ప్రణాళికలను అమలు చేస్తున్నాయి. గిగ్ ఉద్యోగాలు 11 మిలియన్లను దాటనున్నాయి, ముఖ్యంగా క్విక్ కామర్స్‌లో 35–40% మరియు ఈ–కామర్స్‌లో 25–30% నియామకాల పెరుగుదల కారణంగా. మహిళల పాల్గొనడం పెరగడం ద్వారా డైవర్సిటీ పెరుగుతోంది. కంపెనీలు టెంప్ ఉద్యోగాలను తాత్కాలిక అవసరాలకు కాకుండా కొత్త వర్క్‌ఫోర్స్ మోడల్స్‌ను పరీక్షించేందుకు ఉపయోగించుకుంటున్నాయి, ముఖ్యంగా టియర్ 2, టియర్ 3 పట్టణాలలో. సరఫరా గొలుసు, డెలివరీ, మార్కెటింగ్ ఉద్యోగాలలో మోడర్న్, వ్యూహాత్మక నియామకాలు చోటుచేసుకుంటున్నాయి.

## డయాబెటిస్ డిస్ట్రెస్‌కు పరిష్కార మార్గాలు, టెక్నాల



డయాబెటిస్ ఉన్నవారు రోజూ బ్లడ్ షుగర్‌ను నియంత్రణలో ఉంచడం, ఆహారాన్ని జాగ్రత్తగా తినడం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారు. దీని వల్ల మానసిక ఒత్తిడి, భావోద్వేగ అలసటలతో 'డయాబెటిస్ డిస్ట్రెస్' అనేది ఏర్పడుతుంది. భారతదేశంలో 101 మిలియన్ల మందికి పైగా డయాబెటిస్‌తో బాధపడుతున్నారు, వీరిలో 18% మంది ఈ డిస్ట్రెస్‌ను అనుభవిస్తున్నారు. ఈ సమస్యను తగ్గించడంలో టెక్నాలజీ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతకాలంలో సిజిఎం (కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటరింగ్) పరికరాలు రియల్ టైమ్ డేటాతో బ్లడ్ షుగర్ నియంత్రణను సులభతరం చేస్తూ, మానసిక భారం తగ్గించడంలో సహాయపడతాయి. వ్యాయామం, సమతుల్య ఆహారం, మైండ్‌ఫుల్ ఈటింగ్, మరియు కుటుంబ మద్దతు వంటి అంశాలు కూడా డయాబెటిస్ నిర్వహణను మెరుగుపరుస్తాయి. సిజిఎం పరికరాల ద్వారా పేషెంట్లు తమ డేటాను కుటుంబ సభ్యులతో, డాక్టర్లతో షేర్ చేయడం ద్వారా కలసి చూసుకునే సంస్కృతి పెరిగి, ఒంటరితనాన్ని తగ్గిస్తుంది.

## ఎస్.బి.ఐ. 5,583 జూనియర్ ఉద్యోగాల భర్తీ ప్రకటన



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) దేశవ్యాప్తంగా 5,583 జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సర్వీస్ %ద% సపోర్ట్) ఖాళీల భర్తీ కోసం అగస్టు 6 నుండి 26, 2025 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల 505 ప్రొబేషనరీ ఆఫీసర్లు, 13,455 జూనియర్ అసోసియేట్లను నియమించిన తర్వాత ఈ తాజా నియామక ప్రక్రియ ప్రారంభమైంది. బ్యాంక్ ఛైర్మన్ సి.ఎస్. సెట్టి ప్రకారం, నూతన అభ్యర్థులను నియమించడం ద్వారా మానవ వనరుల శక్తి పెంపొందింది, సాంకేతిక మరియు కార్యనిర్వాహక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేయడమే లక్ష్యంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్.బి.ఐ. బ్రాంచ్‌లు, కార్యాలయాల్లో యువతకు అభివృద్ధి చెందే అవకాశాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## ఆర్‌బిఐ విధానంపై అంబుజా నియోతియా స్పందన



ఆర్‌బిఐ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నిర్ణయం ప్రతిస్పందనాత్మకంగా కాక, జాగ్రత్తగా తీసుకున్నదని అంబుజా నియోతియా గ్రూప్ ఛైర్మన్ హర్షవర్ధన్ నియోతియా తెలిపారు. గత రేట్ల తగ్గింపుల ప్రభావం పూర్తిగా ఆచరణలోకి రావడానికి ఇది అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో కనిపిస్తున్న సానుకూల సంకేతాలు, ముందు లేదా నాల్గవ త్రైమాసికంలో లిక్విడిటీ పెంపునకు ఆర్‌బిఐ తగిన అవకాశం కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక వృద్ధిని మరింతగా ప్రోత్సహించగలదని ఆయన వివరించారు.

## క్యాప్స్టన్ సేవల మునాఫా గణనీయంగా పెరిగింది

KAPSTON SERVICES LIMITED

క్యాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 ఆర్థిక ఫలితాలు బలంగా నమోదయ్యాయి. కంపెనీ ₹191.29 కోట్లు ఆదాయం సాధించింది, ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 24.50% ఎక్కువ. ఇబిటిడిఎ ₹9.72 కోట్లకు చేరింది (46.16% వృద్ధి), ఇక నికర లాభం (పిఏటి) ₹6.13 కోట్లుగా ఉండి గత ఏడాది కంటే 84.63% పెరిగింది. ఈ విజయానికి కారణం కంపెనీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, ఆపరేషనల్ సామర్థ్యంపై దృష్టి మరియు కొత్త క్లయింట్లను ఆన్‌బోర్డ్ చేయడమే అని శ్రీకాంత్ కోడాలి తెలిపారు.

## రెపో రేటు నిలుపుదలపై ఎస్సార్ స్పందన



రెపో రేటును 5.50% వద్ద కొనసాగించాలన్న ఆర్‌బిఐ నిర్ణయం ఆత్మవిశ్వాసంతో కూడిన, అప్రమత్తత సూచకమని ఎస్సార్ క్యాపిటల్ ఆపరేటింగ్ పార్ట్‌నర్ శ్రీనివాస్ వైద్యనాథన్ తెలిపారు. సిపిఐ ద్రవ్యోల్బణం 3.1%కి తగ్గించడం ధరల ఒత్తిడిలో తగ్గుదలకూ, దీర్ఘకాలిక పెట్టుబడి ప్రణాళికలకు అనుకూల వాతావరణానికి సంకేతమని చెప్పారు. ప్రపంచ మాంద్యం, వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వంటి బాహ్య ప్రమాదాలున్నా, దేశీయ వినియోగంలో వృద్ధి, ప్రభుత్వం నడిపిస్తున్న మూలధన వ్యయం వృద్ధి పెట్టుబడుల అవకాశాలను పెంచుతుందని వ్యాఖ్యానించారు.

## రేటు తగ్గింపుపై యూటీఐ ఎఎంసీ అభిప్రాయం



రేటు తగ్గింపు చక్రం కొనసాగుతుందని, అది లిక్విడిటీ నిర్వహణ ద్వారా నెమ్మదిగా జరుగుతోందని యూటీఐ ఎఎంసీ ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ హెడ్ అనురాగ్ మిట్టల్ తెలిపారు. ఆర్బీఐ విధానం ఇప్పటికే ప్రోత్సాహానికి మొగ్గు చూపుతుందని, రేటు సైకిలింగ్ కొనసాగినా ముందటి తగ్గింపుల ప్రభావం సంక్రమించడంపై దృష్టి పెట్టిందని చెప్పారు. క్యూ1 ఆర్థిక సంవత్సరం 27లో సిపిఐ 4.9%గా అంచనా వేయడం ద్రవ్యోల్బణ అంచనాలు స్థిరపడ్డానికన, ప్రస్తుత ఉన్నతమైన రియల్ రేట్లు మరియు తక్కువగా ఉన్న పాలసీ రేటు పాడవ్వన కాలానికి అనుకూలంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

## ఐ.డి.ఎఫ్.సి. ఫస్ట్ రిమిట్ ప్రథమ2ఇండియా స్మార్ట్ ప్లాట్‌ఫాం

IDFC FIRST Bank

ఐ.డి.ఎఫ్.సి. ఫస్ట్ బ్యాంక్ ఎన్‌ఆర్‌ఐ లకు సులభంగా, భద్రంగా, చార్జీలేకుండా డబ్బు పంపే కొత్త–వినూత్న డిజిటల్ ప్లాట్‌ఫామ్ రిమిట్ ప్రథమ2ఇండియా ను ప్రారంభించింది. సింగపూర్ మరియు హాంకాంగ్ నుంచి స్టార్ట్ అయిన ఈ సేవ సింగ్‌ఎక్స్ భాగస్వామ్యంతో అందించబడుతుంది. బ్యాంక్ కస్టమర్లు మొబైల్ యాప్ ద్వారా డైరెక్ట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చులే కొత్త యూజర్లకు సులభమైన వెబ్–ఆధారిత ఆన్‌బోర్డింగ్ ఉంటుంది. ఈ ప్లాట్‌ఫామ్ రియల్‌టైమ్ ట్రాకింగ్, పోటీదారులతో సమానమైన ఫారెక్స్ రేట్లు, మొదటి మూడు ట్రాన్స్‌ఫర్లపై ప్రత్యేక లాభాలు అందిస్తుంది. బ్యాంక్ హెడ్ అక్షయ్ సింగ్ ప్రకారం ఇది కస్టమర్–ఫస్ట్ దృక్పథానికి నిదర్శనం. సింఖా అటుల్ గార్గ్ మాట్లాడుతూ, ఎన్‌ఆర్‌ఐలు పెట్టుబడి ప్రవాహాలు డబుల్ అయ్యే అవకాశం ఉందని, ఈ భాగస్వామ్యం వినూత్నమైన సేవలను అందించనుందని పేర్కొన్నారు.

## ఏపీకే మోసాలపై హెచ్చరిక - హెచ్డీఎఫ్సీ బ్యాంక్

హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రజలను ఏపీకే మోసాలపై అప్రమత్తం చేయడం కోసం హెచ్చరిక జారీ చేసింది. మోసగాళ్లు బ్యాంకు ఉద్యోగులు లేదా ప్రభుత్వ అధికారులు అనే మునుగులో, ప్రజలకు ఫోన్ కాల్స్ లేదా సందేశాల ద్వారా నకిలీ ఏపీకే ఫైళ్లను పంపించి వాటిని ఇన్‌స్టాల్ చేయమని ఒత్తిడి చేస్తారు. ఒకసారి ఫైల్ ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాల్వేర్ ఫోన్‌ను పూర్తిగా నియంత్రించుకుంటుంది. ఈ ద్వారా మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు ప్రవేశం పొందేసి, ఆర్థికంగా లావాదేవీలు చేస్తారు. ప్రజలు అవిదితమైన నుండి వచ్చిన సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని, అధికారిక వెబ్‌సైట్లు ద్వారా మాత్రమే సమాచారం ధృవీకరించాలని హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సూచించింది.

# సుంకాలు బేఖాతర్.. 2 రోజుల వరుస నష్టాలకు బ్రేక్



ముంబయి: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల బాదుడును మన స్టాక్ మార్కెట్ పెద్దగా పట్టించుకోలేదు. రష్యా చమురును సాకుగా చూపి భారత్‌పై 25 శాతం సుంకం వడ్డించడంతో ఆరంభంలో భారీ నష్టాలు చవిచూసిన మార్కెట్ సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ అదే స్థాయిలో పుంజుకుని నష్టాల నుంచి గట్టెక్కాయి. ముఖ్యంగా కీలక, ఫార్మా స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. భారత్‌ను దారికి తెచ్చుకోవడం, ట్రేడ్‌డీల్‌లో పైచేయి సాధించడానికి ట్రంప్ వేస్తున్న ఎత్తుగడ అని ఇప్పటికే మార్కెట్లు అర్థమైందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనితోడు ఇరు దేశాల మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న అంచనాలు కారణంగానే ట్రంప్ బెదిరింపులను మార్కెట్ పెద్దగా పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. మన ఎకానమీపై మదుపర్లకున్న విశ్వాసం కూడా మరో కారణమంటున్నారు. ఈ కారణంగానే రెండ్రోజుల వరుస నష్టాల నుంచి సూచీలు బయటపడ్డాయి. అంతేకాదు ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ 800 పాయింట్ల మేర పైకి రావడం విశేషం. టారిఫ్ భయాలతో సెన్సెక్స్ ఉదయం 80,262.98 (క్రితం ముగింపు 80,543.99) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో భారీ నష్టాల్లో కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 79,811.29 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో భారీగా పుంజుకుని 79.27 పాయింట్ల లాభంతో 80,623.26 వద్ద స్థిరపడింది. నిఫ్టీసైతం 21.95 పాయింట్ల లాభంతో 24,596.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.69గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలివర్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3451 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# కోల్ కతాలో హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ సోడా యారీ జామ్



కోల్ కతా: ఈ ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా, హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ సోడా యారీని ఆకాశమే హద్దుగా కొత్త వేదికపై కొత్త ఎత్తులకు తీసుకెళ్లింది. భారతదేశపు అతిపెద్ద బ్రాండెడ్ లైవ్ ఐపిగా, ట్రిబ్బెల్ ఎంటర్టైన్మెంట్ తయారు చేసి, ప్రమోట్ చేసిన యారీ జామ్, 36,000 అడుగుల ఎత్తులో మొట్టమొదటి జామ్ తో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తించింది, ఇక్కడ కింగ్ మరియు కర్మ కలిసి ఒక విమానాన్ని స్నేహం యొక్క మరపురాని క్షణంగా మార్చారు. ఇప్పుడు, ఈ ప్రయాణంలో అద్భుతం కోసం కోల్ కతా కి వస్తుంది. ఇంకా చెప్పాలంటే, హౌస్ ఆఫ్ మెక్ డోవెల్ యొక్క సోడా ఎల్లప్పుడూ యారీని ప్రోత్సహించింది – ఇది కేవలం వనిలా మాత్రమే కాదు, ఒక భావోద్వేగంతో ఉంటుంది. యారీ జామ్ యొక్క ప్రతి ఎడిషన్ తో, ఈ బ్రాండ్ ప్రతి ఒక్కరినీ కలిసే దాని ద్వారా స్నేహంలో ఉండే నిజమైన సంబంధాలను సంగీతంతో సెలెబ్రేట్ చేసుకోవడానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ముంబై నుండి కోల్కతాకు ఒక ప్రైవేట్ చార్టర్డ్ కళాకారులు కింగ్, కర్మ మరియు వారి స్నేహితులు రవి గుప్తా మరియు గుర్లీన్ పన్నూ మధ్య జరిగే ఈ ఎయిర్ జామ్ ఒక రకమైన కొత్త అనుభవంగా మార్చారు – ట్రిబ్ వైబ్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్ మరియు సిఇఒ శోభిత్ షా మాట్లాడుతూ, "యారీ జామ్ భారతదేశపు అతిపెద్ద బ్రాండెడ్ లైవ్ ఐపిగా ఎదిగింది, కోల్ కతా లో ఆరాధ్యమైన ఉత్సాహాన్ని ఇష్టంది మరియు ఈ కల్చరల్ ఉద్యమం లో భాగమైనందుకు మేము గర్విస్తున్నాము. ట్రైబ్ వైబ్‌లో, సాటిలేని ఆర్టిస్ట్–ప్రేక్షకుల సంబంధాన్ని ప్రేరేపించడానికి లైవ్ ఎంటర్టైన్మెంట్ యొక్క ఎనర్జీ మేము ఎల్లప్పుడూ నమ్ముతాము మరియు యారీ జామ్ కు ప్రతిస్పందన దానికి నిదర్శనం. మేము ఐపి ప్రారంభ దశల నుండి హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ యొక్క సోడాతో కలిసి పనిచేశాము మరియు ఇది పెరగడాన్ని చూడటానికి మరియు వినియోగదారుల సంతృప్తితో పెరగడాన్ని చూసి, ట్యూనింగ్ చేయడం మరియు మ్యూజిక్ ను సెలెబ్రేట్ జరుపుకోవడం దీని స్థాయిని సూచిస్తుంది. యారీ జామ్ ను భారతదేశం అంతటా నగరాలకు తీసుకువెళ్తే అద్భుతమైన ఆర్టిస్ట్ లతో మరియు ప్రామాణిక, బాగా ఎనర్జీ నింపే లైవ్ మూమెంట్స్ కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడంతో, మేము మరొక ఎడిషన్ కు జీవం పోయడానికి ఉత్సాహంగా ఉన్నాము. అన్నారు.

# హార్డింజ్ మెషిన్ టూల్స్ ఇండియా ఎల్ ఎల్పి పేరుమార్పు

FORKARDT HARDINGE

హైదరాబాద్ 5: గతంలో హార్డింజ్ మెషిన్ టూల్స్ ఇండియా ఎల్ ఎల్ పిగా ప్రసిద్ధి చెందిన ఫోర్కార్డ్ హార్డింజ్ వర్క్ హోల్డింగ్ ఇండియా ఎల్ఎల్పి, అధికారికంగా తన పేరును ఫోర్కార్డ్ హార్డింజ్ వర్క్ హోల్డింగ్ ఇండియా ఎల్ ఎల్ పి గా మార్చుకున్నట్లు వెల్లడించింది. ఈ మార్పు తక్షణమే అమలులోకి వస్తుంది. హైదరాబాద్‌లోని కూకట్పల్లిలో తమ జాతీయ కార్యాలయాలను సంస్థ కలిగి ఉంది.ఆగస్టు నుంచి, భారతీయ సంస్థ కొత్త పేరుతో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. "ఈ కొత్త బ్రాండ్ ఇప్పటికే ఉన్న, కొత్త కస్టమర్లకు ఫోర్కార్డ్ హార్డింజ్ అందించే ఉత్పత్తులను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది" అని ఎర్విన్ పేర్కొన్నారు. ఫోర్కార్డ్ హార్డింజ్ వర్క్ హోల్డింగ్ ఇండియా ఎల్ ఎల్ పి జనరల్ మేనేజర్ వీరరాజా శ్రీనివాస్ మాట్లాడుతూ తాము 1995లో హైదరాబాద్ లో వర్క్‌హోల్డింగ్ కార్యకలాపాలను ప్రారంభించాము, ఫోర్కార్డ్ %ద% హార్డింజ్ బ్రాండ్ ప్రపంచ విలీనం, యుఎస్, యూరప్‌ని మా గ్రూప్ కంపెనీల నుండి అసాధారణ మద్దతుతో, మా కస్టమర్లకు అదనపు విలువను అందించడం పట్ల నమ్మకంగా ఉన్నాము.." అని అన్నారు.

# వినోదంగా మారుతున్న వార్తలు




హైదరాబాద్ : నిజమైన వార్తలు ఇప్పుడు వినోదంగా మారుతున్నాయి" ఒక కొత్త వెబ్‌సైట్ టైమ్ కృష్ణ ఇప్పుడు మెల్లిగా వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానళ్లలో చక్కర్లు కొడుతోంది. ఇది వార్తల కాకుండా, సినిమాలా అనిపిస్తుంది. ఒకప్పుడు ఒటీటీ లా కనిపిస్తుంది, మరోవైపు పేపర్‌లో ఫ్రోజ్ చేసే సామాజిక మాధ్యమాల అనుభూతి ఇస్తుంది. ఇది సాధారణ వార్తా సైట్ కాదు. ఇది ప్రపంచంలో తొలి పూర్తిగా యంత్రం చేస్తున్న కృత్రిమ మేధస్సు) పనిచేసే తెలుగు వెబ్ అప్లికేషన్. ఇది నిజమైన సంఘటనలను భావోద్వేగాలతో నిండి ఉన్న చిట్టచివ్వా కథలుగా %–% అంటే 'సత్య రీల్స్'గా %–% మార్చేస్తోంది. టైమ్ కృష్ణ మారే కథలు విన్నవాళ్లని కావు ఒక కొత్త అనుభవంవిస్తాయి. ఒక ట్రీల్ లో, ఓ పంచాయతీ కార్యదర్శి తానే ఆ ఘటనా పాత్రగా కనిపిస్తాడు ఎప్పుడో పక్కా అయిన రోడ్డు ప్రాజెక్ట్ ఎలా భూతం అయిపోయిందో తన కథనంతో చూపిస్తాడు. ఇంకొక ట్రీల్ లో, ఓ తెలంగాణ మహిళ తన దుఃఖాన్ని మాటల్లో కాదు, ముఖంలో కుల వివక్ష ఆమెను ఎలా ఉరుకునిచ్చిందో ఇన్ని 24 గంటల్లోపే తయారవుతాయి. ఈ వేదిక త్వరలోనే దేశమంతటా ప్రజలే స్వయంగా తమ కథలను పది భారతీయ భాషల్లో రూపొందించుకునే అవకాశం కల్పించబోతోంది.

## సనోఫీ కన్స్యూమర్ హెల్త్‌కేర్‌కు 28% ఆదాయ వృద్ధి

sanofi

ముంబైలోని సనోఫీ కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఇండియా లిమిటెడ్ 2025 రెండవ త్రైమాసికానికి 28% ఆదాయ వృద్ధిని ప్రకటించింది. కంపెనీ ఆదాయం ₹2,209 మిలియన్లకు చేరగా, నికర లాభం ₹607 మిలియన్లతో 21% వృద్ధిని నమోదు చేసింది. ఎగుమతుల విస్తరణ, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలతో పాటు రిటైల్ ప్రవేశపెట్టిన రెండు ఉత్పత్తులు ఈ వృద్ధికి దోహదపడినట్లు కంపెనీ తెలిపింది. అలర్జీ విభాగంలో అల్లెగ్రా డి, అలాగే గత సంవత్సరం స్వస్థపడం రికార్డ్ చేసిన డెప్యూరా 60కె మరియు కొంబిప్లాం సన్నెస్ట్‌ను మళ్లీ మార్కెట్లోకి తీసుకురావడం ద్వారా కంపెనీ మార్కెట్‌ను బలోపేతం చేసింది. అవిల్, డెప్యూరా వంటి బ్రాండ్లు వినియోగదారుల నమ్మకాన్ని కొనసాగిస్తుండగా, సంస్థ స్వీయ సంరక్షణను సులభతరం చేయడమే లక్ష్యం ముందుకు సాగుతోంది.అవలీల మరియు దేప్యూరా వంటి ఇతర లెగసీ బ్రాండ్లు బలమైన వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూనే ఉన్నాయి మరియు వాటి సంబంధిత వర్గాలలో దీర్ఘకాలిక బెంట్కాన్ని కొనసాగిస్తున్నాయి.

# క్లౌడ్ నేటివ్‌లో భారత్ అగ్రస్థానం - సిఎన్‌సిఎఫ్ అభినందన



క్లౌడ్ నేటివ్ కంప్యూటింగ్ ఫౌండేషన్ (సిఎన్‌సిఎఫ్) భారతదేశంలో క్లౌడ్ నేటివ్ సామర్థ్యం పెరుగుదలను గుర్తిస్తూ ఒక ప్రకటన చేసింది. 2024లో ప్రారంభించిన క్యూబెర్నెట్స్ కార్యక్రమంలో భారత్ నుంచి ఇప్పటివరకు 180 మంది సర్టిఫికేషన్‌ను పూర్తి చేయగా, ఇది ప్రపంచంలోనే అత్యధిక సంఖ్య. అమెజాన్, జర్మనీ తదుపరి స్థానాల్లో ఉన్నాయి. భారత డెవలపర్ల నైపుణ్యాలను పెంచుకోవడంలో చూపుతున్న నిబద్ధతకు సిఎన్‌సిఎఫ్ సీఈఓ క్రిస్ అనిసిక్ ప్రశంసలు కురిపించారు. క్యూబెర్నెట్స్ ప్రోగ్రామ్‌తో పాటు, గోల్డెన్ క్యూబెర్నెట్స్ గుర్తింపు కూడా ఆకర్షణ పొందడం లో ఉంది. 14 సిఎన్‌సిఎఫ్ సర్టిఫికేషన్లను మరియు ఎల్ఎఫ్‌ఎస్ పూర్తిచేసిన వారికి ఈ గౌరవం లభిస్తుంది. ఇప్పటి వరకు గోల్డెన్ క్యూబెర్నెట్స్‌లో 30% మంది ఆసియాకు చెందారు, ఇందులో ఇద్దరు భారతీయులు ఉండటం గర్వకారణం. ఈ కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత కృషిని గుర్తించడంతో పాటు, సిఎన్‌సిఎఫ్ ధ్రువపత్రాలు భారత క్లౌడ్ నేటివ్ సామూహిక అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది.

# పేటీఎం మనీ-జియోబ్లాక్‌రాక్ భాగస్వామ్యం

Paytm Money

పేటీఎం మనీ, జియోబ్లాక్‌రాక్ అస్సెట్ నిర్వహణ సంస్థతో కలిసి ఐదు ఇండెక్స్ ఫండ్ నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)ను తీసుకొచ్చింది. ఆగస్టు 5 నుంచి 12, 2025 మధ్య ఈ నూతన ఫండ్లు అందుబాటులో ఉంటాయి. కేవలం ₹500 ప్రారంభ పెట్టుబడితో, పేటీఎం మనీ యాప్ ద్వారా వీటిలో నేరుగా పెట్టుబడి చేయవచ్చు. పేటీఎం మనీ డైరెక్ట్ మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫారం పని చేస్తూ, జీరో కమీషన్, ఖాతా ఓపెనింగ్ ఛార్జీలు లేవు. ఈ ఎన్ఎఫ్ఓ లలో నిఫ్టీ 50, నిఫ్టీ నెక్స్ట్ 50, మిడ్‌క్యాప్ 150, స్మాల్‌క్యాప్ 250, మరియు 8–13 సంవత్సరాల గవర్నమెంట్ సెక్యూరిటీల ఇండెక్స్ ఫండ్లు ఉన్నాయి. మార్కెట్‌ను ట్రాక్ చేసే ఈ ఫండ్లు తక్కువ ఖర్చుతో విస్తృత పెట్టుబడి అవకాశాన్ని కలిగిస్తాయి. బ్లాక్‌రాక్ ఆధునాతన డేటా ఆధారిత రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ 'అలాదిన్' సపోర్ట్‌తో, ఈ ఫండ్ల ఖచ్చితమైన నిర్వహణను పొందుతున్నాయి. దీని ద్వారా ప్రజలు పెట్టుబడిదారులు సైతం సులభంగా మరియు విశ్వసనీయంగా పెట్టుబడి చేయవచ్చు.

# మణిపాల్ సిగ్నా సర్వఃకు ప్రతిష్ఠాత్మక గౌరవం




మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ రూపొందించిన ప్రధాన ఉత్పత్తి 'సర్వః' కు 2025 సంవత్సరానికి 'ప్రోడక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. ఈ గౌరవం దేశవ్యాప్తంగా వినియోగదారుల ఓట్లపై ఆధారపడి, నీల్సన్ చేసిన స్వతంత్ర సర్వే ఆధారంగా ప్రకటించబడింది. వినూత్న లక్షణాలు, వినియోగదారుల ఆదరణ, దేశవ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉన్నతమైన పరిష్కారం నిలిపినందుకే ఈ గుర్తింపు దక్కింది. సర్వః అనే పదం 'అందరికీ' అనే అర్థాన్ని కలిగి ఉండగా, అదే ఉద్దేశంతో అన్ని స్థాయిల ప్రజలకు సరిపోయే విధంగా ఈ ఆరోగ్య బీమా ఉత్పత్తిని రూపొందించినట్లు సంస్థ పేర్కొంది. ఇందులో అనంత ప్రయోజనం, గుడ్ హెల్త్ రివార్డ్, మరియు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మూడు విభిన్న ప్లాన్‌లు – ఉత్తమ, పరమ్, ప్రథమ్ – లభిస్తాయి. భరించగలిగే సామర్థ్యం, అందుబాటు, అవిష్కరణ ను కలిపి ఒకే ఉత్పత్తిగా అందించడంలో ఇది ముందంజలో ఉంది. సర్వః ప్లాన్లు మొదటి ఏడాది నుంచే బీమా తీసుకునే వారికి, తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కోరేవారికి, మరియు ఆర్థిక ఆరోగ్య భద్రత అవసరమైన వారికి తగిన విధంగా రూపొందించబడ్డాయి.

# టైటన్ ఇన్‌టెక్ క్యూ1లో 42.6% లాభ వృద్ధి

titanintech

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే సాఫ్ట్‌వేర్ దిగ్గజం టైటన్ ఇన్‌టెక్ లిమిటెడ్ క్యూ1 ఆర్థిక సంవత్సరం26లో 42.6% శుద్ధ లాభ వృద్ధిని సాధించింది. కంపెనీ రూ.4.97 కోట్లు నికర అమ్మకాలు నమోదు చేస్తూ, ఇబిటిడిఎ 20.9% పెరిగి రూ.1.62 కోట్లు చేరింది. షేర్ క్యాపిటల్ రూ.55 కోట్ల నుండి రూ.100 కోట్లకు పెంచి, 1:10 షేర్ స్ప్లిట్‌ను ఆమోదించింది. వారెంట్ల మార్పిడి ద్వారా 8 లక్షల కొత్త ఈక్విటీ షేర్ల కేటాయింపును పూర్తి చేసింది. ముఖ్యంగా, 3డి డిస్ప్లే మరియు ఏఐ–ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.4.5 కోట్ల పరిశోధన మరియు అభివృద్ధి ఖర్చును మూలధనంగా చేర్పించింది. కంపెనీ ఆర్థిక సంవత్సరం26లో ఈ ప్రాజెక్టుల ఇంకా రూ.10–15 కోట్ల పెట్టుబడులను చేస్తూ సాంకేతిక ఆధునీకరణపై దృష్టి సారిస్తోంది.

## ముంబైలో ఆసియా అతి పెద్ద ఇడిఎమ్ ఉత్సవం



సన్‌బర్న్ ఫెస్టివల్, ఆసియా లో అతిపెద్ద ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ (ఇడిఎమ్) ఉత్సవం, 18 ఏళ్ల తర్వాత మొదటిసారి 2025 డిసెంబర్ 19, 20, 21 తేదీల్లో ముంబైకి మారుతోంది. గోవాకు చెందిన ఈ ఉత్సవం తన వారసత్వాన్ని కొనసాగిస్తూ, ముంబైలో విస్తృతమైన అర్థం, శక్తివంతమైన ఇన్నోవేషన్ మరియు అత్యున్నత సాంస్కృతిక అనుభవాన్ని అందించనున్నది. రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఆగస్టు 12న ప్రీ–సేల్ ప్రారంభమవుతుంది, సాధారణ టికెట్ల అమ్మకాలు ఆగస్టు 14న మొదలవుతాయి. ఈ ఉత్సవం డీజే మ్యాగ్ 2025 'టాప్ 100 ఫెస్టివల్స్'లో ఒక స్థానాన్ని దక్కించుకుంది. ముంబై తన జీవనశైలి, యువత సంస్కృతితో సన్‌బర్న్‌కి తగిన వేదికగా నిలుస్తోంది. గవర్నమెంట్ ఆఫ్ మహారాష్ట్ర సైతం ముంబైని భారతదేశం ఫెస్టివల్ క్యాపిటల్‌గా ఎదగడానికి సన్నాహాలు చేస్తోంది. సన్‌బర్న్ 2025 'అనెస్: వాస్తవికతకు అతీతంగా' అనే థీమ్‌తో సంగీతానుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. ఈ ఉత్సవం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆర్టిస్టులు, విశాలమైన వేదికలు, అధునిక ఉత్పత్తి సామర్థ్యాలను కలిగి ఉంటుంది.

## వీడియో గేమ్ అభివృద్ధిలో మహిళల కెరీర్ మార్గాలను నిర్మించడం



హైదరాబాద్‌లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో లక్ష్య డిజిటల్, నిర్మాణ సంస్థతో కలిసి సాంకేతిక శిక్షణాభివృద్ధికి కార్యక్రమం ప్రారంభించింది. ఈ కొత్త టెక్ ల్యాబ్ ద్వారా మహిళలు 3%ని% వీడియో గేమ్ ఆర్ట్‌లో హ్యాండ్స్‌ఆన్ శిక్షణ పొందేందుకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించి, కెరీర్ అవకాశాలను పెంచేందుకు లక్ష్య డిజిటల్ ప్రతిష్ఠాత్మకంగా పాక్ష కార్యక్రమాలు రూపొందించింది. ఈ కార్యక్రమంలో యువతులకు గేమ్ ఇండస్ట్రీకి తగిన ప్రావీణ్యాలు నేర్పించి, ఇప్పటికే తొలిసారి అభ్యాసకులు లక్ష్యలో ఇంటర్న్‌గా చేరారు. మహిళల ఉపాధి అవకాశాలను విస్తరించి, ఇండియన్ వీడియో గేమ్స్ రంగంలో సమానత్వాన్ని కలిగించడం లక్ష్యంగా ఈ ప్రయత్నం కొనసాగుతోంది.

## అమెజాన్-ఎఫ్ఐఈఓ కలిసి ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోర్ట్ అభివృద్ధి



భారత ఎంఎస్ఎంఈలు ఎలక్ట్రానిక్ వాణిజ్య ఎక్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించేందుకు అమెజాన్ ఇండియా, భారత ఎక్స్‌పోర్ట్ సంఘాల సమాఖ్య (ఫీయో) ఒక పరస్పర అర్థం గుర్తింపు పత్రం (అవగాహన ఒప్పందం) సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంఎస్ఎంఈలకు ఎక్స్‌పోర్ట్ అవకాశాలపై అవగాహన పెంచడం, సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం దేశవ్యాప్తంగా శిక్షణ శిబిరాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నాయి. అమెజాన్ మరియు ఫీయో కలిసి ఎలక్ట్రానిక్ వాణిజ్య ఎక్స్‌పోర్ట్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, ఎంఎస్ఎంఈలకు సరళమైన విధానాలు, మద్దతు అందించేందుకు విధాన, మౌలిక సదుపాయాల రూపకల్పనలను రూపొందిస్తారు. ఈ ఒప్పందం ద్వారా భారత ఎంఎస్ఎంఈలు అంతర్జాతీయ మార్కెట్లో తమ ఉత్పత్తులను విస్తరించి, 2030 నాటికి $80 బిలియన్ ఎకామర్స్ ఎక్స్‌పోర్ట్ లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడనుంది.

## పాఠశాల ప్రవేశంలో బూస్టర్ డోస్ వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది



హైదరాబాద్‌లోని వైద్య నిపుణులు పాఠశాల ప్రవేశ వయస్సైన 4 నుంచి 6 సంవత్సరాల మధ్య పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు (డిటిపి) మరియు పోలియో వ్యతిరేకంగా బూస్టర్ డోస్ అందించడం అత్యవసరం అని సూచిస్తున్నారు. శిశువు వయస్సులో తీసుకున్న టీకాలు కొంత వరకు రక్షణ కలిగిస్తాయి, కానీ పిల్లలు పాఠశాలకు చేరుకునే వయసుకి రోగనిరోధక శక్తి తక్కువైపోతుంది. అందుకే ఈ వయసులో బూస్టర్ డోస్ ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి బలోపేతం అయ్యి తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి పిల్లలను కాపాడటం సాధ్యమవుతుంది. పాఠశాలల్లో వ్యాధుల వ్యాప్తి కూడా తగ్గిపోతుంది. ఈ క్రమంలో, పాఠశాలల ఆరోగ్య పత్రాలు నవీకరించడం ద్వారా టీకా మోతాదులు సకాలంలో అందించడానికి సహాయం అవుతుంది. డాక్టర్ అంజిల్ దయాల్ పేర్కొన్నట్లుగా, ఇది పిల్లల ఆరోగ్యాన్ని భద్రపరచడానికి అత్యంత నమ్మదగిన మార్గం.

## షెఫ్లర్ ఇండియా: లోకల్ బేరింగ్‌ల్లో విస్తరణ



షెఫ్లర్ ఇండియా తన ఇండస్ట్రియల్ పోర్ట్‌ఫోలియోను విస్తరించి, గుజరాత్‌లోని సావ్లీ ఫ్యాక్టరీలో తయారు చేసిన భారీ పరిమాణంలో స్ఫెరికల్ రోలర్ బేరింగ్‌లు (ఎస్.ఆర్.బి.), కాస్ట్ స్టీల్ హౌసింగ్‌లు మరియు ఇతర ఉపకరణాలను ప్రవేశపెట్టింది. స్టీల్, సిమెంట్, మైనింగ్, పవర్, పల్ప్ %ద% పేపర్ రంగాలకు ఈ నూతన ఎస్.ఆర్.బి.లు అధిక లోడ్ సామర్థ్యం, తక్కువ ఘర్షణ, ఎక్కువ సేవా జీవితం కలిగిన వాటిగా రూపొందించబడ్డాయి. హౌసింగ్‌లు గట్టి నిర్మాణం, ఆధునాతన సీలింగ్, ల్యూబ్రికేషన్ (గ్రీవ్‌లు, డైనింగ్‌)లు మరియు టెంపరేచర్ సెన్సార్ మౌంటింగ్‌కు అవకాశం కలిగిన డిజైన్‌తో రూపొందించబడ్డాయి. కంపెనీ తన మేక్ ఇన్ ఇండియా దృక్పథానికి అనుగుణంగా ఈ అభివృద్ధిని సాధించి, ఖాతాదారులకు పూర్తి రేంజ్ మోషన్ సొల్యూషన్స్ ఒకే వేదికపై అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

## అసుస్ స్వాతంత్ర్య ఆఫర్లలో 53% వరకు తగ్గింపు




టెక్ దిగ్గజం అసుస్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వినియోగదారుల కోసం ఆకర్షణీయమైన ల్యాప్‌టాప్ ఆఫర్లు ప్రకటించింది. రిలయన్స్ డిజిటల్, క్రోమా, మరియు విజయ్ సేల్స్ వంటి ప్రముఖ రిటైల్ స్టోర్ల ద్వారా ఈ ఆఫర్లు ఆగస్టు 17 వరకు అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్లలో 18% నుంచి 53% వరకు తగ్గింపు లభించనుంది. వివోబుక్, జెన్‌బుక్,టియుఎఫ్,ఆర్ఓజి సిరీస్‌లపై ఈ డిస్కౌంట్లు వర్తించనున్నాయి. బ్యాంక్ డిస్కౌంట్లు (₹3,000 వరకు),ఎక్స్ఛేంజ్ ₹3,699 నుంచి, వారంటీ ఎక్స్‌టెన్షన్ మరియు గిఫ్ట్‌లను కేవలం ₹99కే పొందే అవకాశాలు కూడా ఉన్నాయి. వినియోగదారులు అత్యాధునిక డిజైన్ మరియు అధిక పనితీరుతో కూడిన ల్యాప్‌టాప్‌లను అఫోర్డబుల్ రేట్లలో పొందవచ్చు. వివరాలకు: asuspromo.in/home.

## మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ది బోల్డెస్ట్ బ్లాక్ ను విడుదల



గురుగ్రామ్: నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను నేడు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది దాని ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్‌యూవీ యొక్క అద్భుతమైన మరియు ప్రీమియం, బ్లాక్–థీమ్ వేరియంట్. రూ. 8.30 లక్షల (ఎక్స్–షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధర కలిగిన కురో స్పెషల్ ఎడిషన్ బోల్డ్ బ్లాక్ ఫినిషెస్ తో అత్యంత ఆకర్షణీయమైన శైలి , సువేవ్ ఇంటీరియర్ బ్లాక్ థీమ్ మరియు ఆధునిక–ఇన్స్పైర్డ్ డిజైన్ సూచనలను కలిగి ఉంటుంది. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ను సరసమైన రీతిలో కేవలం రూ. 11,000 చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చు కూడా అందుబాటులో ఉంది. కస్టమర్లు తమ వాహనాన్ని అధీకృత నిస్సాన్ మోటార్ ఇండియా డీలర్‌షిప్ ద్వారా లేదా అధికారిక నిస్సాన్ మోటార్ ఇండియా వెబ్‌సైట్ ను సందర్శించడం ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు. నిస్సాన్ మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ "కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ఆకర్షణీయమైన డిజైన్ , మెరుగైన పనితనం కలిగి ఉంది, విలక్షణమైన, ప్రీమియం ఫీచర్ల ను కోరుకుంటున్న వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా అలోచనాత్మకంగా రూపొందించబడింది. నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ యొక్క మునుపటి ఎడిషన్ దాని అద్భుతమైన ఆల్–బ్లాక్ సౌందర్య మరియు ప్రత్యేకమైన గుర్తింపు కోసం కస్టమర్ల నుండి అద్భుతమైన స్పందనను పొందింది"అని అన్నారు.

## కల్యాణ్ జ్యువెలర్స్‌కి 49% పిఎటి వృద్ధి

KALYAN JEWELLERS

కల్యాణ్ జ్యువెలర్స్ ఇండియా లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం క్యూ1లో రూ.7,268 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని నమోదుచేసింది, గత సంవత్సరం ఇదే కాలంలో రూ.5,528 కోట్లతో పోల్చితే ఇది 31% వృద్ధి. నికర లాభం (పిఎటి) 49% పెరిగి రూ.264 కోట్లకు చేరింది. ఇండియా స్థాయి ఆదాయం రూ.6,142 కోట్లు (31% వృద్ధి), పిఎటి రూ.256 కోట్లు (55% వృద్ధి). అంతర్జాతీయ విభాగాలు రూ.1,070 కోట్ల ఆదాయం (32% వృద్ధి) నమోదు చేశాయి.



# త్వరలో భారత్ పర్యటనకు పుతిన్

● ట్రంప్ ఒత్తిడి మధ్య మోడీ-పుతిన్ కొత్త వ్యూహం..! ● ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు భారత్‌ను సందర్శించే అవకాశం

న్యూఢిల్లీ : అమెరికాతో ఉద్రిక్తత మధ్య రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశానికి వస్తున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివర్లో భారత్ను సందర్శిస్తారని, ప్రస్తుతం తేదీలు ఖరారు అవుతున్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గురువారం మాస్కో పర్యటన సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనపై భారత్ ఎంతో ఉత్సాహం, ఆనందంగా ఉందని అజిత్ పేర్కొన్నారు. గత భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశాలను ద్వైపాక్షిక సంబంధాలలో మార్పు క్షణాలుగా ఆయన అభివర్ణించారు. రాబోయే సమావేశం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆగస్టు చివరిలో అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శిస్తారని అజిత్ దోవల్ చెప్పినట్లు రష్యన్ వార్తా సంస్థ ఇంటర్ఫ్యాక్స్ గతంలో ఉటంకించింది. అయితే.. తరువాత వార్తలను సవరించి, అధ్యక్షుడు పుతిన్ 2025 చివరిలో భారత్ను సందర్శిస్తారని ఏజెన్సీ తెలిపింది. కాగా.. ట్రంప్ ఒత్తిడి మధ్య మోడీ-పుతిన్ కొత్త వ్యూహం ఏంటనే ప్రశ్న ఉత్పన్నమైంది.. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఈ అంశంపై భారీ ఉత్కంఠ నెలకొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో భారత్పై 25 సుంకం విధించారు. ఎంత మందిని చంపుతుందో భారత్ పట్టించుకోవడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని, మేము భారత్పై సుంకాన్ని పెంచబోతున్నాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. బుధవారం భారత్పై అదనంగా 25% సుంకాన్ని ప్రకటించారు. దీంతోమొత్తం సుంకం 50% కి చేరుకుంది.

# దేశ పురోగతికి పునాది రైతులే

● డాక్టర్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని ● ఆహార ఉత్పత్తిలో వైవిధ్యానికి ఆద్యుడై స్వావలంబన ఉద్యమానికి మహనీయుడి నాయకత్వం ● రైతుల ప్రయోజనాలపై మా ప్రభుత్వం ఎప్పుడూ రాజీపడదు ● బలం మన ప్రభుత్వం గుర్తించింది: ప్రధానమంత్రి ● అందరికీ పోషక భద్రతను నిర్ధారించడం వ్యవసాయ శాస్త్రవేత్తలకు తదుపరి సరిహద్దు





న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని ఐసిఎఆర్ పుసాలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్కు నివాళులు అర్పిస్తూ, ప్రధానమంత్రి ఆయనను ఒక దార్శనికుడిగా అభివర్ణించారు, ఆయన రచనలు ఏ ఒక్క యుగాన్ని దాటినా. ప్రొఫెసర్ స్వామినాథన్ సైన్సును ప్రజా సేవ మాధ్యమంగా మార్చిన గొప్ప శాస్త్రవేత్త అని ఆయన అన్నారు. ప్రొఫెసర్ స్వామినాథన్ దేశానికి ఆహార భద్రతను నిర్ధారించడానికి తన జీవితాన్ని అంకితం చేశారని మోదీ హైలైట్ చేశారు. రాబోయే శతాబ్దాలుగా భారతదేశ విధానాలు మరియు ప్రాధాన్యతలను మార్గనిర్దేశం చేసే స్పృహను ప్రొఫెసర్ స్వామినాథన్ మేల్కొలిపిందని పేర్కొన్నారు. స్వామినాథన్ జయంతి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రధానమంత్రి గుర్తించి, గత పదేళ్లలో దేశవ్యాప్తంగా చేనేత రంగం కొత్త గుర్తింపు, బలాన్ని పొందిందని ఆయన నొక్కి చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అందరికీ, ముఖ్యంగా చేనేత రంగంతో సంబంధం ఉన్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్తో అనేక సంవత్సరాలుగా తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ, గుజరాత్లో వ్యవసాయం కరువులు, తుఫానుల కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్న మునుపటి పరిస్థితులను శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సాయిల్ హెల్త్ కార్డ్ చొరవపై పనులు ప్రారంభమయ్యాయని, ప్రొఫెసర్ స్వామినాథన్ ఈ చొరవపై గొప్ప ఆసక్తిని చూపించారని, దాని విజయానికి గణనీయంగా దోహదపడిన విశాల హృదయ సూచనలను అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం తమిళనాడులోని ప్రొఫెసర్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సెంటర్ను సందర్శించినట్లు శ్రీ మోదీ ప్రస్తావించారు. 2017లో ప్రొఫెసర్ స్వామినాథన్ రాసిన 'ది క్వెస్ట్ ఫర్ ఎ వరల్డ్ విత్‌ఔట్ హంగర్' పుస్తకాన్ని విడుదల చేసే అవకాశం తనకు లభించిందని ఆయన పేర్కొన్నారు. 2018లో వారణాసిలో అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ ప్రాంతీయ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ స్వామినాథన్ మార్గదర్శకత్వం అమూల్యమైనదని ఆయన అన్నారు. ప్రొఫెసర్ స్వామినాథన్తో జరిగిన ప్రతి సంభాషణ ఒక అభ్యాస అనుభవం అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "సైన్స్ కేవలం ఆవిష్కరణ గురించి కాదు, డెలివరీ గురించి" అని ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకసారి చెప్పారని ఆయన గుర్తు చేసుకున్నారు మరియు దీనిని తన పని ద్వారా నిరూపించారని ఆయన ధృవీకరించారు. ప్రొఫెసర్ స్వామినాథన్ పరిశోధనలు చేయడమే కాకుండా వ్యవసాయ పద్ధతులను మార్చడానికి రైతులను ప్రేరేపించారని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. నేటికీ, ప్రొఫెసర్ స్వామినాథన్ విధానం మరియు ఆలోచనలు భారతదేశ వ్యవసాయ రంగం అంతటా కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయనను భారత మాత నిజమైన రత్నంగా అభివర్ణిస్తూ, ప్రొఫెసర్ స్వామినాథన్కు తన ప్రభుత్వ హయాంలో భారతరత్న అవార్డు లభించడం తనకు దక్కిన గౌరవమని శ్రీ మోదీ పేర్కొన్నారు. "డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ భారతదేశాన్ని ఆహార ఉత్పత్తిలో స్వావలంబన చేసే ప్రచారానికి నాయకత్వం వహించారు" అని ఆయన అన్నారు, ప్రొఫెసర్ స్వామినాథన్ గుర్తింపు హరిత విప్లవం దాటి విస్తరించిందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. పెరుగుతున్న రసాయన వినియోగం మరియు ఏకసంస్కృతి వ్యవసాయం యొక్క నష్టాల గురించి రైతులలో ప్రొఫెసర్ స్వామినాథన్ నిరంతరం అవగాహన పెంచుతున్నారని ఆయన హైలైట్ చేశారు. ప్రొఫెసర్ స్వామినాథన్ ధాన్యం ఉత్పత్తిని పెంచడానికి కృషి చేస్తున్నప్పుడు, పర్యావరణం మరియు భూమి తల్లి పట్ల కూడా అంతే శ్రద్ధ వహించారని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. లక్ష్యాలను సమతుల్యం చేయడానికి మరియు కొత్తగా వస్తున్న సవాళ్లను పరిష్కరించడానికి, ప్రొఫెసర్ స్వామినాథన్ సతత హరిత విప్లవం అనే భావనను ప్రవేశపెట్టారని ప్రధానమంత్రి అన్నారు. గ్రామీణ సమాజాలను మరియు రైతులను శక్తివంతం చేయడానికి ప్రొఫెసర్ స్వామినాథన్ బయో-విలేజెస్ ఆలోచనను ప్రతిపాదించారని ఆయన అన్నారు. కమ్యూనిటీ సీడ్ బ్యాంకులు మరియు అవకాశ పంటలు వంటి వినూత్న ఆలోచనలను ప్రొఫెసర్ స్వామినాథన్ ప్రోత్సహించారని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "వాతావరణ మార్పు మరియు పోషక సవాళ్లకు పరిష్కారాలు మరచిపోయిన పంటలలోనే ఉన్నాయని డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ విశ్వసించారు" అని ప్రధానమంత్రి అన్నారు, వ్యవసాయంలో కరువును తట్టుకోవడం మరియు ఉప్పును తట్టుకోవడంపై ప్రొఫెసర్ స్వామినాథన్ దృష్టిని ఎత్తిచూపారు. ప్రొఫెసర్ స్వామినాథన్ చిరుధాన్యాలు లేదా శ్రీ అన్నాను ఎక్కువగా విస్మరించిన సమయంలో వాటిపై పనిచేశారని ఆయన పేర్కొన్నారు. సంవత్సరాల క్రితం, ప్రొఫెసర్ స్వామినాథన్ మడ అడవుల జన్యు లక్షణాలను వరిలోకి బదిలీ చేయాలని సూచించారని, ఇది పంటలను మరింత వాతావరణ-స్థితిస్థాపకంగా మార్చడానికి సహాయపడుతుందని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. నేడు, వాతావరణ అనుకూలత ప్రపంచ ప్రాధాన్యతగా మారుతున్నందున, ప్రొఫెసర్ స్వామినాథన్ ఆలోచన నిజంగా ఎంత దూరదృష్టితో ఉందో స్పష్టంగా తెలుస్తుంది. జీవవైవిధ్యం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ప్రభుత్వాలు దానిని పరిరక్షించడానికి వివిధ చర్యలు తీసుకుంటున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ బయోహ్యాపీనెస్ ఆలోచనను ప్రవేశపెట్టడం ద్వారా ఒక అడుగు ముందుకు వేసి ఈ రోజు సమావేశం ఒక వేడుక అని ఆయన వ్యాఖ్యానించారు.

# 'విదేశాంగ విధానంలో విఫలం

● భారత దౌత్యం విఫలం కావడం వల్లే 50శాతం సుంకాలు ● పరిస్థితి ఎలా ఎదుర్కోవాలో ఈ ప్రభుత్వానికి తెలియదు. ● కీలక రంగాలైన వ్యవసాయం, ఎంఎస్ఎంఈ లకు బడ్జెట్లో ప్రాధాన్యతలేదు ● ప్రధాని మోడీపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఫైర్



న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. దీనిని భారత విదేశాంగ విధాన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. భారత దౌత్యం విఫలం కావడం వల్లే 50శాతం సుంకాలు విధించాయని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."70ఏళ్ల కాంగ్రెస్ పాలనలో విదేశాంగ విధానం వైఫల్యమైందని మీరు ఆరోపించలేరు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారు. ఇప్పుడు ట్రంప్ మనల్ని బెదిరిస్తున్నారు, బలవంతం చేస్తున్నారు. కానీ మీరు మాత్రం మౌనంగా ఉన్నారు. 2024లో సుమారు రూ.7.51 లక్షల కోట్ల భారత ఉత్పత్తులు అమెరికాకు ఎగమతయ్యాయి. దీనిపై 50శాతం సుంకాలు విధిస్తే దాదాపు రూ.3.75లక్షల కోట్ల ఆర్థిక భారం పడుతుంది. మన దేశానికి చెందిన చిన్నస్థాయి పరిశ్రమలు, వ్యవసాయం, డెయిరీ, ఎలక్ట్రానిక్ గూడ్స్, నగలు, రత్నాలు, మందులు, బయోలాజికల్స్, కాటన్ బట్టలు, పెట్రోలియం రంగాలు దెబ్బతింటాయి. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో ఈ ప్రభుత్వానికి తెలియదు." లఅని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అన్నారు. ఎన్నో నెలలుగా సుంకాలు విధిస్తానని ట్రంప్ చెబుతున్నా అందుకు తగ్గట్లుగా కేంద్ర బడ్జెట్లో కీలక రంగాలైన వ్యవసాయం, ఎంఎస్ఎంఈ ల కోసం ప్రధాని మోదీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. "2024 నవంబర్ 30న బ్రిక్స్ దేశాలపైన 100 సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలపై కీలక వ్యాఖ్యలు చేసిన సమయంలో ప్రధాని మోదీ సైతం అక్కడే ఉన్నారు. ప్రతీకార సుంకాలు వేయాలని ట్రంప్ చాలా రోజులుగా ప్లాన్ చేస్తున్నారు. ఈ విషయం మనకు ఎప్పుడో తెలుసు. కానీ, వీటిని ఎదుర్కొనేలా కేంద్ర బడ్జెట్లోని కీలక రంగాలైన వ్యవసాయం, మీవీజుల సహా వివిధ రంగాల కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదు." అని ఖర్గే విమర్శించారు.

పాకిస్థాన్తో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసినా ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే ఆరోపించారు. అగ్రరాజ్యం ఎన్నోసార్లు హెచ్చరికలు చేసినా అనేక దశాబ్దాల పాటు అమెరికా-భారత్ మధ్య ఆత్మగౌరవంతో కూడిన ద్వైపాక్షిక ఒప్పందాలు జరిగాయని గుర్తు చేశారు. నౌకాదళ బెదిరింపుల నుంచి అణు పరీక్షల సమయంలో విధించిన ఆంక్షల వరకు అనేక బెదిరింపులను ఎదుర్కొన్నా అమెరికాతో మెరుగైన సంబంధాలను కొనసాగించామని తెలిపారు.

**25శాతం నుంచి 50శాతానికి సుంకాల పెంపు :** రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించారు. భారత్ దిగుమతులపై ఇప్పటికే 25 శాతం సుంకాలను విధించిన ట్రంప్, దానిని 50 శాతానికి పెంచారు. అదనంగా జరిమానా, సుంకంగా దీనిని పేర్కొంటూ బుధవారం కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. గతంలో ప్రకటించిన 25 శాతం సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వస్తాయి. కొత్తగా విధించిన అదనపు 25 శాతం సుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు.

# సర్ ముసాయిదాపై అభ్యంతరాలు లేవు

● ఏ రాజకీయ పార్టీ కూడా తమ అభ్యంతరం చెప్పలేదు ● మొత్తంగా 5,015 అభ్యంతరాలను స్వీకరించాం ● 27,517 పైగా కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించాం ● అనర్హులను ఓటరు లిస్టులో చేర్చే ప్రశ్న లేదు ● ఎన్నికల సంఘం కీలక ప్రకటన




న్యూఢిల్లీ : బిహార్లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ పై భారత ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఆగస్టు 1వ తేదీన విడుదల చేసిన ఓటర్ల జాబితా ముసాయిదాకు ఏ రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలు తెలపలేదని గురువారం పేర్కొంది. ఓటుకు అర్హత ఉన్నవారిని వదలిపెట్టబోమని, అనర్హులను ఓటరు లిస్టులో చేర్చబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు సర్ పై రోజువారీ బులెటిన్లో ఈసీ తెలిపింది. ఇప్పటివరకు ఓటరు ముసాయిదా జాబితాకు సంబంధించి 5,015 అభ్యంతరాలను స్వీకరించామని ఎన్నికల సంఘం చెప్పింది. కొత్త ఓటర్ల నుంచి 27,517 పైగా దరఖాస్తులను స్వీకరించామని ఈసీ తెలిపింది. ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు చెప్పాలని కోరింది. నిబంధనల ప్రకారం, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల గడువు ముగిసిన తర్వాత సంబంధిత ఎలక్ట్రోలర్, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు వాటిని పరిష్కరించాలి. అదే సమయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బిహార్ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి దారితీసింది. ఎన్నికల సవరణలో పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ఎస్ఐఆర్పై గళమెత్తాయి. పార్లమెంట్ ఆవరణలో నిరసనలు కూడా తెలిపాయి. ఇదిలా ఉండగా, బిహార్ ఓటరు జాబితాలో 65 లక్షల ఓటర్ల పేర్లు చేర్చలేదని తేలింది. దీంతో వారి వివరాలను బహిర్గతం చేయాలని ఎన్జీవో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఆగస్టు 9లోగా వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని కోరింది. ఎన్జీవో తరఫున కోర్టులో హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తన వాదనలు వినిపించారు. ఎవరు చనిపోయారు, ఎవరు వలసవెళ్లారనే దానిపై స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. తొలగించిన ఓటర్ల వివరాలను, ఎన్జీవో కాపీని ఇవ్వాలని ఎన్నికల తరఫున న్యాయవాదిని ధర్మాసనం పేర్కొంది. కొన్ని రాజకీయ పార్టీలకు తొలగించిన ఓటర్ల జాబితాను ఇచ్చామని, అయితే ఆ ఓటరు చనిపోయాడా లేదా వలస వెళ్లాడా అనే దానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదని ప్రశాంత్ భూషణ్ తెలిపారు. అయితే ఓటర్లు తమ ఈపిఐసి నంబర్లను ఉపయోగించి అధికారిక లింక్ ద్వారా తమ పేర్లను తెలుసుకునే అవ కాశాన్ని కమిషన్ కల్పించింది. ఆ పోర్టల్ ద్వారా పేర్లను చేర్చడం లేదా తొలగించడం, అభ్యంతరాలు ఉంటే తెలియజేయడం వంటివి చేయవచ్చు. 2025 సెప్టెంబర్ 1వ తేదీ నాటికి ఓటర్లందరూ తమ బూత్ లెవల్ అధికారులకు కొత్త ఫొటోలను సమర్పించాలని ఈసీ కోరింది.

# కాంగ్రెస్ గెలిస్తే నేను దేనికైనా రెడీ

● తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం రాశారు ● ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు ● రాహుల్ గాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయినా మరలా గెలిస్తే.. తాను దేనికైనా సిద్ధం అని ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ గెలిస్తే.. రాహుల్ ఏం చెప్పినా చేయడానికి తాను సిద్ధం అని చెప్పారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో తిరిగి వచ్చే అవకాశం లేదని, అడ్డంగా ఓడిపోవడం ఖాయం అని అన్నారు. సూర్యుడిపై ఉమ్మినట్లు.. ప్రధాని నరేంద్ర మోడీ గారిని కాంగ్రెస్ విమర్శిస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం రాశారు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పోరుబాట ధర్నాపై కిషన్ రెడ్డి స్పందించారు. 'తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో రాకముందు నుంచే అబద్ధాలు చెప్పింది. అమలు కానీ హామీలిచ్చింది. ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీల పేరుతో ఆశ చూపించి ప్రజలను మోసం చేసింది. చేతకాని తనంతో చేతులు ఎత్తేసి.. ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేని పరిస్థితిలో ఉన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. తమ నిస్సహాయతను బీజేపీ, కేంద్రం, మోడీపై నెడుతున్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలకు రేవంత్ రెడ్డి మాత్రమే కాదు.. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు కూడా పూర్తి బాధ్యత వహించాలి. ఎన్నో డిక్లరేషన్ల పేరుతో ఆయా వర్గాలను మోసం చేశారు. అధికారంలోకి వచ్చాక, ఏ డిక్లరేషన్ను డెడికేషన్తో అమలు చెయ్యడం లేదు. బీసీలకు లక్ష కోట్లు ఇస్తాం అన్నారు.. ఎందుకు ఇవ్వలేదు. ఢిల్లీ బాట పట్టి స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ ప్రదక్షణ తప్ప.. తెలంగాణకు రేవంత్ చేసిందేమీ లేదు' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. 'బీసీలకు ఇచ్చిన హామీల్లో ఏ హామీ కూడా అమలు చెయ్యడం లేదు. అద్దాల మేడలో కూర్చుని.. ఇతరుల మీద రాళ్ళు రువ్వే ప్రయత్నం చేస్తున్నారు. బీసీలకు సామాజిక సాధికారత కల్పించే ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు. నిన్నటి ధర్నాలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను పొగడటం, మోదీని విమర్శించడానికే సరిపోయింది. రేవంత్ రెడ్డి ఎడాపెడా మాట్లాడేందుకు రేవంత్ ధర్నా. ధర్నాకు కాంగ్రెస్ పెద్దలు ఎందుకు రాలేదు. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, నిపుణులతో మాట్లాడి బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలి. రేవంత్ రెడ్డి పాలనలో వైఫల్యం, రాజకీయంలో వైఫల్యం, హామీలు అమలు చెయ్యడంలో వైఫల్యం.. అవినీతిలో మాత్రం సక్సెస్ అయ్యారు. గత ప్రభుత్వ కేసీఆర్తో అవినీతిలో పోటీ పడుతున్నారు. అవినీతి, అప్పుల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. మజ్లిస్ పార్టీ కనుసైగలో ముస్లింలకు కేసీఆర్ రిజర్వేషన్లు ఇచ్చాడు. ఇపుడు రేవంత్, కాంగ్రెస్ కూడా 34 నుంచి 32కు కుదించే ప్రయత్నం చేస్తున్నారు. బీసీ జనాభా ప్రాతిపదికన 42 శాతం ఇవ్వడం లేదు. కులగణనలో తప్పులు చేశారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

# ప్రధాని మోడీ "పరీక్షపే చర్చ"కు గిన్నిస్ రికార్డు

సర్టిఫికెట్‌ను అందజేసిన కేంద్రమంత్రులు!



న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'పరీక్ష పే చర్చ'ను 2018 నుండి విద్యా మంత్రిత్వ శాఖ 'మైగవ్' సహకారంతో నిర్వహిస్తోంది. ఇటీవల 2025లో జరిగిన ఈ ఎడిషన్కు "ఒక నెలలో సిటిజన్ ఎంగేజ్మెంట్ ప్లాట్ఫామ్లో అత్యధిక మంది నమోదు చేసుకున్నారు. దీంతో ఇది కేవలం ఒకే నెలలో 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లతో పౌర నిశ్చితార్థ వేదికపై అత్యధిక రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లోకి ప్రవేశించింది. ఈ మేరకు గత ఆగస్ట్ 4వ తేదీని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్తో పాటు అశ్విని వైష్ణవ్, జితిన్ ప్రసాద గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ను అందజేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ను అందజేయడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2015లో ఆయన పెట్రోలియం, సహజ వాయువు మంత్రిగా ఉన్నప్పుడు, 12.57 కోట్ల కుటుంబాలకు నగదు బదిలీని అందించడానికి "పహల్" (ఎల్పిజికి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ) పథకం ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా గుర్తింపు పొందింది. దీంతో అప్పుడు ఆయన రికార్డును క్రియేట్ చేశారు. తర్వాత మోదీ నేతృత్వంలో "పరీక్ష పే చర్చ" ఒక నెలలోనే అత్యధిక రిజిస్ట్రేషన్లను పొందిన పౌర నిశ్చితార్థ వేదికగా గిన్నిస్ బుక్లో స్థానం సంపాదించింది. పరీక్షకు ముందు ప్రధాని మోదీ విద్యార్థులతో సంభాషించే ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అపారమైన ఉత్సాహాన్ని నింపింది. దీంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చాలా మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయ్యారు. దీంతో మరోసారి ఆయన గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ అందుకున్నారు. అయితే ఇప్పటివరకు, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో చోటుదక్కించుకున్నాయి. అందులో రెండు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో అమలు చేయబడ్డాయి. వీటితో పాటు, అంతర్జాతీయ యోగా దినోత్సవం (2015), ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కూడా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు దక్కించుకున్నాయి.

# అగ్రరాజ్యానికి ప్రతీకార సుంకాలతోనే బదులు

● అమెరికా పైనా 50 శాతం సుంకం విధించాలి ● ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న ట్రంప్‌కు ఇదే తగిన జవాబు ● కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ సూచన



న్యూఢిల్లీః కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అమెరికా తీసుకుంటున్న ఆర్థిక చర్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేస్తున్నదనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించడం అన్యాయమని ఆయన విమర్శించారు. నిజానికి, చైనా భారతదేశం కంటే ఎక్కువగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటుందని.. కానీ వాళ్లకు మాత్రం ట్రంప్ మినహాయింపు ఇచ్చిందని థరూర్ విమర్శించారు. భారతదేశంపై చైనా కంటే అధిక సుంకాలు విధిస్తూ అమెరికా ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం అమెరికాలో భారతీయ ఉత్పత్తుల కొనుగోళ్లను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం కూడా అమెరికా దిగుమతులపై ప్రతీకార చర్యలు తీసుకోవాలని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. 'మన దేశం దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. అలాంటి సమయంలో అధిక దిగుమతి సుంకాలు విధిస్తే, మన ఉత్పత్తులను కొనేందుకు ఎవరూ ఆసక్తి చూపరు. ఎందుకు కొనుగోలు చేయాలని ఆలోచించడం ప్రారంభిస్తారు. ఇది కచ్చితంగా మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. చైనా రష్యా నుంచి భారత్ కన్నా ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తున్నప్పటికీ.. అమెరికా ఆ దేశానికి 90 రోజుల పాటు సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చిందని.. కానీ భారతదేశానికి మాత్రం కేవలం 21 రోజుల గడువు మాత్రమే ఇచ్చిందని మండిపడ్డారు. ఇది పూర్తిగా అసమంజసమని విమర్శించారు. కేంద్రం కూడా అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకం విధించడంపై ఆలోచించాలని ఎంపీ శశి థరూర్ సూచించారు. ఇతర దేశాల బెదిరింపులకు లోనవకుండా భారత్ తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించగా, తాజాగా మరో 25 శాతం పెంచి మొత్తం 50 శాతానికి తీసుకెళ్లింది. ఈ నిర్ణయాలు భారత వస్త్ర పరిశ్రమ, మత్స్య ఉత్పత్తులు, తోలు రంగాలపై తక్షణ ప్రభావం చూపించనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ స్పందిస్తూ, రైతుల ప్రయోజనాలను ఎప్పుడూ కాపాడుతామని.. ఏ స్థాయిలోనైనా తాము తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# క్రియేటివిటీతో రాజస్థాన్ టెక్నీషియన్ బిజిఎంఐ బగ్గీ'




బెంగళూరు -కమ్యూనిటీ, క్రియేటివిటీ (సృజనాత్మకత)తో పాటు అట్టడుగు స్థాయికి చెందిన వినూత్న ఆవిష్కరణల ప్రదర్శనలతో క్రాఫ్టన్ ఇండియా 'బియాండ్ బాటిల్గ్రౌండ్స్'ను ప్రారంభించింది. ఇది డిజిటల్ కథ చెప్పే సరికొత్త చొరవ. ఈ చొరవ అత్యంత ఉద్వేగభరితమైన బిజిఎంఐ అభిమానుల కలలతో భారతీయ గేమింగ్ యొక్క ఆత్మకు ప్రాణం పోస్తుంది. రాజస్థాన్లోని శ్రీ గంగానగర్ అనే ఎడారి పట్టణానికి చెందిన 28 ఏళ్ల రైల్వే టెక్నీషియన్ 'కరణ్ కార్వాల్' ఈ ప్రయత్నానికి నాయకత్వం వహిస్తుండటం విశేషం. తన అసాధారణ ప్రయాణం, తను ఎదుర్కొన్న అసమానతలకు వ్యతిరేకంగా, తన నిరాడంబరమైన ఇంటి పైకప్పుపై పూర్తిగా పనిచేసే ఐకానిక్ బిజిఎంఐ బగ్గీ ప్రతిరూపాన్ని నిర్మించాడు. ఈ ప్రయత్నంతో భాగంగా కరణ్ స్క్రాప్ మెటల్, సేకరించిన విడి భాగాలు, తన పాత మోటార్ సైకిల్ ఇంజిన్, వెల్డింగ్ సాధనాలతో పాటు ఒక ఫోన్ కెమెరాతో కొన్ని వారాల పాటు మండుతున్న ఎడారి ఎండలో శ్రమకోర్చి తనకు ఇష్టమైన ఇన్-గేమ్ వాహనానికి నిజమైన ప్రశస్తిని సృష్టించాడు. ఇంజనీరింగ్ లేదా డిజైనింగ్లో ఎలాంటి శిక్షణ లేకుండా, ఇండియన్ రైల్వేస్లో ఫుల్టైం జాబ్ చేస్తూనే కరణ్ గేమ్లో స్క్రీన్షాట్లు, 3డి మోడళ్ల నుండి బగ్గీని రివర్స్-ఇంజనీరింగ్ చేశాడు. ఇది కేవలం దృఢ సంకల్పం, గేమింగ్ పట్ల అమితమైన ఇష్టంతో పాటు అతని కుటుంబం నుండి అందిన ప్రోత్సాహం వల్ల సాధ్యమైంది. కరణ్ కార్వాల్ స్పందిస్తూ., "నేను నా జాబ్ పూర్తైన తర్వాత విశ్రాంతి తీసుకోవడానికి ఆడేవాడిని. ఈ అలవాటు భవిష్యత్లో ఇలాంటి వినూత్న నిర్మాణానికి నాంది పలుకుతుందని ఏనాడూ అనుకోలేదు. కానీ గేమ్ అండ్ గ్రైండ్ మధ్య ఎక్కడో ఒక ఆలోచన వచ్చింది. ఊహించని కలలు కూడా నిజమవుతాయనడానికి రుజువుగా నిలుస్తుంది. ఈ చిన్న-పట్టణ నిర్మాణాన్ని జాతీయ స్థాయిలో సరికొత్త కథగా మార్చినందుకు నా కుటుంబానికి, నా సన్నిహితులకు, బిజిఎంఐకి కృతజ్ఞుడను" అని తెలిపారు.

# ఈ-ఆధార్ యాప్ అభివృద్ధి

● అప్‌డేషన్ మరింత సులభతరం చేసేలా చర్యలు ● ఈ యాప్ సాయంతో పేరు, అడ్రస్ వంటి వివరాల ను ఇట్టే మా ర్చుకోవచ్చు ● యాప్ పై కేంద్రం కసరత్తు చేస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు




న్యూఢిల్లీ : డిజిటలీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఆధార్ సేవలను మొబైల్ ద్వారా అందించేందుకు ఓ కొత్త యాప్ అభివృద్ధిపై కేంద్రం దృష్టిపెట్టినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ-ఆధార్ పేరిట ఈ మొబైల్ అప్లికేషన్ను అందుబాటులోకి తేనున్నారు. దీని ద్వారా పౌరులు తమ పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ తదితర సాధారణ వివరాలను స్మార్ట్ ఫోన్ల ద్వారానే ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవచ్చు. అధార్ వివరాల అప్డేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ యాప్ను అభివృద్ధి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్కు పౌరులు వెళ్లాల్సిన అవసరం చాలా వరకూ తగ్గుతుందని యూఐడీఏఐ వర్గాలు చెబుతున్నాయి. స్మార్ట్ ఫోన్ సాయంతో యూజర్లు రోటీన్ వివరాలను సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు. యూజర్లకు అత్యంత అనుకూలంగా ఉండేలా యాప్ ఇంటర్ఫేస్ను డిజైన్ చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే భారీ క్యూలల్లో నిలబడటం, పేపర్వర్క్, వివరాల అప్డేషన్లో అనవసర జాప్యం వంటి చిక్కులన్నీ తొలగిపోతాయి. యాప్ అందుబాటులోకి వచ్చాక యూజర్లు కేవలం తమ బయోమెట్రిక్ వివరాల (ఐరిస్, ఫింగర్ ప్రింట్స్) అప్డేషన్ కోసమే ఆధార్ కేంద్రాలను సందర్శించాల్సి ఉంటుంది. ఇక అప్డేషన్ ప్రక్రియలో భాగంగా ఇతర ప్రభుత్వ డేటాబేస్ల నుంచి సంబంధిత డాక్యుమెంట్లను సేకరించగలిగేలా ఈ యాప్ను డిజైన్ చేస్తున్నారు. పాన్ డేటాబేస్, పాస్పోర్టు ఆఫీస్, డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రీ, పీడీఎస్ రేషన్ కార్డు సిస్టమ్, ఎమ్ఎన్ఆర్ఈజీపీ రికార్డ్లో యూజర్ సమర్పించిన వివరాలను సరిపోల్చాక అప్డేషన్ పూర్తయ్యేలా ఈ యాప్ను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. నివాస ధ్రువీకరణ కోసం విద్యుత్ బిల్లులను ఈ యాప్ ద్వారా ఆమోదిస్తారు. ఆధార్ ఆధారిత సేవలను మరింత సులభతరం చేసేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ యాప్ అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఆధార్ సేవలు మరింత సులభతరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.



# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సీఎం అదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితి ని సమీక్షిం చాలని అదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.

హైదరాబాద్ సిటీలో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



## హైదరాబాద్‌లో ఉరుముల వాన..
# రోడ్లపై జలమయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బుధవారం మధ్యాహ్నం నుంచి పలుచోట్ల వర్షం కురిసింది. ఉరుములు, మెరువులతో కూడిన ఈ వానతో నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**వర్షం కురిసిన ప్రాంతాలు:** మెహిదీపట్నం, టోలిచౌకి, గోల్కొండ, అత్తాపూర్, లంగర్హౌస్, రాజేంద్రనగర్ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మాసబ్ ట్యాంక్, లక్డీకాపూల్, నాంపల్లి

**ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి:** రోడ్లపై వర్షపునీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్లు ఏర్పడ్డాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో నివాసితులు అసౌకర్యాలకు లోనయ్యారు.

పలు చోట్ల డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యం మించి నీరు చేరడంతో మురుగు నీరు బయటకు వచ్చి మార్గాలను నాశనం చేసింది.

**వాతావరణ శాఖ హెచ్చరిక**: వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, హైదరాబాద్ సహా రాష్ట్రంలో మరో రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**జీహెచ్ఎంసీ సూచనలు:** వర్షం సమయంలో బయటకు రావొద్దని,లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా అతి అవసరంలో ప్రయాణిస్తే ముఖ్య మార్గాలను ఉపయోగించాలనీ సూచించింది.

**నిత్యజీవితంపై ప్రభావం:** వర్షం ప్రభావంతో స్కూల్స్ సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయింది. ఐటీ కంపెనీలు ఉన్న ప్రాంతాల్లో ఉద్యోగులు ఆలస్యంగా కార్యాలయాలకు చేరుకున్నారు.

మొత్తంగా, నగరాన్ని మరోసారి తడిపేసిన వర్షం.. మారుమూల ప్రాంతాల్లోని డ్రైనేజీ సమస్యలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. అధికారులు తక్షణమే స్పందించి నీటి పారుదల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

కేసీఆర్ ఫామ్హౌస్కి, చర్లపల్లి జైలుకి తేడా ఏముంది? సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్ట్ 7:** తెలంగాణ సీఎం రేవంతడ్డి మరోసారి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కేసీఆర్పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ వదలకుండా విరుచుకుపడుతూ, ఆయన ఫామ్హౌస్ జీవనశైలి చర్చనీయాంశమయ్యేలా చేశారు. ఆయన నివాసాన్ని చర్లపల్లి జైలుతో పోల్చుతూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**రేవంత్ రెడ్డి వ్యాఖ్యల ముఖ్యాంశాలు:** కేసీఆర్ ఫామ్హౌస్కి, చర్లపల్లి జైలుకి తేడా ఏముంది..ఫామ్హౌస్లో పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది, జైలులో ప్రహరీ ఉంటుంది. ఇద్దటిలోనూ సందర్శకులు వస్తుంటారు. కేసీఆర్ తానేం జైలుకెళ్లకపోయినా, ఫామ్హౌస్ జీవనశైలి చూస్తే ఆమేరే కనిపిస్తుంది అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ను నేనెందుకు జైలులో వేస్తా.. ఆయన తానే జైలులో ఉన్నట్టు జీవిస్తున్నారు. రాజకీయంగా ఓడించడమే అతనికి పెద్ద శిక్ష అని చెప్పారు. నేను విద్వేష రాజకీయాలు చేసే వ్యక్తిని కాదు. కాంగ్రెస్ పాలనలో ప్రతిపక్షాలపై కక్షసాధింపు ఉండదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా ఇతరుల ఇళ్ల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా నైతికంగా వ్యవహరిస్తామని చెప్పారు. కాంగ్రెస్ను ప్రజలు రెండోసారి గెలిపిస్తారు.తమ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బిహార్ ఎన్నికలపై ప్రకటన త్వరలో బిహార్ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక జరిగే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు.బీఆర్ఎస్ నేతలకు నైతికతపై మాట్లాడే అర్హత లేదు. గత 10 ఏళ్ల పాలనలో ప్రజలను మోసగించిన వారెవరో అందరికీ తెలుసని, బీఆర్ఎస్ నాయకులు నైతికతపై మాట్లాడటం శోభించదన్నారు.

రాజకీయంగా తీవ్రత పెరుగుతోంది. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో రేగిన మంట మరింత గుబురుగా మారనుంది. ముఖ్యంగా కేసీఆర్పై వ్యక్తిగత స్థాయిలో వచ్చిన విమర్శలు బీఆర్ఎస్ ప్రతిస్పందనకు దారి తీసే అవకాశం ఉంది. రాబోయే ఉపఎన్నికలు, బిహార్ ప్రచార నేపథ్యంగా రేవంత్ రెడ్డి మాటలు కాంగ్రెస్ వ్యూహాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఢిల్లీలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో
# రాఖీ ముందస్తు వేడుకలు

### ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రేమతో రాఖీ కట్టిన సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అధికారిక సమావేశాల నిమిత్తంగా ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోదరభావంతో రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, నాయకులకు స్వయంగా రాఖీ కట్టి, వారిని ఆశీర్వదించి, సోదర సోదరిమణుల మధ్య బంధాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం కోసం అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న సీతక్క, వ్యక్తిగతంగా సోదరులపై చూపుతున్న ప్రేమను ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. రాఖీ కేవలం ఓ పండుగ మాత్రమే కాదు. ఇది కుటుంబ బంధాలను, నమ్మకాన్ని, పరస్పర బాధ్యతను గుర్తు చేసే ప్రత్యేకమైన రోజు. అందుకే ముందుగానే నా ప్రాంత నాయకులకు రాఖీలు కట్టడం జరిగింది అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు సీతక్క ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ కేసులను తగ్గించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అడ్వాన్సడ్ టెక్నాలజీని ఉపయోగించి రాష్ట్రంలో వివిధ కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులను తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ కోర్టులలో కేసుల పెండింగ్ తగ్గించడంతో పాటు డిజిటల్ రికార్డుల నిర్వహణ, సిసిఎంఎస్ ద్వారా కోర్టు కేసుల పురోగతిని నిరంతరం మానిటరింగ్ చేయడం, సమాచార వ్యవస్థలో పారదర్శకతను పాటించడం, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకోవడంతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆస్కారముంటుందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టుతో పాటు బీహార్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలో అమల్లో ఉన్న మానిటరింగ్ వ్యవస్థను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంతడ్డి ఆదేశాల మేరకు వివిధ కోర్టుల్లో పెండింగ్ కేసులను తగ్గించడంతోపాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సుపరిపాలనలో పారదర్శకతను పెంపొందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రైజింగ్ తెలంగాణ–2047 లక్ష్య సాధనకు ఈ సాంకేతిక వ్యవస్థ ఉపకరిస్తుందని అన్నారు. ముఖ్యంగా న్యాయశాఖ, రెవెన్యూశాఖ, హోంశాఖ విభాగాల అధికారులు ఎన్ఐసితో సంప్రదించి ఆ మేరకు కార్యాచరణను వారంరోజుల్లోగా రూపొందించి నివేదికను సిద్ధంచేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్రాజ్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్కుమార్, జిఎడి కార్యదర్శి బి.ఎం.డి. ఎక్కా, సిసిఎల్ఎ కార్యదర్శి మకరంద, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాలడ్డి వ్యాఖ్యలపై సీరియస్

### తీవ్రంగా పరిగణిస్తున్న పీసీసీ క్రమశిక్షణ కమిటీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలడ్డి వ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఇవాళ రాజగోపాలడ్డితో ఫోన్లో మాట్లాడనున్నారు. తరచూ సీఎం రేవంత్పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. కాగా..ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు కోమటిరెడ్డి రాజగోపాలడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలనుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయను అని అన్నారు.

# బీసీ కమిషన్ సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం గురు వారం ఖైరతాబాద్లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాలా మాయా దేవి, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాల సేకరణపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. సమాచార సేకరణలో చాలా విభాగాలు సరైన సమాచారాన్ని కమిషన్కు సమర్పించకపోవడంపై కమిషన్ తన అసంతృప్తిని తెలియజేసింది. ఈ సందర్భంగా ఈ నెల 25వ తారీఖున రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. తదనుగుణంగా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయనుంది. కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల కొరకు నిర్వహిస్తున్న సీడ్ పథకం ధరఖాస్తుదారులకు డిఎన్టీలుగా సర్టిఫికేట్లు ఇవ్వడానికి సంబంధించిన విధి విధానాలపై కమిషన్ తన నివేదికను సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామ అభివృద్ధి కమిటీల (పణజ) పనితీరు మరియు బీసీ కులాలపై పణజల ఆగడాలపై ఒక ప్రత్యేక కమిటీ ద్వారా అధ్యయనం చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించాలని కమిషన్ నిర్ణయించింది. అంతేకాకుండా రాష్ట్రంలో నిర్వహించిన కులగణన వివరాలను కమిషన్ ఉపయోగనిమిత్తం అందజేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాల్సిందిగా నిర్ణయించినది. రాష్ట్రంలోని వివిధ వార్తాపత్రికలు మరియు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ కమిషన్ ఒక వివరణను ఇచ్చింది. రాష్ట్రంలో మతంతో సంబంధం లేకుండా సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తున్నదని కమిషన్ తెలిపింది. బిసి- ఈ గ్రూప్లో కూడా ముస్లింలలోని సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు

● అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు తప్ప చేసిందేమీ లేదు ● మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, కొత్తప్రభాకర్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతుల, విద్యార్థుల, నిరుద్యోగులను కష్టాల పాలు చేసిందని అలాగే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు తప్ప ఏమి చేయలేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 24 గంటల ఉచిత విద్యుత్ అందించాడని, హామీ ఇవ్వకున్న కళ్యాణలక్ష్మి అందించాడ గుర్తు చేశారు. 200 పెన్షన్ను రూ.1000 చేశాడని, సీలింగ్ ఎత్తేసి నాలుగు కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచాడని, చెరువులను పునరుద్ధరించాడని, పెండింగ్ ప్రాజెక్టను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి లక్షలాది ఎకరాలకు నీరు అందించాడన్నారు. అనేక చెక్డ్యాములు నిర్మించాడని అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. పంట కాలువలు తవ్వడానికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల పేరిట కాలయాపన, అక్రమ కేసులు, మీడియాలో లీకులతో కాలం వెల్లబుచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హల్దీ వాగుపై 8 చెక్డ్యామ్లు, మంజీరాపై 8 చెక్డ్యామ్లు కట్టినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ దండగా అని అంటున్నాడని..హల్దీ, మంజీరా పరివాహక ప్రాంత మండలాల రైతులను అడుగుతే కాళేశ్వరంతో ఎంత మేలు జరిగిందో చెప్తారని అన్నారు. గురువు గారికి గురుదక్షణ చెల్లించడానికి బనకచర్లకు గోదావరి నీళ్లను జారగొడుతున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఫ్లై ఓవర్లకు రేవంతడ్డి రిబ్బన్ కట్టింగులు చేస్తున్నాడే తప్ప, కొత్తగా చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు హైదరాబాద్లో 9 నెలల బిల్లులు రాక ధర్నా చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. ఊరికే కేసీఆర్ని తిట్టడం తప్ప నువ్వు ఏం పనిచేస్తున్నావని మీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలడ్డి తిట్టడం జరిగిందని ఇకనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.

# బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల హక్కుల సాధనలో కేంద్ర బీజేపీ చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీసీలకు న్యాయం జరగాలంటే దేశవ్యాప్తంగా కులగణన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. కానీ బీజేపీ మాత్రం 2026లో మతగణన మాత్రమే చేస్తుందంటూ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేసిన రోహిణి కమిషన్ నివేదికను ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం బయటపెట్టకపోవడం దారుణమని అన్నారు. బీసీల గణాంకాలు, వాస్తవాలను దాచిపెట్టడం వారి పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని చూవుతున్నదని విమర్శించారు.తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాల్సిన అవసరం ఉందని, వాటిని భారత రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేర్చితే మాత్రమే వాటిపై న్యాయస్థానాల్లో ఆంక్షలు ఉండవని చెప్పారు. ఇది సుప్రీంకోర్టు జోక్యం లేకుండా అమలు చేయగల మార్గమని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే కాదు, కేంద్ర పార్లమెంట్ కూడా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమాజంలో 50 శాతం మంది ఉన్న బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడమే దేశ పూర్వాభివృఎద్ధికి అడ్డంకిగా మారుతోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వాస్తవిక కులగణన వల్లే బీసీలకు సరైన వాటా, ప్రాతినిధ్యం వస్తుందని ఆయన చెప్పారు. రాజకీయంగా మాటలు చెప్పే బీజేపీ, బీసీల సమస్యలపై నిశ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జీహెచ్ ఎంసీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశించారు. భారీ వర్షం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సి.ఎస్. నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో

# వర్షాలపై సిఎస్ సమీక్ష

### అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచన

విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జల మండలి ఎండి అశోక్ రెడ్డి, విద్యుత్ విభాగం సి.ఎం.డి ముష్రాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక మూడు పోలీస్ కమిషనరేట్ల కమీషనర్లు, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి.ఎస్ మాట్లాడుతూ, నేడు సాయంత్రం నుండి ఆకస్మికంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండి ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో 12 సె.మి. వరకు వర్ష పాతం రికార్డ్ అయిందని తెలియజేశారు. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాల (వాటర్ లాగింగ్ పాయింట్స్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా వాటర్ లాగింగ్ రిపోర్ట్ అవుతున్న ఐటి కారిడార్, టివీ-9, టైమ్స్ ఆఫ్ ఇండియా, రాజ్ భవన్, షేక్ పేట్ ఏరియాలలో నీటి నిలువ సమస్య వస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు డ్రైనేజ్ నాలాలు మూతలు ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. హైడ్రాతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అందరు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారని తమంతా అప్రమత్తంగా ఉన్నామని అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి తెలియజేశారు.

# బీజేపీలో బిఆర్ఎస్ విలీనం అంటూ దుష్ప్రచారం

### కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో భారత్ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ విలీనమవుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆ వార్తలను ఖండించారు. ఈ ప్రచారాన్ని దుష్ప్రచారంగా అభివర్ణించిన కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆశయాలకు నిబద్ధంగా ఉందని స్పష్టం చేశారు..తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది అని తేల్చిచెప్పిన కేటీఆర్, రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీలు చేసే కుట్రలను ప్రజలు తిప్పికొడతారన్నారు. ప్రజల్లో మళ్లీ విశ్వాసం చూరగొని బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి, కేసీఆర్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు తమ పార్టీ కృషి చేస్తోందన్నారు. బీజేపీలో విలీనం అవుతామన్నది వాస్తవం కాదు. మా పార్టీ ప్రత్యేకమైన దిశలో ముందుకెళ్తోంది అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇద్దరు పార్టీలకూ మూడుచెరువుల నీళ్లు తాగిస్తాం. వాళ్ల భ్రమలు ప్రజల ముందు పొడిచిపోతాయి అన్నారు..రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. కేసీఆర్నే మళ్లీ సీఎం చేయడం మా లక్ష్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల రాజకీయ వర్గాల్లో బిఆర్ఎస్ ను బీజేపీలో చేరతారన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి. కొన్ని మీడియా నివేదికలు దీనిని బలపరిచాయి. దీనిపై స్పందిస్తూ కేటీఆర్ ఈ వివరణ ఇచ్చారు.

## సింగరేణి సీపీఆర్వో ఎస్‌డిఎం సుభానికి డాక్టర్ సివిఎన్
# పిఆర్ఎస్ఐ జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం

### సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సి. వి నరసింహారెడ్డి-పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లో సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభాని కి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ శ్రీ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు శ్రీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో శ్రీ ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు.

సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు ఎస్ డి ఎం సుభానికి జాతీయ స్థాయి లో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణి లో సంక్షేమ, అభివృఎద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.



# మహిమాన్వితం

# వరలక్ష్మీ వ్రతం

**హిందూ సంప్రదాయంలో ఐశ్వర్యానికి, సౌభాగ్యానికి అధిదేవత**
**సంపద, ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం లక్ష్మీదేవి పూజ**



శ్రావణమాసంలో అత్యంత ప్రాముఖ్యత గల రోజు వరలక్ష్మీ వ్రతం రోజు. అన్ని రోజులకు విశిష్టత ఉన్నా ఆధ్యాత్మిక పరంగా ఆరోజుకు ఎనలేని ప్రాధాన్యత ఉందని పండితులు చెబుతున్నారు. ఈ ఏడాది ( అలాంటి ప్రాముఖ్యత రోజు ఆగస్టు 8న వచ్చింది. హిందూ సాంప్రదాయాల్లో శ్రావణ మాసానికి ఒక విశిష్టత ఉంది. తెలుగు క్యాలెండర్ లో ఉండే 12 మాసాల్లో ఐదవది శ్రావణ మాసం. ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు హిందువులు. శ్రావణ మాసం, శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ( ఆగస్టు8, 2025) వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం హిందూ ఆచారం.ఈ వరలక్ష్మీ వ్రతం ఎలా ఆచరించాలి.. ఆ రోజు సంప్రదాయంగా కొన్ని ప్రత్యేక నియమాలను పాటించాలని పురాణాలు చెబుతున్నాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .

లక్ష్మీదేవికి ఇష్టమైన మాసం శ్రావణ మాసం. ఈ మాసంలో వచ్చే శుక్ర వారం నాడు వరలక్ష్మీ వత్రం ఈ కథను చదివిన వారికి, విన్నవారికి సకల కార్యాలూ సిద్ధిస్తాయని పండితులు చెబుతున్నారు. ఈ వ్రతం చేసుకోవాలనుకునే వారు ముందు రోజునే ఇల్లంతా శుభ్రంగా కడిగి, ముగ్గులు వేసి, గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి, గడపకు పసుపు, కుంకుమ అలంకరించుకోవాలి. హిందువులకు చెందిన ప్రతి ముత్తయిదువ తమ కుటుంబ సౌభాగ్యం కోసం వి ది, గా ఆచరిం చాల్సిన వ్రతం. ఈ వ్రతం వెనుక ఎన్నో పురాణ గాధలు మనకు కనిపిస్తాయి. 'వర' అంటే వరం లేదా ఆశీర్వాదం. లక్ష్మీ సంపద దేవతను సూచిస్తుంది. అటువంటి దేవతను ఆహ్వానిస్తూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. వివాహిత స్త్రీలు తమ భర్త, కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసం ఈ పూజ చేస్తారు. వరలక్ష్మీదేవిని పూజిస్తే అష్టలక్ష్ములను పూజించినంతగా భావిస్తారు.



**వరలక్ష్మీ వ్రతం పూజా విధానం**

తెల్లవారుజామున నిద్ర లేచి స్నానమాచరించి పూజగది, ఇల్లు శుభ్రం చేసుకోవాలి. ఇంటి గుమ్మా లను మామిడి తోరణాలతో అలంకరించుకోవాలి. గడప లకు పసుపు కుంకుమ రాసుకోవాలి. పూజ గదిలో బలిపీఠం ఏర్పాటు చేసుకోవాలి. బియ్యపిండితో ముగ్గు వేసుకొని పువ్వులతో అందం గా అలంకరించుకోవాలి. అనంతరం కలశాన్ని ఏర్పాటు చేసుకొని వరలక్ష్మీ దేవి ప్రతిమను పెట్టుకోవచ్చు. లేదంటే కలశం మీద కొబ్బరికాయను ఉంచి రవిక గుడ్డ పెట్టి పసుపు, కుంకుమ రాశి అమ్మ వారి రూపాన్ని చేసుకోవచ్చు. అమ్మవారిని ఆవాహనం చేస్తూ షోడప చారాలతో పూజ చేయాలి. అష్టోత్తర శతనామావళి, కనకధారా స్తోత్రం పఠించాలి. దేవతకు పండ్లు, పూలు, స్వీట్లు, సాంప్రదాయం వస్తువులు నైవేద్యంగా సమర్పించాలి. వరలక్ష్మి వ్రత కథను చదువుకోవాలి.

**వరలక్ష్మి వ్రతం రోజు న పాటించాల్సిన నియమాలు**

1. వరలక్ష్మి వ్రతం చేసే ఇంటి లో ఎవరు ఆ రోజు మద్యం, మాంసం సేవించరాదు. సిగరెట్ త్రాగకూడదు.
2 కలశం తీసే ముందు ఒక ప్లేట్లో ఎరుపు రంగు నీరు పోసి, అందులో కర్పూరం పెట్టి హారతి వెలిగించి, అమ్మవారికి హారతి నిచ్చి, ఆ నీటిని తులసి మొక్కకు పోయాలి. తరువాత కలశం తీయాలి.
3. వరలక్ష్మీ వ్రతం రోజు సాయంత్రం అంటే సంధ్యా సమయంలో ( 5.30 గంటలనుంచి 7 గంటలవరకు) ఇంటి తలుపులు వేయకూడదు. తెరచి ఉంచాలి
4. ఇంటి ముందు గుమ్మాన్ని లక్ష్మి దేవి అని భావించి పసుపు, కుంకుమ పెట్టి అలంకరించాలి.
5. వరలక్ష్మి వ్రతం చేసిన వారు మధ్యాహ్నం. విస్తరాకులోనే భోజనం చేయాలి.
6. ఇంట్లో ఎవరికైనా మైల ఉంటే నైవేద్యం. ..వండి పెట్టకూడదు... కొబ్బరి కాయ కొట్ట కూడదు.
7. ఇంటిలో గొడవలు పడకూడదు.
8. వాడిన నూనెతో ప్రసాదం చేయరాదు.
9. డబ్బులు దండ అమ్మవారికి వేయకూడదు.

ఇంటిలో ఈశాన్యమున రంగవల్లులు వేసి, మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. మండపంపైన వెండి లేదా కంచు, ఇత్తడి పళ్లాన్ని వుంచి అందులో బియ్యం పోసి దాని మీద వెండి, బంగారం లేదా కంచు, రాగి కలశాన్ని వుంచాలి. ఈ కలశంలో కొత్తచిగుళ్లు గల మర్రి లేదా ఇతర మొక్కల చిగుళ్లను వుంచాలి. కలశాన్ని గంధం, పసుపు, కుంకుమలతో అలంకరించుకోవాలి. కలశంపై కొబ్బరికాయను వుంచి దానిని కొత్త రవికల గుడ్డతో అలంకరించుకోవాలి.

## వాయనం



శ్రావణ మాసం వచ్చిందంటే పూజలు, నోములతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరిం చుకుంటుంది. పైగా శ్రావణ మాసంలో వివాహాది శుభకార్యాలు కూడా విశేషంగా జరుగుతుంటాయి. హిందూ సంప్రదా యం ప్రకారం శ్రావణ మాసంలో నూతన వధువులు నోములు నోచుకోవడం తెలిసిం దే! శ్రావణమాసంలో నోచుకునే నోముల్లో ముత్తైదువులకు వాయనం ఇవ్వడం ఆనవాయితీ! సంలో వచ్చే నాలుగు శుక్రవారాల్లో ఏ రోజైన జరుపుకునే వెసులుబాటు మహిళలకు శాస్త్రం కల్పించింది. మరి నోము సందర్భంగా వాయనం ఇచ్చేటప్పుడు పాటించాల్సిన పద్ధతులు గురించి తెలుసుకుందామా!అయితే వాయనం ఎలా ఇవ్వాలి? ఈ వాయనం ఇచ్చేటప్పుడు ఎలాంటి నియమాలు పాటించాలి? అనే ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**వాయనం ఎందుకివ్వాలి? :** మన సంప్రదాయం వ్రతం పేరుతో మంచి నడవడికను నేర్పిస్తుంది. సాటి మహిళను వరలక్ష్మీగా భావించి పూజించడం, ఆమెలో వరలక్ష్మిని చూడడం ఎంత గొప్ప సంప్రదాయ-ంమో కదా! అమ్మవారు తాను వేరొకరి రూపంలో అనుగ్రహిస్తుందని తెలుపుతూ సాటి మనుషులలో దైవత్వాన్ని చూడగలిగేలా చేయడమే వ్రతాలకున్న పరమార్ధం. వాయనం ఇవ్వడంలోని అంతరార్ధం.

**వాయనం ఎలా ఇవ్వాలి? :** నోములు, వ్రతాలూ చేసుకునేటప్పుడు ఇచ్చే వాయనం చాలా పవిత్రమైనది, ఎంతో విశిష్టమైనది. వాయనంలో ప్రధానంగా నూతన వస్త్రం (చీర కానీ జాకెట్టు ముక్క కానీ), పసుపు, కుంకుమ, గాజులు, 5 తమలపాకులు, రెండు వక్కలు, పువ్వు, రెండు పళ్లు, ఒక పిడికెడు నానబెట్టిన శనగలు, చలిమిడి వీటితో పాటు శక్తికొద్దీ దక్షిణ ఇవన్నీ తప్పనిసరిగా ఉండాలి.

**ఇస్తినమ్మ వాయనం! :** వ్రతాలూ నోముల్లో వాయనం ఇచ్చేటప్పుడు వాయనం ఇస్తున్న వారు 'ఇస్తినమ్మ వాయనం' అంటే, వాయనం పుచ్చు కున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటారు. నా వాయనం స్వీకరించేది ఎవరు అని ఇచ్చేవారు ప్రశ్నిస్తే? 'నేనే మంగళ గౌరీ పార్వతి దేవి' అని వాయనం పుచ్చు కున్నవారు అంటారు. ఇందులోని అంతరార్ధం ఏమిటంటే మన ఇంటికి తాంబూలం తీసుకో డానికి వచ్చింది సాక్షాత్తూ అమ్మవారి స్వరూ పమైన పార్వతిగానో, వరలక్ష్మీదేవిగానో భావిం చాలని సూచించడం. ఇదే మన సంప్రదా యంలో గొప్పతనం. అందుకే వాయనంలో ఇచ్చే పదార్ధాలన్నీ శ్రేష్ఠమైనవిగా ఉండాలని అంటారు.

**వాయనంలో ఈ పొరపాట్లు చేయవద్దు! :** వాయనంలో ఇచ్చే పండ్లు కుళ్లిపోయినవి, పాడైపోయినవి పెట్టకూడదు. అలాగే పాడైపోయిన వక్కలు, వాడిపోయిన తమలపాకులు, పూలు ఉంచకూ డదు. మేలైన రకం శెనగలు మాత్రమే వాడాలి. ఇలా వాయనంలో ఇచ్చే ప్రతి వస్తువు మంచిగా ఉంటేనే వ్రతఫలం దక్కుతుంది. పొరపాటున వాయనంలో నాసిరకం వస్తువులు ఇస్తే ప్రతికూల ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. వాయనం తీసుకునే ముత్తైదువులను గౌరవంగా చూసుకోవాలి. వాయనం ఇచ్చేటప్పుడు వారి పట్ల అగౌరవం చూపడం లేదా అనాదరణ చేయడం చేయకూడదు.

**వ్రతాలూ నోములలో సామాజిక కోణం :** నేటి ఆధునిక సమాజంలో ఒకరితో ఒకరు ముఖాముఖీ మాట్లాడుకోవడం కూడా తగ్గిపోయింది. పూజలు, వ్రతాలూ పేరుతో తాంబూలం అందుకోవడం కోసం ఒకరింటికి ఒకరు వెళ్లడం వలన ఇరుగు పొరుగు వారితో సంబంధాలు ధృడ పడతాయి. శ్రావణ మాసంలో చేసే పూజలు, వ్రతాలు, వాయనాలు భక్తి శ్రద్ధలతో, నియమనిష్టలతో చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని పెద్దలు చెబుతారు. అయితే శాస్త్రంలో సూచించిన ఈ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే శుభ ఫలితాలు పొందవచ్చు. అమ్మవారి కృపకు పాత్రులు కావచ్చు.మనం కూడా ఈ శ్రావణంలో భక్తిశ్రద్ధలతో నోములు వ్రతాలలో భాగస్వాములమవుదాం. శుభ ఫలితాలు పొందుదాం.



### పులిహోర:

వేడినీళ్లలో చింతపండు వేసి కొంతసేపు నానబెట్టి బాగా పిండి రసాన్ని తీసుకోవాలి. తర్వాత స్టవ్ ఆన్ చేసి బౌల్ పెట్టుకొని అందులో చింతపండు రసం వేసుకోవాలి. అందులో కరివేపాకులు, పావు స్పూను ధనియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు, చిటికెడు పసుపు వేసి బాగా కలిపి 5 నిమిషాల ఉడికించి స్టవ్ ఆఫ్ చేయాలి. మరో పక్క పెద్ద గిన్నెలో వండిన అన్నాన్ని తీసుకుని పసుపు, ఒక స్పూను నూనె వేసి పొడిగా పొడిగా వచ్చేలా కలుపుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేసి అందులో శెనగపప్పు, పల్లీలు, మినపప్పు వేసి వేయించాలి. తరువాత ఆవాలు, కరివేపాకులు, పచ్చిమిర్చి, ఎండు మిర్చి, చిటికెడు ఇంగువ వేసి వేయించాలి. ఇప్పుడు అన్నంలో ముందుగా ఉడికించిన చింతపండు ఇగురు వేసి ఓసారి కలుపుకోండి. తరువాత కళాయిలోని తాళింపును కూడా వేసి కలుపుకోండి. అంతే టేస్టీ పులిహోర రెడీ అయినట్టే.

### అల్లం గారెలు:

ముందు రోజు రాత్రి నానబెట్టుకున్న మినపప్పును నీళ్లు వేయకుండా గట్టిగా రుబ్బుకోవాలి. ఆ రుబ్బును ఒక గిన్నెలో వేసి ఉప్పు, అల్లం తరుగు, కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకులు తరుగు వేసి కలుపుకోవాలి. స్టవ్ మద కళాయి పెట్టి నూనె వేయాలి. ఆ నూనె వేడెక్కాక గారెలను వేసుకోవాలి. అంతే అల్లం గారెలు అమ్మవారి ప్రసాదానికి సిద్ధం.



### పూర్ణం బూరెలు:

కుక్కర్లో శెనగపప్పు, నీళ్లు వేసి ఉడకబెట్టుకోవాలి. ముందుగా నానబె ట్టుకున్న మినపప్పు, బియ్యం మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ మిశ్రమంలో నీళ్లు వేసి కాస్త పలుచగా వస్తుంది.ఇప్పుడు కుక్కర్లో ఉన్న శెనగపప్పును మెత్తగా గరిటెతో కలుపుకోవాలి. ఆ శెనగపప్పులో బెల్లం తురుమును వేసి బాగా కలుపుకోవాలి. చిన్న మంట మీద ఉడికిం చుకోవాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని గట్టిగా అయ్యేవరకు ఉ డికించు



కోవాలి. ఆ మిశ్రమం చల్లారాక చేత్తోనే బాల్స్ లా చుట్టుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఆ నూనెలో బాల్స్ని మినపప్పులో మిశ్రమంలో ముంచి నూనెలో వేయాలి. బ్రౌన్ రంగులోకి మారే వరకు వేయించుకుని తీసి పక్కన పెట్టుకోవాలి. పూర్ణం బూరెలు రెడీ.

### దద్దోజనం:



ఒక గిన్నెలో తెల్ల అన్నాన్ని వేయండి. ఆ అన్నంలో పాలు, పెరుగు వేసి బాగా కలుపుకోండి. రుచికి సరిపడా ఉప్పును కూడా వేసుకోండి. అవసరం అయితే నీళ్లు కూడా వేసి కలపండి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేసి ఆవాలు, జీలకర్ర, పచ్చిమిర్చి, ఎండు మిర్చి, కరివేపాకులు, మినపప్పు వేసి వేయించి... పెరుగు అన్నంపై వేయాలి. అంతే దద్దోజనం సిద్ధమైపోయింది.



### శెనగల తాళింపు

: కొమ్ము శెనగలను ముందుగానే నానబెట్టుకున్నాం కాబట్టి కుక్కర్లో వేసిఒక విజిల్ వచ్చేదాకా ఉడికించుకోవాలి. ఆ కొమ్ము శెనగలను ఒక గిన్నెలో వేసుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనెలో ఆవాలు, జీలకర్ర, కరివేపాకులు, ఎండు మిర్చి, ఉప్పు వేసి వేయించాలి. ఆ వేగాక ముందుగా ఉడికించుకున్న కొమ్ముశెనగలను వేసి కలుపుకోవాలి. శెనగల తాళింపు రెడీ అయిపోయింది.

# చ్యూయింగ్ గమ్ కలకలం: బ్రూక్ చర్యపై ట్రోల్స్



టీమిండియాతో ఐదో టెస్టు సందర్భంగా ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ హ్యారీ బ్రూక్ చేసిన ఓ పని నెట్టింట వైరల్గా మారింది. ఓవల్ మ్యాచ్లో నాలుగో రోజు ఆటలో ఈ మిడిలార్డర్ బ్యాటర్ ఆకాశమే హద్దుగా చెలరేగిన విషయం తెలిసిందే. పందొమ్మిది పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బ్రూక్ ఇచ్చిన క్యాచ్ను ఒడిసిపట్టిన టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ ఆ వెంటనే బౌండరీ లైన్ తొక్కేశాడు. దీంతో లైఫ్లైన్ పొందిన బ్రూక్ ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ధనాధన్ దంచికొట్టి భారత బౌలర్లకు కొరకరాని కొయ్యగా తయారయ్యాడు.

**చెవి వెనుక అతికించి.. ఆపై**

కేవలం 98 బంతుల్లోనే హ్యారీ బ్రూక్.. 111 పరుగులతో సత్తా చాటి మ్యాచ్ను ఇంగ్లండ్ వైపునకు తిప్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో డ్రింక్స్ విరామ సమయంలో ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. డ్రింక్స్తో తన శరీరాన్ని హైడ్రేట్ చేసుకున్న తర్వాత.. చెవి వెనుక అతికించి పెట్టిన చ్యూయింగ్ గమ్ తీసి నోట్లో వేసుకున్నాడు. అంటే అప్పటికి దానిని బాగా నమిలిన బ్రూక్.. డ్రింక్స్ బ్రేక్ కోసం చెవి వెనక పెట్టాడన్న మాట!

**ఛీ! ఇదేం పని బ్రూక్ :** ఇందుకు సంబంధించిన వీడియోను ఇంగ్లండ్ క్రికెట్ సోషల్ మీడియాలో షేర్ చేయగా నెటిజన్లను ఆకర్షిస్తోంది. "ఛీ! ఇదేం పని బ్రూక్.. బబుల్ గమ్ అంటే మరీ ఇంత పిచ్చి ఉంటుందా?" అంటూ నెటిజన్లు అతడిని సరదాగా ట్రోల్ చేస్తున్నారు. ఇక ఆ సమయంలో కామెంటేటర్లు రిక్కీ పాంటింగ్, రవిశాస్త్రి తమదైన శైలిలో బ్రూక్పై చణుకులు విసిరారు.

**ఎక్కడో దాచి ఉంటాడు :** "రిక్కీ.. నువ్వు చూశావా? అదైతే చెవికి సంబంధించిన వస్తువు కాదు. అది కచ్చితంగా చ్యూయింగ్ గమ్ అని చెప్పగలను" అని రవిశాస్త్రి అన్నాడు. ఇందుకు బదులిస్తూ.. "అవును.. ఇలాంటిది నేనైతే ఇంతకు ముందెన్నడూ చూడలేదు. నాకు తెలిసి అతడి దగ్గర మరో రెండు పీసులు ఉండి ఉంటాయి. వాటిని ఎక్కడో దాచి ఉంటాడు" అని రిక్కీ పాంటింగ్ జోక్ చేశాడు.

ఇక ఇందుకు స్పందనగా.. "అతడు నీళ్లు తాగేశాడు. ఆ వెంటనే గమ్ అతడి నోట్లోకి వెళ్లింది. మళ్లీ బయటకు.. మళ్లీ లోపలకు. ప్రతిసారి అతడు చ్యూయింగ్ నములుతూనే ఉంటాడు" అని రవిశాస్త్రి అనగానే రిక్కీ పాంటింగ్ గట్టిగా నవ్వేశాడు.బబుల్ గమ్ అంటే మరీ ఇంత పిచ్చి ఉంటుందా?" అంటూ నెటిజన్లు అతడిని సరదాగా ట్రోల్ చేస్తున్నారు. ఇక ఆ సమయంలో కామెంటేటర్లు రిక్కీ పాంటింగ్, రవిశాస్త్రి తమదైన శైలిలో బ్రూక్పై చణుకులు విసిరారు.

**టీమిండియా విజయం.. సిరీస్ సమం :** ఇదిలా ఉంటే.. ఓవల్ టెస్టులో బ్రూక్ మెరుపులు వృథా అయ్యాయి. ఆఖరిదైన ఐదో రోజు ఇంగ్లండ్కు 35 పరుగులు కావాల్సి ఉండగా.. సిరాజ్ అద్భుత రీతిలో రాణించి ఆతిథ్య జట్టుకు చుక్కలు చూపించాడు. విజయానికి ఆరు పరుగుల దూరంలో ఉన్న వేళ ఇంగ్లండ్ను ఆలౌట్ చేసి.. టీమిండియాను గెలిపించాడు. ఫలితంగా భారత్- ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్ల ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీ 2-2తో సమమైంది. హెడింగ్లీ, లార్డ్స్లో ఇంగ్లండ్ గెలవగా..విజయం సాధించింది. మాంచెస్టర్లో జరిగిన నాలుగో టెస్టు డ్రా అయింది.

# సెంట్రల్ జోన్ కెప్టెన్సీ ధ్రువ్ జురెల్కి - పాటిదార్ ఫిట్నెస్పై అనిశ్చితి



దులీప్ ట్రోఫీ-2025లో తలపడే సెంట్రల్ జోన్ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్గా టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్, యూపీ స్టార్ ప్లేయర్ ధ్రువ్ జురెల్ ఎంపికయ్యాడు. అదేవిధంగా ఈ 15 మంది సభ్యుల జట్టులో అంతర్జాతీయ క్రికెటర్లు కుల్దీప్ యాదవ్, ఖాలీల్ అహ్మద్, దీపక్ చాహర్, రజిత్ పాటిదార్ ఉన్నారు.కాగా ఈ జట్టులో పాటిదార్ చోటు దక్కించుకున్నప్పటికి ఈ టోర్నీలో ఆడుతాడో లేదో ఇంకా క్లారిటీ లేదు. అతడు ప్రస్తుతం ఫిట్నెస్ సమస్యలను ఎదుర్కొంటున్నాడు. టోర్నీ ఆరంభ సమయానికి అతడు పూర్తి ఫిట్నెస్ సాధిస్తే తుది జట్టులో చోటు దక్కించుకోనున్నాడు. లేదంటే ఈ మధ్యప్రదేశ్ క్రికెటర్ బెంచ్కే పరిమితమయ్యే ఛాన్స్ ఉంది.ఒకవేళ అతడు ఫిట్గా ఉంటే జురెల్ స్థానంలో కెప్టెన్గా ఎంపికయ్యే వాడు. ఆర్సీబీకి తొలి టైటిల్ను అందించిన పాటిదార్.. గత రంజీ సీజన్లో దమ్ములేపాడు. 11 ఇన్నింగ్స్లలో 48 సగటుతో 529 పరుగులు చేశాడు. మరోవైపు జురెల్ మాత్రం ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.

**పంత్ స్థానంలో..**

అయితే ధ్రువ్ జురెల్ ఇటీవలే ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని సమం చేసిన భారత జట్టు భాగంగా ఉన్నాడు. తొలి నాలుగు మ్యాచ్లకు బెంచ్కు పరిమితమైన జురెల్.. ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో మాత్రం ఆడాడు. రిషబ్ పంత్ గాయపడడంతో జురెల్కు ఛాన్స్ లభించింది. ఈ మ్యాచ్లో 53 పరుగులు చేసి జురెల్ పర్వాలేదనిపించాడు.వికెట్ల వెనక చురుగ్గా కదులుతూ భారత విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఇక ఇది ఇలా ఉండగా.. నార్త్ జోన్ కెప్టెన్గా టీమిండియా టెస్టు సారథి శుబ్మన్ గిల్ ఎంపికయ్యాడు. ఈ దేశవాళీ టోర్నీ ఆగస్టు 28న ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్లో నార్త్ ఈస్ట్ జోన్తో సెంట్రల్ జోన్ తలపడనుంది.సెంట్రల్ జోన్ జట్టు ఇదే: ధ్రువ్ జురెల్(కెప్టెన్), రజత్ పాటిదార్లి, ఆర్యన్ జుయల్, డానిష్ మలేవార్, సంచిత్ దేశాయ్, కుల్దీప్ యాదవ్, ఆదిత్య ఠాకరే, దీపక్ చాహర్, సరాంశ్ జైన్, ఆయుష్ పాండే, శుభమ్ శర్మ, యశ్ రాథోడ్, హర్ష్ దూబే, మానవ్ సుత్మేద్, మానవ్ సుత్మేద్.

# అండర్13 జట్టు సంచలనం నార్వే కప్ విజేతగా మినర్వా

## ప్రపంచాన్ని చుట్టేసిన భారత యువత



భారత్కు చెందిన ఓ యువ జట్టు ప్రపంచంలోనే అతి పెద్ద ఫుట్బాల్ టోర్నీని నెగ్గి చరిత్ర సృష్టించింది. కొద్ది రోజుల కిందట నార్వేలో జరిగిన నార్వే కప్ 2025లో పంజాబ్కు చెందిన మినర్వా అకాడమీ అబ్బురపరిచే ప్రదర్శనలతో టైటిల్ను కైవసం చేసుకుంది. ఈ అండర్-13 జట్టుకు బ్రాండింగ్ లేకపోయనా, స్పాన్సర్లు లేకపోయినా, ప్రభుత్వ మద్దతు లేకపోయనా సంచలనాలు సృష్టించింది. ఈ యువ జట్టు తమ అభిరుచి, పట్టుదలతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఫైనల్లో మినర్వా అకాడమీ స్థానిక జట్టు ఎస్ఐఎఫ్పై 14-1 గోల్స్ తేడాతో గెలుపొందింది. మినర్వా అకాడమీ తరఫున దనమోని, రాజ్ హ్యాట్రిక్ గోల్స్ సాధించారు. చింగ్కే, కే చేతన్, పున్షిబా, అమర్సన్, ఆజమ్, రీసన్ గోల్స్ చేశారు.ఈ టోర్నీలో మినర్వా అకాడమీ ఆది నుంచి సంచలన ప్రదర్శనలు నమోదు చేసింది. గ్రూప్ స్టేజీలో అలస్కా ఐఎల్పై 25-0, ఫోర్డ్ ఐఎల్-3పై 15-0, కొక్కెల్వలాన్ ఐఎల్పై 22-0 గోల్స్ తేడాతో గెలుపొందింది.నాకౌట్ మ్యాచ్లో రోగ్లాండర్స్పై 11-0, అమ్డాల్ టొక్కెపై (%=శీబఅఠ శీట% 16) 17-0, క్వార్టర్ ఫైనల్లో ఫైల్లింగ్సలెన్పై 18-1, సెమీస్లో రదథెల్ చరిఫ్ క్లబ్పై (పాలస్తీన్) 8-2 గోల్స్ తేడాతో నెగ్గి ఫైనల్కు చేరింది. ఈ టోర్నీలో మినర్వ అకాడమీ 8 మ్యాచ్లో మొత్తం 130 గోల్స్ చేసింది. ఈ యూరప్ సీజన్లో భారత్కు చెందిన జట్లు మూడు టైటిళ్లు సాధించాయి. నార్వే కప్కు ముందు భారత జట్లు గోథియా కప్, డానా కప్లు గెలిచాయి.అనామక కుర్రాళ్లు ప్రతిష్టాత్మక నార్వే కప్ గెలిచిన తర్వాత స్వదేశంలో వారిపై ప్రశంసల జల్లు కురుస్తుంది. ఈ జట్టు యూరప్లో ట్రోఫీని మాత్రమే కైవసం చేసుకోలేదు. ప్రతి భారత ఫుట్బాల్ ప్రేమికుడి కలను సాకారం చేసింది. ఎక్కడో మారుమూల అకాడమీ నుంచి వచ్చి విశ్వవేదికపై భారత కీర్తిపతాకను రెపరెపలాడించింది. ఆట పట్ల అభిరుచి ఏమి చేయించగలదో నిరూపించింది. మొత్తంగా దేశం గర్వపడేలా చేసింది.

# కలల్ని కిక్ చేసిన కుర్రాడు: లివర్పూల్ నుంచి లెజెండ్గా ఎదుగుతున్న కర్టిస్ జోన్స్



లివర్పూల్ అకాడమీ నుండి మొదటి జట్టు వరకు కర్టిస్ జోన్స్ ప్రయాణం ఒక కల లాంటిది కాదు. 2018లో తన సీనియర్ అరంగేట్రం చేసినప్పటి నుండి ఈ యువ స్కౌసర్ ఇప్పటికే రెండు ప్రీమియర్ లీగ్ టైటిళ్లు, ఛాంపియన్స్ లీగ్ మరియు అనేక ఇతర ప్రశంసలను గెలుచుకున్నాడు. ఇప్పుడు 24 ఏళ్ల వయసులో, జోన్స్ తొమ్మిదేళ్ల వయసులో వారితో చేరిన తర్వాత క్లబ్లో తన ప్రయాణంపై వెలుగు నింపాడు. మాజీ లివర్పూల్ బాస్ జుర్గెన్ క్లోప్తో తనకు ప్రత్యేక బంధం ఉందని, అతన్ని తండ్రిగా చూస్తానని జోన్స్ వెల్లడించాడు. జియోహాట్స్టార్తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, కర్టిస్ జోన్స్ తన ప్రయాణం గురించి వివరంగా మాట్లాడాడు. ప్రశ్న: ఎంత అద్భుతమైన పరిసరాలు కూడా. నా ఉద్దేశ్యం, అక్కడ అకాడమీ మరియు ఇప్పుడు మీరు అక్కడ ఉన్నారు. కానీ మేము ఒక క్షణంలో దానికి వస్తాము. మరియు మీరు ఇక్కడ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్గా నిలబడి ఉన్నారు. ఇప్పుడు, నేను చివరిసారిగా మిమ్మల్ని చూసినప్పుడు మేము షో చేస్తున్నప్పుడు ఆండీ రాబర్ట్సన్తో పిచ్ సైడ్లో ఉన్నప్పుడు, మీరు ఆ గొప్ప కోట్తో బయటకు వచ్చారు: నాకు మాటలు రాలేదు. ఇప్పుడు స్థిరపడటానికి సమయం దొరికింది, ప్రీమియర్ లీగ్ ఛాంపియన్గా ఉండటం ఎలా అనిపిస్తుందో మాకు చెప్పండి.

**కర్టిస్ జోన్స్:** అంటే, ఇదంతా అంతే. చిన్నప్పుడు, మీరు ఏ జట్టులో ఉన్నారనేది ముఖ్యం కాదు, అది ఎల్లప్పుడూ మీ కల. కానీ ఇక్కడ చేయడం మరియు నేను ఒక స్కౌస్ కుర్రాడిని మరియు నేను అన్ని విధాలుగా వచ్చాను మరియు నేను ఇప్పుడు ఇక్కడ నిలబడ్డాను, మరియు ఇదంతా ఇక్కడే జరుగుతోంది. ఇప్పుడు నేను మొదటి జట్టులో ఉన్నాను మరియు నేను ఆటలు ఆడుతున్నాను మరియు నేను ప్రేమ్ యొక్క ఛాంపియన్ని. నేను రెండుసార్లు గెలిచాను మరియు... అవును. నేను ఇక్కడ నిలబడ్డాను, నేను సిద్ధంగా ఉన్నాను, నేను సంతోషంగా ఉన్నాను కానీ నేను ఇంకా ఎక్కువ సాధించాలనుకుంటున్నాను. కాబట్టి నేను ఇప్పుడు దాన్ని ఆస్వాదిస్తున్నాను కానీ తదుపరి దశ గురించి మళ్ళీ ఆలోచిస్తున్నాను.

ప్రశ్న: ఖచ్చితంగా. కానీ టోటెన్హామ్పై పూర్తి సమయం విజిల్ కొట్టినప్పుడు, మేము మిమ్మల్ని చూసిన ఆ రోజుకు నేను మిమ్మల్ని తిరిగి తీసుకెళ్లాలనుకుంటున్నాను. మీరు దీన్ని చేశారని మరియు మీరు సరిహద్దును దాటారని ఆ శరీర భావోద్వేగాన్ని మాటల్లో చెప్పడం సాధ్యమేనా కర్టిస్ జోన్స్ సరిగ్గా అంతే, మొత్తం విషయం. చివరకు మేము దాన్ని పూర్తి చేసాము. గాఫర్ మరియు సిబ్బంది మొదట ఎప్పుడు వచ్చారో మీరు ఆలోచిస్తే, అతను వేరే లీగ్ నుండి వస్తున్నాడు, ఇది చాలా పెద్ద మార్పు. అయితే, మనకు స్పష్టంగా యువ జట్టు కూడా ఉంది. ఎవరూ దీనిని ఊహించి ఉంటారని నేను అనుకోను.

**ప్రశ్న:** మేము కూర్చున్నప్పుడు, మేము మీ ప్రయాణంలోకి ప్రవేశిస్తాము. కానీ మీరు పెద్ద లివర్పూల్ అభిమాని అని మాకు తెలుసు, మీరు చాలా జట్లను చూశారని మాకు తెలుసు, మీరు ఎప్పుడైనా అలాంటి దృశ్యాలను చూశారా?

కర్టిస్ జోన్స్: అభిమానుల నుండి నేను భావించిన అత్యంత ప్రత్యేకమైన విషయాలలో ఇది ఒకటిగా నేను భావిస్తున్నాను. అభిమానుల ప్రేమ మరియు ప్రశంసలను అనుభవించడం అనేది నాకు తెలుసు, నేను ఎప్పుడూ చెప్పేది ఇదే, నేను ఇక్కడే ఉండి ఆడగలిగితే, ఈ జట్టులో పెద్ద భాగం, ఈ క్లబ్లో పెద్ద భాగం, క్లబ్ పునాది, చిన్న పిల్లలు వచ్చి నన్ను చూపిస్తూ 'నేను అతనిలా ఉండాలనుకుంటున్నాను' అని చెప్పగలిగితే. నేను ప్రయత్నించాలనుకుంటున్నది అదే. నేను ఇంకా అక్కడికి చేరుకున్నానని చెప్పడం లేదు. ఇప్పుడు, నేను ఇంకా చాలా దూరం వెళ్ళాల్సి ఉందని నాకు తెలుసు మరియు నేను ఇంకా మెరుగుపడుతున్నాను మరియు నా పాదాలను మరింతగా కనుగొంటున్నాను. కానీ నేను దానిని తిరిగి చూసుకుని, 'అది దాని ప్రారంభం మాత్రమే' అని చెప్పగలిగే రోజు వస్తుందని ఆశిస్తున్నాను మరియు నేను దానిని కొనసాగించాను.

ప్రశ్న: నేను చెప్పినట్లుగా మీ ప్రయాణం నమ్మశక్యం కాదు. మనం అకాడమీ బిట్కు వెళ్లే ముందు, మీరు ఎలా పెరిగారు? చిన్నప్పటి నుంచీ మీ కాళ్ల వద్ద ఎల్లప్పుడూ బంతి ఉందా?

**కర్టిస్ జోన్స్:** అవును, అన్ని సమయాలలో, నేను అన్ని సమయాలలో చేసాను. నేను స్కూల్లో ఎప్పుడూ చెబుతూ ఉంటాను, నేను ఎంత ప్రయత్నించినా, నా మనసును స్కూల్ పైనే పెట్టాలనుకున్నా, అది నా ఏకైక ప్రణాళిక అని, నా ఆలోచన ఒక్కటే అని నేను ఎప్పుడూ చెబుతాను: 'నేను ఫుట్బాల్ ప్లేయర్ని, నేను అలాగే ఉండాలనుకుంటున్నాను'. మీరు చిన్నతనంలో, ఉపాధ్యాయులు మరియు మీ తల్లిదండ్రులు చుట్టూ ఉంటారు మరియు వారు, 'అవును, కానీ, మీరు ఫుట్బాల్ ప్లేయర్ కాలేరు ఎందుకంటే అది సాధించడం కష్టం. మీకు బ్యాకప్ ప్లాన్ బి, సి, డి' అవసరం. నా ఉద్దేశ్యం మీకు తెలుసా? 'మీకు మంచి గ్రేడ్లు అవసరం.' నేను ఎప్పుడూ, 'లేదు, నేను ఫుట్బాల్ ప్లేయర్ అవుతాను' అని చెబుతూ ఉండేవాడిని.నేను పెద్దయ్యాక, పెద్దలను గౌరవిస్తాను, కానీ నా గురించి నాకు కూడా చిన్న చిన్న చీకాకులు ఉండేవి. నేను ఇప్పుడు దాన్ని మార్చానని నేను అనుకోను. దాన్ని ఎలా ఉపయోగించాలో నాకు తెలుసు.

**ప్రశ్న:** దాన్ని ఛానెల్ చేయడానికి?

కర్టిస్ జోన్స్: మంచి మార్గం ఆలోచించండి మరియు నా చుట్టూ లేదా అలాంటిదేమీ ఎవరినీ ఒక నిర్దిష్ట రకంగా భావించేలా చేయడానికి ప్రయత్నించవద్దు. వెనక్కి తిరిగి చూసుకుంటే, నేను మంచి పిల్లవాడిని అని నేను అనుకుంటున్నాను. నాకు ఒక కల వచ్చింది, మరియు ఆ కలను సాధించడానికి నేను ఏదైనా చేస్తాను.

ప్రశ్న: మీరు ఏ సమయంలో 'నేను ఇందులో చాలా మంచివాడిని. ఈ కల అలాగే ఉండవచ్చు!' అని అనుకున్నారు ఎందుకంటే, నిజం చెప్పాలంటే, దీన్ని చూస్తున్న ప్రజలు, నేను కూడా అలాగే ఉన్నాను, ప్రతి చిన్న పిల్లవాడికి ఆ కల ఉంటుంది. ఆపై మీరు ఎవరో మీకు చెప్పే స్థితికి చేరుకుంటారు లేదా, నేను దానిని సాధించబోనని మీకు తెలుసు... కానీ మీరు దానికి విరుద్ధంగా ఉన్న చిన్న శాతం.

కర్టిస్ జోన్స్: నేను చిన్నప్పటి నుండి ఆటను చాలా ఇష్టపడుతున్నానని నాకు అనిపిస్తుంది, నేను నిజంగా పట్టించుకోలేదు లేదా నేను మంచివాడినో కాదో నాకు నిజంగా తెలియదు. నా పాదాల వద్ద ఒక బంతి ఉండాలని నేను కోరుకున్నాను. నేను మైదానంలో ఉన్నానో లేదో నాకు ఎప్పుడూ పట్టదు, స్టాండ్స్లో ఎవరు ఉన్నారో లేదా క్లబ్ డైరెక్టర్ అక్కడ ఉన్నారో లేదో నాకు పెద్దగా పట్టదు, వాళ్ళు ఆటలు చూసి, 'ఓహ్, నువ్వు ఇంప్రెస్ చేయాల్సిన వ్యక్తి అతనే' అని అంటారు, ఇలాంటివన్నీ. నేను దాని గురించి పెద్దగా పట్టించుకోలేదు. అదే ప్రధాన విషయం అని నేను భావిస్తున్నాను.

# చెన్నై గ్రాండ్ మాస్టర్స్లో అర్జున్ ఆశల యాత్ర



**చెస్ :** అందరికీ సుపరిచతమైన ఆట... ఏదో ఒకదశలో ఒక్కసారైనా ఆడిన వాళ్లు ఎందరో ఉన్నారు. అంతర్జాతీయంగానూ ఈ క్రీడకు ఎంతో పేరుంది. కానీ ఒలింపిక్స్లో మాత్రం చెస్ ఇంకా అరంగేట్రం చేయలేదు. ఆ దిశగా అడుగులు వేయాలంటే ముందుగా ఆట అందరికీ మరింత చేరువయ్యేలా చేయాలి. ఒకప్పుడు క్లాసికల్ ఫార్మాట్లోనే ఎక్కువగా చెస్ టోర్నీలు జరిగేవి. కాలక్రమేనా చెస్ కూడా కొత్త పుంతలు తొక్కుతోంది. నార్వే దిగ్గజం, వరల్డ్ నంబర్వన్ మాగ్నస్ కార్ల్సన్ ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకుంటున్నాడు. గ్రాండ్చెస్ టూర్... ఫ్రీస్టయిల్ చెస్... సూపర్బెట్ చెస్... ఇలా మేటి గ్రాండ్మాస్టర్లను భాగస్వామ్యం చేస్తూ నిలకడగా టోర్నీలు నిర్వహిస్తున్నాడు. ఈ తరహా మార్పులతో చెస్కు మరింత ఆదరణ పెరుగుతోందని... ఈ ఆట కొత్త శిఖరాలకు చేరుకోవడానికి దోహదం పడుతుందనిప్రపంచ ఆరో ర్యాంకర్, తెలంగాణ గ్రాండ్మాస్టర్ ఇరిగేశి అర్జున్ అభిప్రాయపడుతున్నాడు. నేటి నుంచి జరగనున్న చెన్నై గ్రాండ్మాస్టర్స్ టోర్నీలో ఫేవరెట్గా బరిలోకి దిగుతున్న అర్జున్ గత ఫలితాల గురించి ఆలోచించకుండా ముందుకు వెళ్తానని తెలిపాడు.అంతర్జాతీయస్థాయిలో కొన్నేళ్లుగా నిలకడగా రాణిస్తున్న భారత స్టార్, తెలంగాణ గ్రాండ్మాస్టర్ అర్జున్ ఇరిగేశి స్వదేశంలో మెగా టోర్నీకి సిద్ధమయ్యాడు. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మొత్తం 10 మంది గ్రాండ్మాస్టర్లు తలపడనున్నారు. భారత్ నుంచి అర్జున్తో పాటు, విదిత్ గుజరాతీ, నిహాల్ సరీన్, కార్తికేయన్ మురళి, ప్రణవ్ బరిలో ఉన్నారు. ఇటీవల నిలకడైన ప్రదర్శన కనబరుస్తున్న అర్జున్... ఫ్రీస్టయిల్ గ్రాండ్స్లామ్ టూర్తో పాటు ఇ%-%స్పోర్ట్స్ వరల్డ్కప్లో సెమీఫైనల్కు చేరుకున్నాడు.స్వదేశంలో జరగనున్న చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టైటిల్ సాధించడమే లక్ష్యంగా అర్జున్ అడుగులు వేస్తున్నాడు. టోర్నీ ఆరంభానికి ముందు అర్జున్ మాట్లాడుతూ... 'ఎక్కువగా ఆలోచించడం లేదు. ప్రత్యర్థి ఎవరైనా సత్తా చాటడమే లక్ష్యంగా పెట్టుకుంటా. క్లాసికల్ టోర్నమెంట్లో ప్లేయర్లు దీర్ఘాలోచనలో మునిగిపోతారు. దీంతో అభిమానులు విసుగు చెందుతారు. కానీ ఇ%-%స్పోర్ట్స్లో అలా జరగదు. వెంట వెంటనే ఎత్తులకు పైఎత్తులు వేయాల్సిన అవసరముంటుంది. అందుకే అభిమానులు ఈ తరహా ఆటలను ఆదరిస్తారు. సమయం అనేది చాలా కీలకం అవుతుంది. ఒక్కొక్కరికి 10 నిమిషాలు మాత్రమే కేటాయిస్తారు. దీంతో చూసేవాళ్లకు బాగా అనిపిస్తుంది. భవిష్యత్తులో ఆటగాళ్లు, అభిమానులు దీని వైపే మొగ్గుచూపడం ఖాయమే' అని అన్నాడు.

**క్యాండిడేట్స్ టోర్నీపై దృష్టి :** ఇక తాజాగా ఇ-స్పోర్ట్స్ వరల్డ్కప్ సెమీఫైనల్లో ఓటమి పాలవడం బాధించిందని వరంగల్ జిల్లాకు చెందిన 21 ఏళ్ల అర్జున్ అన్నాడు. 'ఇ-స్పోర్ట్స్ వరల్డ్కప్'లో సెమీఫైనల్కు చేరడం ఆనందంగానే ఉంది. కానీ ఆశించిన ఫలితం రాలేదనే అసంతృప్తి ఉంది. ఆఖరి రెండు మ్యాచ్లోనూ ఓటమి పాలయ్యాను. ఇలాంటి చేదు అనుభవాల నుంచి బయటపడి మరింత మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తున్నా' అని అర్జున్ వెల్లడించాడు. లాస్వేగస్లో జరిగిన గ్రాండ్స్లామ్ టోర్నీ చివరి మూడు మ్యాచ్లోనూ అర్జున్ ఓటమి పాలయ్యాడు. ఫ్రీస్టయిల్ ఆడటం చాలా బాగుంటుందన్న అర్జున్... భవిష్యత్తులో గ్రాండ్స్లామ్కు టూర్ చెస్ క్యాలెండర్లో తప్పక చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తంచేశాడు. ప్రస్తుతం ప్రపంచ ఆరో ర్యాంక్లో ఉన్న అర్జున్... అన్ని ఫార్మాట్లలో సత్తా చాటాలని భావిస్తున్నాడు. వచ్చే ఏడాది జరగనున్న క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత గ్రాండ్మాస్టర్ గుకేశ్ డిఫెండింగ్ చాంపియన్గా బరిలోకి దిగనుండగా... 8 మంది ప్లేయర్లు టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఇప్పటికే అమెరికా గ్రాండ్మాస్టర్ ఫాబియానో కరువానా ఈ టోర్నీకి అర్హత సాధించగా... మిగిలిన ఏడు స్థానాల కోసం ప్లేయర్లు పోటీపడుతున్నారు. ముఖ్యంగి వరల్డ్కప్లో సత్తా చాటిన వారిలో ముగ్గురు, గ్రాండ్ స్విస్ టూర్లో మెరుగైన ప్రదర్శన చేసిన ఇద్దరు. 'ఫిడే సర్క్యూట్' నుంచి ఒకరు క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించనున్నారు. ఈ నేపథ్యంలో అర్జున్ మాట్లాడుతూ... 'క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించాలంటే నా ముందు రెండే దారులు ఉన్నాయి. గ్రాండ్స్విస్, వరల్డ్కప్ అ రెండింట్లో మెరుగైన ఆటతీరు కనబర్చాలని భావిస్తున్నా. రెండిట్లో కనీసం ఒక్క టోర్నీలో అయినా టైటిల్ సాధించాలి.

**రేటింగ్లో టాప్ :** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలో పాల్గొంటున్న 10 మంది ప్లేయర్లలో... అర్జున్ అత్యధిక రేటింగ్ (2,776 పాయింట్లు) కలిగి ఉన్నాడు. ఆ తర్వాత నెదర్లాండ్స్ గ్రాండ్మాస్టర్ అనీశ్ గిరి (2748 పాయింట్లు) రెండో... స్థానంలో విన్సెంట్ కీమర్ (2730 పాయింట్లుబీ జర్మనీ) మూడో స్థానంలో ఉన్నారు. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరగనున్న ఈ టోర్నీలో 90 నిమిషాల సమయం కేటాయిస్తారు. గత రెండు ఎడిషన్లలో అర్జున్ త్రుటిలో టైటిల్కు దూరమయ్యాడు. 2023లో గుకేశ్తో టైబ్రేకర్లో ఓడి రెండో స్థానానికి పరిమితం కాగా... గతేడాది కూడా టైటిల్ గెలవలేకపోయాడు. 'గత రెండు పర్యాయాలు ఇక్కడ టైటిల్ గెలవకపోవడంతో నాపై ఎలాంటి అంచనాలు లేవు. అదే సమయంలో ఒత్తడి కూడా ఉండదు. దీంతో ప్రదర్శనపై మరింత దృష్టి పెడతా' అని అర్జున్ అన్నాడు.

**అగ్ని ప్రమాదంతో...**

నేడు మొదలయ్యే 'చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025' టోర్నమెంట్లో అర్జున్ టాప్ సీడ్గా బరిలోకి దిగనున్నాడు. వాస్తవానికి ఈ టోర్నీ బుధవారమే ప్రారంభం కావాలి. కానీ టోర్నీ వేదికైన హయాత్ రీజెన్సీ హోటల్లో మంగళవారం అర్ధరాత్రి దాటాక షార్ట్ సర్క్యూట్తో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పొగ కమ్ముకోవడంతో హోటల్ సిబ్బంది అందరినీ బయటకు పంపించారు. టోర్నీ నిర్వాహకులు ఈ టోర్నీలో ఆడుతున్న 20 మంది క్రీడాకారులను వెంటనే సమీపంలో మరో హోటల్లో బస ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రానికల్లా అంతా సర్దుకోవడంతో గురువారం నుంచి ఈ టోర్నీని నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ టోర్నీలో 11వ తేదీన విశ్రాంతి దినం కేటాయించారు. అయితే ఒకరోజు వృథా కావడంతో విశ్రాంతి దినం తొలగించి... వరుసగా తొమ్మిది రోజులపాటు టోర్నీని నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయం తీసుకున్నారు.

# చెన్నైలో కూతురు సమక్షంలో హారిక లక్ష్యం టైటిల్



చెన్నై: కూతురు సమక్షంలో టైటిల్ సాధించడమే తన లక్ష్యమని చెన్నై గ్రాండ్ మాస్టర్స్-2025 టోర్నమెంట్... చాలెంజర్స్ విభాగంలో బరిలోకి దిగుతున్న భారత గ్రాండ్మాస్టర్ ద్రోణవల్లి హారిక వెల్లడించింది. పాపకు జన్మనిచ్చిన తర్వాత... స్వదేశంలో తొలిసారి ఓ పెద్ద టోర్నీ ఆడుతుండటం ఆనందంగా ఉందని హారిక పేర్కొంది. రెండేళ్ల హన్వికను వదిలి విదేశాల్లో టోర్నీలు ఆడటం కష్టంగా ఉండేదని... ఇప్పుడు చెన్నైలోనే పోటీలు జరుగుతుండటంతో కుటుంబంతో కలిసి పాల్గొంటున్నట్లు వెల్లడించింది. 'ఇంటికి దగ్గరగా ఆడుతుండటం చాలా ఆనందంగా ఉంది. పాపతో కలిసి ఓ టోర్నీకి రావడం ఇదే తొలిసారి. నా క్రీడా జీవితంలో ఇప్పుడు తను కూడా ఒక భాగం కానుంది. కూతురు సమక్షంలో మ్యాచ్లు ఆడనుండటం చాలా ఉద్వేగంగా ఉంది. తల్లి అయిన తర్వాత పాపను వదిలి ఉండటం ఎంత కష్టమో తెలిసొచ్చింది. పాపను ఇంట్లో వదిలి టోర్నీల్లో పాల్గొనేందుకు వెళ్లిన ప్రతిసారీ ఎంతో బాధపడేదాన్ని. వెంట తీసుకెళ్లాలని ఎంతో అనిపించేది. కానీ, అక్కడి పరిస్థితులు, వాతావరణం, ఆహారం వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయేమోనని వెనకడుగు వేసేదాన్ని' అని హారిక చెప్పుకొచ్చింది. ప్రస్తుత భారత చెస్ బృందంలో చిన్నపిల్లలతో గడపడంలో ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ అత్యుత్తమమని హారిక కితాబిచ్చింది. 'గుకేశ్ పిల్లలను బాగా హ్యాండిల్ చేస్తాడు. అతడు మంచి 'బేబీ సిట్టర్'. ఢిల్లీలో ఒకసారి అతడు చిన్న పిల్లలతో మమేకమైన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. నా వల్ల కూడా అలా సాధ్యం కాదేమో' అని హారిక చెప్పింది. జార్జియాలో ఇటీవల జరిగిన మహిళల ప్రపంచకప్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ 'టైబ్రేక్'లో దివ్య దేశ్ముఖ్ చేతిలో పరాజయం పాలైన హారిక... ఆ పరాజయాన్ని పక్కన పెట్టి చెన్నైలో తిరిగి సత్తా చాటుతానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసింది.

# క్యాబ్ అధ్యక్షుడిగా మళ్లీ గంగూలీ రంగంలోకి?



న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మరోసారి క్రీడా పరిపాలనలో అడుగుపెట్టనున్నాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్ష పదవి నుంచి గంగూలీ తప్పుకొని మూడేళ్లు కావొస్తుండగా... త్వరలో జరగనున్న బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీసీసీఐ అధ్యక్ష పీఠం అధిరోహించడానికి ముందు వరకు 'దాదా'...'క్యాబ్' అధ్యక్షుడిగా కొనసాగాడు. గంగూలీ పదవీ కాలం ముగిసిన అనంతరం రోజర్ బిన్నీ బోర్డు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.'గంగూలీ తిరిగి పాలకవర్గంలో అడుగుపెట్టనున్నాడు. క్యాబ్ అధ్యక్ష పదవికి అతడు పోటీ పడటం ఖాయమే. బీసీసీఐ నియమావళి అంగీకరిస్తే ఆ పదవికి గంగూలీ ఎన్నికవడం ఖాయమే. అయితే ఇప్పుడప్పుడే ఎన్నికలపై స్పష్టత రాదు' అని బెంగాల్ క్రికెట్ సంఘానికి చెందిన ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం గంగూలీ సోదరుడు స్నేహాశీష్ గంగూలీ 'క్యాబ్' అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన ఈ పదవిలో ఆరేళ్లుగా కొనసాగుతుండటంతో... లోధా కమిటీ సిఫార్సుల ప్రకారం మూడేళ్ల కూలింగ్ ఆఫ్ పీరియడ్ తప్పనిసరి. దీంతో గతంలో 'క్యాబ్'ను సమర్థవంతంగా నడిపించిన గంగూలీ మరోసారి పగ్గాలు చేపట్టే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## "కపుల్ ఫ్రెండ్లీ" టీజర్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ష్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూ సర్గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. రేపు సాయంత్రం 4.24 నిమిషాలకు "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టీజర్ రిలీజ్ చేయబో తున్నట్లు ప్రకటించారు. చెన్నై నగరం బ్యాక్ డ్రాప్లో సాగే ఈ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త ఫీల్ ఇవ్వనుంది.




## "హ్యాపీ జర్నీ" నుండి వందేమాతరం సాంగ్

ఫ్యూచర్ బ్రైట్ ఫిలిమ్స్ పతాకంపై హరిప్రసాద్ కోనే, ఇషాని గోష్ హీరో హీరోయిన్లుగా చైతన్య కొండా దర్శకత్వంలో గంగాధర్ పెద్ద కొండ నిర్మించిన ఎమోషనల్ ఎంటర్టైనర్ హ్యాపీ జర్నీ'. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ కోసం కార్యక్రమాలు జరుపుకుంటుంది. కాగా ఈ చిత్రంలోని



"వందేమాతరం" సాంగ్ని చిత్ర యూనిట్ ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గంగా ధర్ పెద్ద కొండ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని తెలుగు హిందీ భాషల్లో నిర్మిస్తున్నాము. దేశభక్తి నేపథ్యంలో సాగే వెరైటీ కథ ఇది. ఈ చిత్రంలోని వందేమాతరం పాటను ప్రేక్షకుల ఆదరణ చూస్తుంటే ఆనందంగా ఉంది. ఓ మంచి చిత్రతో ప్రేక్షకులు ముందుకు రానున్నాం. తెలుగు ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాము. అని అన్నారు. అలాగే డైరెక్టర్ చైతన్య కొండ మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు ఎప్పుడో ఒకసారి వస్తుంటాయి నా చిన్నప్పుడు మేజర్ చంద్రకాంత్ సినిమా చూశాను. నేను ఇండస్ట్రీకి వచ్చాక ఖడ్గం సినిమా చూశాను అంత బలమైన ఎమోషన్స్ తో ఈ సినిమా చేశాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.

## 'కరవాలి' నుంచి 'మవీర ఆగమనం' రాజ్ బి శెట్టి పాత్ర

స్వాతి ముత్తిన మాలే హానియే, టోబీ చిత్రాల అద్భుతమైన విజయం తర్వాత, కన్నడ స్టార్ రాజ్ బి శెట్టి మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోబోతోన్నారు. దర్శకుడు గురుదత్ గనిగ 'కరవాలి' అంటూ కర్ణాటక తీరప్రాంత ప్రకృతి దృశ్యాలను తెరపైకి తీసుకు రాబోతోన్నారు. విజువల్ వండర్గా రాబోతోన్న ఈ 'కరవాలి' చిత్రంలో ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తుండగా.. రాజ్ బి. శెట్టి మవీర అనే పాత్రలో కనిపించబోతోన్నారు. ఇప్పటికే 'కరవాలి' నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఓ శక్తివంతమైన పాత్రలో రాజ్ బి శెట్టి కనిపిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ మీద మరింత హైప్ పెరిగినట్టు అయింది. ఈ మేరకు విడుదల చేసిన గ్లింప్స్లో కథను చెప్పీ చెప్పనట్టుగా చూపించారు. కానీ రాజ్ బి శెట్టి మాత్రం ఓ సూపర్ మెన్ తరహా పాత్రను పోషిస్తున్నట్టుగా కనిపిస్తోంది. రెండు గంభీరమైన గేదెల పక్కన నిల బడి ఉన్న తీరు, చేతిలోని ఆ కాగడ చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్లు కూడా ఉన్నాయనిపిస్తోంది. ఈ మేరకు దర్శకుడు గురుదత్ గనిగ మాట్లాడుతూ.. 'మేము సినిమా కథ రాసినప్పుడు, తీస్తున్నప్పుడు కూడా ఈ పాత్రను ఎవరు పోషిస్తారో తెలియదు. మొదటి టీజర్ విడుదల చేసిన తర్వాత అనూహ్యమైన స్పందన వచ్చింది. అందుకే ఈ ప్రాజెక్ట్ను మరింత గొప్పగా తీయాలని అనుకున్నాం. ఈ పాత్ర కోసం మేం చాలా మంది నటులను ప్రయత్నించాం. వారికి ఆ పాత్ర నచ్చింది, కానీ ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సినిమా తీరప్రాంత ఆచారాల నేపథ్యంలో రానుంది. ఈ పాత్ర గొప్పదనాన్ని అర్థం చేసుకునే నటుడే కావాలని మేం కోరుకున్నాం. నేను రాజ్ను కలిసి కథను వివరించాను. కానీ అతను అనేక కమిట్మెంట్లతో ఫుల్ బిజీగా ఉన్నాడు. వాటిలో 'సో నుండి సు' అనే సినిమా కూడా ఉంది. అయినా సరే నేను ఆయన్ను వదల్లేదు. ఐదు



సమావేశాల తర్వాత అతను 'మీకు అభ్యంతరం లేకపోతే, మీరు చిత్రీకరించిన కొన్ని భాగాలను నేను చూడవచ్చా?' అని అడిగారు. నేను అందుకు అంగీకరించాను. ఆయన ఫుటేజ్ చూసిన తర్వాత వెంటనే ఒప్పుకున్నారు. చివరకు ఆయన మవీర అనే పాత్రకు ప్రాణం పోశారు' అని అన్నారు. కర్ణాటక తీరప్రాంతంలో విస్తృతంగా చిత్రీకరించబడిన కరవాలి.. మనుగడ, విధేయత, మనిషి స్వభావం వంటి అంశాలతో తెరకెక్కించాం. "జంతువు %జం% మానవుడు" అనే ట్యాగ్లైన్ సినిమా భావోద్వేగ, సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తుంది. ప్రజ్వల్ మరియు రాజ్లతో పాటు ఈ చిత్రంలో మిత్రా, రమేష్ ఇందిరా, సంపద ప్రధాన పాత్రలో నటించారు. %ఎఖ% ఫిల్మ్ అసోసియేషన్, గనిగా ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సచిన్ బస్రూర్ సంగీతం, అభిమన్యు సదానందన్ సినిమాటోగ్రఫీ అందించారు.



## "ప్రేమిస్తున్నా" సాంగ్

వరలక్ష్మి పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ సాంగ్ అరెరెకు మంచి రెస్పాన్స్ లభించింది, యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో ప్రేక్షకాధారణ లభించింది. తాజాగా ఈ చిత్ర సెకండ్ సాంగ్ "ఎవరే నువ్వు" ను హీరో విజయ్ సేతుపతి విడుదల చేశారు, మొట్టమొదటి ఒక తెలుగు సినిమా



పాటను విజయ్ సేతుపతి లాంచ్ చెయ్యడం విశేషం, ప్రేమిస్తున్నా సినిమా విజయం సాధించాలని చిత్ర యూనిట్ సభ్యులకు విజయ్ సేతుపతి శుభాకాంక్షలు తెలిపారు. ఎవరే నువ్వు పాటను పూర్ణ చంద్ర రచించగా సిద్ధార్థ్ సాలూర్ సంగీతం అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు భాను మాట్లాడుతూ... మా ప్రేమిస్తున్నా సినిమా సెకండ్ సాంగ్ ఎవరే నువ్వు ను హీరో విజయ్ సేతుపతి గారు విడుదల చెయ్యడం మా చిత్ర యూనిట్ అందరికి సంతోషకరమైన విషయం. మా సినిమా కథ కథనాలు విజయ్ సేతుపతి గారు తెలుసుకొని మమ్మల్ని ఎంకరేజ్ చెయ్యడం విశేషం. చాలా కాలం తరువాత వస్తోన్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఈ సినిమా అని అన్నారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. భాస్కర్ శ్యామల ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మద్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్.

## 'అర్జున్ చక్రవర్తి' నుంచి లవ్ సాంగ్

విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటివలే రీలీజైన టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్స్టాగ్రామ్లో 16 మిలియన్లు వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్లు వ్యూస్ దాటింది. ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ సింగిల్ మేఘం వర్షించదా రిలీజ్ చేసి 'అర్జున్ చక్రవర్తి' మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు. విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్ తో కట్టిపడేశారు. ఈ సాంగ్ లో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ లవ్లీగా వుంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు హార్ట్ టచ్చింగ్ లవ్ స్టోరీతో అర్జున్ చక్రవర్తి అలరించబోతుందని ఈ సాంగ్ ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రంలో హర్ష రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు, ఈ చిత్రానికి జగదీష్ చీకాటి డీవోపీ, ప్రదీప్ నందన్ ఎడిటర్, సుమిత్ పటేల్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## అనుష్క శెట్టి నెవర్ బిఫోర్ వైల్డ్ అవతార్లో గ్రిప్పింగ్ ట్రైలర్

మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటీ సెప్టెంబర్ 5న థియేటర్లలో విడుదలకు కానున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. గ్రిప్పింగ్ థియేట్రికల్ ట్రైలర్ ద్వారా రిలీజ్ డేట్ ని రివిల్ చేశారు. ఈ చిత్రంలో క్వీన్ అనుష్క శెట్టి లీడ్ రోల్ నటిస్తుండగా, విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా కనిపించనున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. యువి క్రియేషన్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. బ్రిటిష్ రాజ్ కాలంలో ప్రమాదకరమైన కనుమలలో చారిత్రాత్మకంగా రోడ్లు నిర్మించిన ఘాటి సమాజ ప్రపంచాన్ని పరిచయం చేసే పవర్ ఫుల్ వాయిస్ ఓవర్తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇప్పుడు, వారు కొండల్లో డ్రగ్స్ మోసే పనుల్లో చిక్కుకుపోయారు. ఈ కఠినమైన పరిస్థితులు చిక్కుకున్న ప్రేమికుల జంటగా అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు కనిపించారు. అనుష్క పాత్ర అవినీతి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తప్పు చేస్తున్నామనే గ్రహించి, ఈ చెడు వ్యవస్థకి ఎదురు నిలవడానికి రెడీ అవుతుంది. తన వాళ్లని ఈ ప్రమాదకర వ్యాపారం నుంచి బయటకు లాగడానికి ప్రయత్నిస్తుంది. ట్రైలర్లో అనుష్కను మునుపెప్పుడూ చూడని వైల్డ్ అవాతర్ లో కనిపిం చారు. ఒక బలహీన మహిళ నుంచి క్రిమినల్, అక్కడి నుంచి లెజెండ్గా మారే ఆమె పాత్ర ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఆమె అద్భుతమైన పర్ఫార్మెన్స్తో పాత్రకి ప్రాణం పోస్తుంది. విక్రమ్ ప్రభు పర్ఫార్మెన్స్ స్ట్రాంగ్ గా వుంది . చైతన్య రావు, రవీంద్రన్ విజయ్ విలన్ పాత్రల్లో ఆకట్టుకున్నారు. జగపతి బాబు ప్రజెన్స్ మరింత క్యూరియాసిటీ పెంచింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఒక ప్రత్యేకమైన, బోల్డ్ కథను తెరపైకి తెచ్చారు. ఎమోషన్, యాక్షన్ తో కథ అద్భుతంగా నడిపించారు. సినిమాటోగ్రాఫర్ మనోజ్ రెడ్డి కటసాని తీసిన విజువల్స్ చూస్తే... ఆ ఘాట్లు మన ముందుకొచ్చినట్టు ఫీలింగ్ కలుగు తోంది. మ్యూజిక్ డైరెక్టర్ నాగవెల్లి విద్యాసాగర్ ఇచ్చిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది.

## ఫుల్లీ ఎంటర్టైనర్ "లిటిల్ హార్ట్స్"

"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ చిత్రం నుంచి రాజా



గాడికి సాంగ్ లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాయి మార్తండ్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" కథను ఫస్ట్ మౌళి నమ్మాడు. మౌళి మీద నమ్మకంతో ఆదిత్య హాసన్ నమ్మారు. అలా ఈ ప్రాజెక్ట్ కు దర్శకుడిగా మారాను. ఈ చిత్రానికి పనిచేసే అవకాశం ఇచ్చిన ఈటీవీ విన్ వారికి థ్యాంక్స్ చెబు తున్నా. మా మూవీని వంశీ, బన్నీ వాస్ గారు థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు. ప్రొడ్యూసర్ ఆదిత్య హాసన్ మాట్లాడుతూ – ఈ వేదిక మీద అందరినీ చూస్తుంటే "90S మిడిల్ క్లాస్ బయోపిక్" గుర్తుస్తోంది. దాదాపు ఆ సిరీస్ కు పనిచేసిన వాళ్లే "లిటిల్ హార్ట్స్" టీమ్ లోనూ ఉన్నారు. ఇలాంటి మంచి స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకున్న మౌళి తనూజ్ ను అప్రిషియేట్ చేయాలి. ఈ మూవీ మేకింగ్ టైమ్లో చూస్తే మా "90S మిడిల్ క్లాస్ బయోపిక్"లాగే అనిపించింది. నేను ఏదైనా చెప్పాలనుకున్నా వద్దనుకునేంత బాగా మా డైరెక్టర్ సాయి మార్తండ్ స్క్రిప్ట్ రాశాడు. తను ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ చేయడంలో మంచి పేరు తెచ్చుకుంటాడని చెప్ప గలను. ఫుటేజ్ చూస్తున్నప్పుడు ప్రొడ్యూసర్గా చాలా సంతృప్తి పడ్డాను. నేనొక దర్శకుడిగా చేసే సినిమా కంటెంట్ కూడా నా ప్రొడ్యూసర్ను అలా సంతృప్తి పరచాలని అనిపించింది. ఈ చిత్ర ట్యాగ్ లైన్ లాగే హార్ట్ టచింగ్గా ఉంటుంది. ఫస్ట్ సీన్ నుంచి లాస్ట్ దాకా మీరు కథతో రిలేట్ అవుతారు. 2 గంటలు ఫుల్ ఎంటర్ టైన్ అవుతారు. ఈ సినిమా ప్రివ్యూను వంశీ, బన్నీ వాస్గారు చూస్తున్నప్పుడు ఏం రెస్పాన్స్ ఇస్తారో అని భయపడ్డా కానీ వాళ్లు సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉన్నారు. వాళ్లిద్దరికీ ఈ మూవీ థియేట్రికల్గా పెద్ద సక్సెస్ అందిస్తుందని నమ్ముతున్నా. "లిటిల్ హార్ట్స్" సినిమా కోసం వర్క్ చేసిన మా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

## బాలుగాడి లవ్ స్టోరీ ప్రీ రిలీజ్

నటీ నటులు ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్గా జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్ర



యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, శబరి నిర్మాత మహేంద్ర నాధ్ హీరోయిన్ మేఘన, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మానిక్, డైరెక్టర్ తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ... బాలుగాడి లవ్ స్టోరీ టైటిల్ బాగుంది, సాంగ్స్ కూడా ఆకట్టుకుంటున్నాయి, కొత్త నిర్మాతలకు సినిమా ఇండస్ట్రీ ఎప్పుడూ వెల్ కం చెబుతోంది, ఈ సినిమాతో ఈ చిత్ర నిర్మాత ఆకుల మంజుల పెద్ద విజయం సాధిస్తుంది అలాగే నూతన దర్శకులు ఎల్.శ్రీనివాస్ తేజ్ ఈ మూవీతో మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకోవాలని చిత్ర యూనిట్ సభ్యులందరికీ బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను, కంటెంట్ బాగున్న సినిమాలు ఎప్పుడూ సక్సెస్ అవుతాయి, అదే తరహాలో బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ప్రేక్షకాదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత ఆకుల మంజుల మాట్లాడుతూ.. మా అబ్బాయి ఆకుల అఖిల్ ఫస్ట్ టైమ్ హీరో అలాగే డైరెక్టర్ శ్రీనివాస్ తేజ్ ఫస్ట్ టైమ్ డైరెక్టర్, నేను ఈ సినిమాతో నిర్మాతగా మారాను. ఇలా మా అందరికి బాలుగాడి లవ్ స్టోరీ ఫస్ట్ ఫిలిం, ఈ సినిమా విజయం సాధించి మా అందరికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నా అని అన్నారు. నిర్మాత ఆకుల భాస్కర్ మాట్లాడుతూ.. బాలుగాడి లవ్ స్టోరీ సినిమా నిజ జీవితంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ గారు. ఘన శ్యామ్ ఈ సినిమా కోసం సూపర్ హిట్ సాంగ్స్ ఇచ్చారు, హీరో హీరోయిన్ అఖిల్, దర్శిక మీనన్ చాలా చక్కగా నటించారు, ఆగస్ట్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమాను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చెయ్యాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·